ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, మార్చి 29, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- V నంబరు -- 5

*శక సంవత్సరము – 1932, చైత్రం – 8*

**MONDAY, THE 29th MARCH, 2010**

**13 L.A. IV SESSION, VOL—V No. - 5**

***8 - Chaitra, 1932 - S.E.***

#

*శాసనసభ సచివాలయము*

*పబ్లిక్ గార్డెన్స్*

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 29 వ రోజు)**

**సోమవారము, మార్చి 29, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి నిరాకరణ గురించి

2. సభా కార్యక్రమము

పాతనగరంలో శాంతిభద్రతల పరిస్థితి గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

4. సభా కార్యక్రమము

ప్రశ్న నెం.30(1480) చర్చకు తీసుకోవడం గురించి

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు )

6. స్వల్పవ్యవధి ప్రశ్నలు

7. ప్రత్యేక ప్రస్తావనలు

8. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు

9. ప్రభుత్వ బిల్లు

2010, ఆంధ్రప్రదేశ్ విత్త బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ప్రవేశపెట్టబడినది)

10. 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థనలు

11. లఘుచర్చ

నిత్యావసర సరుకుల ధరలు పెరగడంపై లఘుచర్చ

12. 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) (కొనసాగింపు)
గ్రాంట్లకొరకు అభ్యర్థనలపై ఆఖరి రోజు ఓటింగ్

13. 2009-2010 సంవత్సరానికి అనుబంధ వ్యయ అంచనాలు

14. లఘుచర్చ

నిత్యావసర సరుకుల ధరలు పెరగడంపై లఘుచర్చ (కొనసాగింపు)

15. ప్రకటనలు

i) 30.3.2010న జీరో అవర్ లేని విషయం గురించి

ii) ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి. పరిస్థితిపై పాత అసెంబ్లీహాలులో గం.4.00 కు నిర్వ
హించే

సమావేశం గురించి

**&&&&&&&&**

**(Mr. Speaker in the Chair)**

**….**

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి నిరాకరణ గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri Erraballi Dayakar Rao garu and others regarding the law and order situation in Hyderabad City is disallowed.

Adjournment Motion given notice by Sri B. Satyananda Rao garu and others regarding the law and order situation in Hyderabad Old City is disallowed.

Adjournment Motion given notice by Sri Akbaruddin Owaisi garu and others regarding the alleged communal violence in the Old City of Hyderabad since the last two days is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the need to take steps to improve the law and order situation in the Old City is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the attacks on people including Journalists in the Old City is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the need to provide minimum support price to paddy and opening of purchase centers by Civil Supplies, Markfed, FCI and IKP is disallowed.

Now, we are going on to Question Hour.

## సభా కార్యక్రమము

### హైదరాబాద్ పాతబస్తీలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి

SRI.AKBARUDDIN OWAISI: Sir, Old City of Hyderabad is burning. The people are fleeing from their homes. There is no law and order whatsoever there. Injustice is being done to the Muslims since last two days. Lives and properties of the Muslims are being destroyed. The Policemen are helpless and are acting like mere spectators. This state of affairs was never seen before. The situation here is worse than in Gujarat. It appears that communal forces are ruling here instead of the Congress Government. The police force is quite inadequate. There is no response from the Commissioner of Police. There is no one over there to handle the situation. The situation is still tense there. The Government only talks like a sympathizer and a partner in adversity. The ground reality can only be known if the Hon'ble C.M. pays a visit to the Old City.

(అంతరాయం)

("వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ఇప్పించాలి – సీపీఐ(యం) శాసనసభా పక్షం") అని రాసి ఉన్న ఫ్లెక్సీని సీపీఐ(యం) సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

(అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ) : (మైక్ లేకుండా) వరి ధాన్యానికి మద్దతు ధర లేదు సార్.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్‌రెడ్డి(అంబర్‌పేట) : (మైక్ లేకుండా) అధ్యక్షా, అక్కడ పథకం ప్రకారం దాడి చేస్తున్నారు. జర్నలిస్టులను కూడా కొట్టారు. ఎ.సి.పి మీద పెట్రోలు బాంబు వేశారు.

(అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats. It is a very sensitive issue. Yes, CM garu.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Class-X Examinations are going on and some of the Centers of Examinations are in communally affected areas. How can the students go and write the exams without police protection? There is no police picket. When the examinations are going on, some police security should be provided. Sir, at least have some sympathy towards the students.

MR. SPEAKER: One minute. Please resume your seats.

(అంతరాయం)

డా.కె.రోశయ్య(ముఖ్యమంత్రి) : అధ్యక్షా, ప్రశాంతంగా ఉన్న పరిస్థితుల్లో మొన్న రాత్రి నుంచి కొన్ని చెదురు మదురు సంఘటనలు జరగడంతో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొనేందుకు, తిరిగి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నం చేస్తున్నది. మొన్న రాత్రి అంతా నేను పరిస్థితిని సమీక్షించాను. నిన్న ఉదయం కూడా ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాను. రాత్రి కూడా నేను కాన్‌స్టంట్‌గా మానిటర్ చేస్తూనే ఉన్నాను. ఢిల్లీతో సంప్రదింపులు చేస్తున్నాను. కేంద్ర హోంమంత్రి చిదంబరంగారితో కూడా మాట్లాడాను. ఈరోజు ఉదయం యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారే స్వయంగా టెలిఫోన్ చేసి..............

MR.AKBARUDDIN OWAISI: Sir, there is no police force there. Muslim mosques and Dargahs are being destroyed. There is no administration at all. Innocent Muslim youth are being arrested. No Congress leader has so far visited the Old City.

MR.SPEAKER: Let the Hon'ble CM finish one minute.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు) ః (మైక్ లేకుండా) పథకం ప్రకారమని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఎవరు పథకం చేశారు సార్?

MR.AKBARUDDIN OWAISI: Sir, what is the situation prevailing in the Old City of Hyderabad? No Congress leader could be contacted over phone yesterday night. We had requested for deploying additional police force, but there is no response from the Government. There is no adequate police there. The situation in the Old City is worse than in Gujarat.

MR.SPEAKER: Please resume your seats. Let the Chief Minister finish. He is trying to help you to sort out the problem. Let the Chief Minister finish.

(INTERRUTPIONS FROM SRI AKBARUDDIN OWAISI)

Please listen to what the Hon'ble CM says.

MR.AKBARUDDIN OWAISI: Sir, my car was damaged. I was attacked. What was the police doing? 200 policemen were standing like mere spectators. They were not taking any action since their Commander was not there. Several vehicles were burnt, but the police was not doing anything. There was no Police at all. All the roads were closed. Muslims mosques were being destroyed, but there was no Police firing. It was in a very planned way – very planned way. What was the Government doing Sir?

MR.SPEAKER: Please resume your seats. CM wants to react.

MR.AKBARUDDIN OWASI: More than 50 people have been injured.

MR. SPEAKER: Home Minister has paid a visit to the Old City. She has already toured the Old City.

MR. AKBARUDDIN OWAISI: She went only to Goshala and came back. She never visited the Muslim areas. Women and children are being beaten up there, but adequate police protection is not there.

(At that juncture Sri Danam Nagender and Sri Akbaruddin Owaisi picked up heated arguments with each other)

MR. SPEAKER: Please, please. This is not the way.

**ఉ.9.10**

DR. J. GEETA REDDY: Sir, it is a very sensitive issue. Our CM has told us what the Home Minister has been doing and how he is controlling the situation. My request through you to Sri Akbaruddin Owaisi is whatever he wants to say, let him say after the CM speaks.

SRI AKBARUDDIN OWAISI: Examinations are going on. Police protection is not there. We are unable to move. For God's sake, heavens sake, please postpone the Examinations. We, the Public Representatives, are not able to move there, how can the students go and write the examinations? Students going for the examinations with bags on their shoulders, are being arrested. Is this the way of running the Government?

MR. SPEAKER: One Minute. Let the CM react. CM garu.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

MR. SPEAKER: See, we have to debate here as to how the situation could be brought under control. What is the Government's view we have to hear now. Yes. CM garu.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, సిట్యుయేషన్ దురదృష్టవశాత్తూ మరొకసారి ఆందోళనకరమైన రీతిగా మారింది. నేను కాన్‌స్టాంట్‌గా అధికార యంత్రాంగంతో మాట్లాడుతున్నాను. నేను మనవి చేసేది ఒకటే. అక్కడ ఉద్రిక్తమైన వాతావరణం ఉంది. సభలో మనం కూడా ఉద్రిక్తతలకు లోనైతే బైట ఉన్న వాతావరణం అగ్రెవేట్ అయ్యేదానికి దోహదపడుతుంది. దయచేసి నేను చెప్పేది వినండి. సలహాలు ఏమైనా ఉంటే చెప్పండి. ఈ రకమైన చర్యలు తీసుకోమని అడిగితే నేను తప్పనిసరిగా తీసుకోవటానికి, అక్కడ ప్రశాంతతను ఏర్పాటు చేసేదానికి తయారుగా ఉన్నాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. పోలీసు కమీషనర్, డిజిపిలు ఓల్డ్ సిటీలోనే ఇంకా ఉన్నారు. వారు డైరెక్ట్‌గా మానిటర్ చేస్తున్నారు. డిజిపి గారు కూడా పోలీసు కమీషనర్ గారి మీదే వదిలేయకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. మీరు తగిన పోలీస్ ఫోర్స్ లేదని తెలిపితే రాత్రి ఢిల్లీలోని కేంద్రంతో మాట్లాడి ఫోర్సెస్ ఇవ్వమని అడిగితే తెల్లారేసరికల్లా పది కంపెనీల ఫోర్సెస్ వచ్చాయి.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

డాక్టర్ కె.రోశయ్య: నేను అక్బరుద్దీన్ కారిని కోరేది ఒకటే. పరిస్థితి అక్కడ ఉద్రిక్తంగా మారింది. మన దగ్గరున్న ఫోర్సే కాకుండా బైటి నుండి ఫోర్సెస్ తెప్పించటానికి ప్రయత్నాలు చేస్తున్నాం. అవి చేరటానికి కొంత టైం పడుతుంది. అక్కడి సిట్యుయేషన్ డెవలప్ కాకుండా ప్రస్తుతం మన దగ్గరున్న ఫోర్సెస్‌తో కంట్రోల్ చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఇంకా పక్క రాష్ట్రాల నుండి కూడా తీసుకురావటానికి ప్రయత్నాలు చేస్తున్నాం. నేను అక్బరుద్దీన్ గారితోనూ, కిషన్ రెడ్డి గారితోనూ మాట్లాడాను. కాంగ్రెస్ శాసనసభ్యులతోనూ, మంత్రులతోనూ మాట్లాడాను. మరల ఈ రోజు 12 గంటలకు కూర్చొని అక్కడ ప్రశాంతతను నెలకొల్పేందుకు తీసుకోవలసిన సకల చర్యలు తీసుకుంటాము. ఫోర్సెస్ inadequate గా ఉన్నాయని అక్బరుద్దీన్ గారు ఆందోళన వ్యక్తం చేశారు. నేను వారి ఆందోళనతో ఏకీభవిస్తున్నాను. విద్యార్థుల పరీక్షలు జరుగుతున్నాయి కాబట్టి తగిన రక్షణ దళాలను, ఆ వాతావరణాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఉదయం హోమ్ శాఖామాత్యులు శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారు మేకలబండ కూల్‌డ్రింక్ షాపు, దర్గా, రహమాలియాస్, ఆ తరువాత గోశాల తదితర ప్రాంతాలకు వెళ్లివచ్చారు. అయితే ఆమెగారు వెళ్లివచ్చారని నేను చెప్పలేను. ఆమె గారు వెళ్లి వచ్చిన ప్రాంతాలవి అని మనవి చేస్తున్నాను. గవర్నమెంటుకు సంబంధించినంత వరకు ఏ రకమైన పాక్షిక దృక్పథం లేకుండా అందరం ప్రశాంతంగా ఉండాలి అన్నదిభావన. ఎవరి విశ్వాసాలు వారికుంటాయి. ఎవరి పండుగలు వారికుంటాయి. కనుక ఎవరి పండుగలు వారు ప్రశాంతంగా జరుపుకోవాలన్న ధ్యేయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇప్పుడే మనవి చేశాను. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు ఉదయం టెలిఫోన్ చేసి కాంగ్రెస్ శ్రేణులకే కాకుండా ప్రజలందరికీ తన మాటగా

విజ్ఞాపన చేయమన్నారు. ప్రశాంతతను నెలకొల్పేందుకు అందరూ సహకరించండి అని, ఈ మాట తన మాటగా చెప్పమని కోరారు. మేం కేంద్రం నుండి, కేంద్రం ఇక్కడ నుండి పరస్పరం మాట్లాడుకొని కావలసిన అడిషనల్ ఫోర్సెస్ తెచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నాము. matter of a few hoursలో అవి వస్తాయి. ఇవ్వాళ ఉదయానికి పది కంపెనీలు వచ్చాయి. వాటిని డెప్లాయ్ చేస్తున్నారు. రాగానే మిగతా వాటిని కూడా ఉద్రిక్త పరిస్థితులున్న అవసరమైన ప్రాంతాలకు డెప్లాయ్ చేయటం జరుగుతుంది. ఈ అంశానికి సంబంధించి ఓల్డ్ సిటీకి సంబంధించిన వారే కాకుండా జంటనగరాలకు సంబంధించిన వారే కాకుండా రాష్ట్ర ప్రతినిధులుగా ఉన్న మిమ్మల్నందర్నీ కూడా కోరుతున్నాను. దయచేసి అక్కడి కల్లోలిత వాతావరణాన్ని సర్దుబాటు చేసేందుకు, అక్కడ ప్రశాంతతను నెలకొల్పేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడ్పాటు ఇవ్వండి. సలహా చెప్పండి. ఎక్కడైనా రెక్టిఫై చేసుకోవాల్సి వస్తే రెక్టిఫై చేసుకునేదానికి, మన జంటనగరాలలోని ప్రశాంతతను అట్టిపెట్టుకునేదానికి కృషి చెయ్యటం ప్రభుత్వం బాధ్యత మాత్రమే అని అనుకోకుండా అందరం సమిష్టిగా కృషి చెయ్యాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Exams are going on. At least you postpone them and re-conduct the exams. Children can't go and write exams without Police protection. The major centers are in communally affected areas.

DR. K. ROSAIAH: Please listen to me and then you can tell us. నేను మనవి చేసేది ఒకటే. ఒకవేళ ఎగ్జామినేషన్స్ పోస్ట్‌పోన్ చేయాలన్న ఆలోచన మీకుంటే పరీక్ష వాయిదా వేయమని మాకు చెప్పండి. దీనిని ఇక్కడ వాద ప్రతివాదాల క్రిందో, శ్రుతి మించి మాట్లాడుకునో ప్రయోజనం లేదు. మీరు సలహాలు చెప్పండి. పరిశీలన చేస్తాము. చర్య తీసుకుంటాము. మీ అందరి ఆలోచన తెలుసుకొని పరిస్థితిని చక్కదిద్దేదానికి ప్రయత్నం చేస్తాను. తరువాత 12 గంటలకు నేను హోమ్ మినిస్టర్, పోలీస్ అఫీషియల్స్‌తో నిర్వహించబోయే సమావేశానికి జంటనగరాలలోని శాసనసభ్యులందర్నీ రమ్మని కోరుతున్నాను. దయచేసి అందరూ వస్తే కూర్చొని మాట్లాడుకోవచ్చు. ఇక్కడ కంటే అక్కడ ఆ వాతావరణంలో ఏ చర్యలు తీసుకోవాలన్నది మీరు సలహాలు ఇవ్వవచ్చు.

SRI AKBARUDDIN OWAISI: Violence took place in the very presence of the Police. The Policemen were there, and the Old City was burning. Sir, the Hon'ble C.M. wants to have the meeting at 12 Noon. But by that time, it will be too late. The Old City is presently burning, while the C.M. wants to have the meeting at 12 Noon.

డాక్టర్ కె.రోశయ్యః సార్, ఈ అంశంపై వారికున్న ఉద్రేకత నాకు అర్థమైంది.

SRI AKBARUDDIN OWAISI: Petrol bombs were used in the Old City. Rioters were moving around with acid bottles, lathis and iron rods. Police was there as mere spectators doing nothing. Commissioner gives a Statement saying planned way. What was the planning there? What was the Government doing? What is the Intelligence doing? The actual situation can only be known when the Hon'ble C.M. pays a visit there.

MR. SPEAKER: A meeting is being convened. We should not aggravate the situation.

SRI AKBARUDDIN OWAISI: Small children have been badly injured. They have to go for their exams. Two girls are injured. They want to write their exam, but then can't

go and write their exam. What is the security provided to the students who have already reached their examination centers? What is the Government doing in this regard? The Policemen are entering the houses and arresting innocent Muslim youth. 50 Muslim youth have so far been arrested. The roads leading to the Old City have been closed. What is the enquiry done in the matter? Sir, I request you also to go and see the situation in the Old City. Several mosques have been totally demolished. There is no Police patrolling.

MR. SPEAKER: You are having a meeting with the Chief Minister and other officials.

ఉ.09.20

SRI. AKBARUDDIN OWAISI : When Sir? After 12 noon. After every thing is finished! After every thing is burnt!

డా.కె.రోశయ్య : ప్లీజ్... ప్లీజ్... అక్బరుద్దీన్ గారూ.. దయచేసి, ఇప్పుడే మీరు ఆసక్తి కలిగినటువంటి వాళ్లు రండి. హోంమినిస్టరు గారు కూర్చుని మీటింగ్ పెడతారు. పోలీస్ అఫిషియల్స్ కూడా వస్తారు. డిస్కస్ చేయండి. మ. 12 గంటల వరకైతే ఆలస్యమౌతుందనే మీ మాటతో నేనూ ఏకీభవిస్తున్నాను. ఇప్పుడే కూర్చోండి. After all, 09.30 a.m. అయ్యింది. 10 గంటలకు మీరు కూర్చోండి, మాట్లాడండి. అవసరమైతే నేను కూడా వచ్చి మీతో జాయిన్ అవుతాను.

MR. SPEAKER: I think that is enough.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI:)

DR. K. ROSAIAH : Actually, I have asked the Minister concerned. He will reply. Please listen to him. Minister for Education will also respond.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI:)

MR. SPEAKER : Akbaruddin, at 10.00 AM you will have a meeting. I think you would discuss and get all the issues sorted out. He will ask the Minister concerned to attend the meeting. He will resolve it. I think that is enough.

SRI AKBARUDDIN OWAISI: At 09.30 Examination is starting.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు(మాధ్యమిక విద్యాశాఖ మంత్రి) : అధ్యక్షా, ఈ రోజు ఓల్డ్ సిటీలో జరిగిన పరిస్థితుల గురించి సభ్యులు ఆందోళన చెందుతున్నారు. చాలామంది విద్యార్థులు ఎగ్జామ్స్‌కి వెళ్లాలి, ఎగ్జామ్స్‌కి వెళ్లే పరిస్థితి కూడా లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేము ఇప్పుడే అధికారులను కూడా ఆదేశించాము. గ్రౌండ్ లెవల్‌లో రిపోర్టు తెప్పించి, ఎంతమంది విద్యార్థులు దీని ద్వారా ఎఫెక్ట్ అయ్యారో చూసి, ఏఏ స్కూల్స్‌లో ఎఫెక్ట్ అయ్యారో చూసి, వాళ్లకు ప్రత్యేకంగా ఎగ్జామ్స్ జరపడానికి ఏమైనా ఏర్పాట్లకు అవకాశాలున్నాయో పరిశీలిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI:)

MR.SPEAKER : Akbaruddin, I think you talk further in the meeting.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : ఇప్పుడే మాట్లాడతాము. ఎవరు ఎఫెక్ట్ అయ్యారో వాళ్లకి ఆల్టర్నేటివ్ చూపిస్తాం. ఏ స్టూడెంట్స్, ఎవరైతే ఈ లా అండ్ ఆర్డర్ పరిస్థితుల వల్ల ఎగ్జామ్స్ రాయలేకపోతారో వాళ్లకి ఎగ్జామ్స్ కండక్ట్ చేయడానికి కూడా ప్రయత్నం చేస్తాము.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI:)

MR. SPEAKER: See, first they have to get a report as to how many have not gone to the examination. After that ......

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI:)

Please listen to me. What the Minister says is that he will examine the feasibility of having re-exam for those who could not take the exam. If you want clarification, you can seek at 10'O clock Meeting. First he has to get report of how many have not attended.

SRI. AKBARUDDIN OWAISI: Sir, where is the examination getting conducted? Two Mosques have been destroyed. Police Picket is not there.

MR. SPEAKER : You discuss at 10'0 clock Meeting. Government is examining the feasibility of having a re-examination for those students who could not attend. You sit down with them and sort out the problem.

SRI AKBARUDDIN OWAISI: Security should be provided at the Centers. Students have already reached the Centers for examination. Directions can be given to provide protection Five major Centers are there.

శ్రీమతి పి. సబిత(హోంశాఖ మంత్రి) : అధ్యక్షా, నిన్న, మొన్న జరిగిన సంఘటనల వల్ల ఓల్డ్ సిటీలో ఎక్కడైతే కొంత ఉద్రిక్త వుందో, ఇప్పుడు నేను అక్కడంతా విజిట్ చేసి వచ్చాను, కొన్ని లొకేషన్స్ అన్నీ కూడా విజిట్ చేశాను. అక్కడి ప్రజలందరితో కూడా మాట్లాడాను. అక్కడ పోలీస్ ప్రొటెక్షన్ కావాలంటే రాత్రి నుండి పెట్టాము, ఇప్పుడు కూడా పెట్టడం జరిగింది. ఎక్కడెక్కడ సెన్సిటివ్ ఏరియాస్ వున్నాయో, ఎక్కడైతే ఈ విధంగా ఇబ్బంది కలిగిందో అక్కడంతా ఆఫీసర్స్‌ని ఇంచార్జులుగా పెట్టాము. ఈ అల్లర్లకు కారణమైన వాళ్లను రాత్రంతా కూడా అరెస్ట్ చేయడం జరిగింది. ఎగ్జామినేషన్ సెంటర్ల దగ్గర కూడా పోలీస్ ప్రొటెక్షన్ పెట్టడం, పరీక్ష రాయడానికి వస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా కేర్ తీసుకోమని చెప్పి రావడం జరిగింది. నేను కొన్ని ప్లేసెస్ విజిట్ చేసినప్పుడు ప్రజలతో మాట్లాడి పోలీసులకు చెప్పడం జరిగింది. ప్రతి దగ్గర కూడా పెట్రోలింగ్ చేస్తూ, అక్కడ పికెటింగ్ కూడా పెట్టమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, దానితోపాటు ఎగ్జామ్స్‌కి సంబంధించి ఇంతకుముందు ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు చెప్పినట్టు ప్రతి విద్యార్థినీ, విద్యార్థి కూడా ఎగ్జామ్స్‌కి అటెండ్ అయ్యేట్టు చూసుకోమని, అక్కడ డిస్టబెన్స్ లేకుండా చూడమని చెప్పడం జరిగింది. పరిస్థితి అంతా ఇప్పుడు అదుపులో వుంది. దయచేసి, అందరు కూడా సహకరించాలని మనవి చేస్తున్నాను. మేము ఎమ్మెల్యేలతో, సిటీకి సంబంధించిన శాసన సభ్యులతో మీటింగ్ పెట్టాలని ఏదైతే అనుకున్నామో, మీరు చెప్పినట్టు పది గంటలకే మీటింగ్ పెట్టుకోవడానికి సిద్ధంగా వున్నాము. ప్రతిక్షణం సీఎం గారు నిన్నటి నుండి కూడా every one hour కు ఒకసారి మానిటరింగ్ చేస్తున్నారు. అందరం కూడా ప్రతి క్షణం దాన్ని మానిటరింగ్ చేస్తూ,

అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం, ప్రస్తుతం ఓల్డ్ సిటీ అదుపులో వుందని మీ ద్వారా సభకి మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : I think we will have to wait for a meeting. Let us now go on to Question Hour.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం) ః అధ్యక్షా, ఇది ఒక విధంగా చూస్తే చాలా బాధాకరం. చాలా సంవత్సరాల తరువాత మళ్లీ ఈ కమ్యూనల్ టెన్షన్స్ వస్తున్నాయి. అధ్యక్షా, నేను ఈ సభ ద్వారా అన్ని వర్గాలకి, అందరికీ అప్పీల్ చేసేది – సంయమనం పాటించండి, ఉద్వేగాలకు లోను కావద్దండీ, శాంతిని పరిరక్షించుకోవాల్సిన అవసరముంది. ఏం జరిగింది అనే విషయాలు తరువాత మాట్లాడుకుందాం అధ్యక్షా. మొట్టమొదటిసారిగా చేయాల్సింది – సంయమనం పాటించి, శాంతిని పరిరక్షించుకుని ఇక్కడ జరిగిన సంఘటనలు మళ్లీ ఎంక్వైరీ చేసుకోవచ్చు. అదేమాదిరిగా గవర్నమెంట్ కూడా ఆలోచించాల్సిందేమంటే, ఇక్కడ వాళ్ల ఒపీనియన్స్ తీసుకున్నా కఠినంగా మీరు అక్కడ చర్యలు తీసుకునే పరిస్థితి వస్తేనే తప్ప, ఇది కంట్రోల్ కాదు. ఆ విధంగా మీరు కఠినంగా చర్యలు తీసుకుని, ఎవరైనా కావచ్చు ఎవరు తప్పు చేసినా గట్టిగా యాక్షన్ తీసుకుంటేనే తప్ప, ఇది మన కంట్రోల్‌లోకి వచ్చే పరిస్థితి రాదు. అది కూడా మీరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేమాదిరిగా ఈ పరీక్షల విషయం చెప్పారు. ఎందుకంటే, ఈ టెన్షన్లో అక్కడ చాలా మీకు.. నేను నా అనుభవంలో చూశాను, డైరెక్ట్‌గా నేను మానిటర్ చేసిన వ్యక్తిని. 9 సంవత్సరాలుగా నాకు తెలుసు. ఒకసారి టెన్షన్స్ వచ్చిన తరువాత పిల్లలు కూడా మూవ్ కావడం, పెద్దవాళ్లు మూవ్ కావడం చాలా డిఫికల్టీస్ వుంటాయి. అలాంటి సెన్సిటివ్ సెంటర్స్ ఏవైనా వుంటే ఎగ్జామ్స్ పోస్ట్‌పోన్ చేయండి, ఆల్టర్నేటివ్ ఎగ్జామ్ పెట్టండి, తప్పు లేదు. అవసరమైతే, సెంటర్స్ కూడా రీ–ఆర్గనైజ్ చేసుకుంటే తప్పు లేదు. అవి కూడా చేసి, టెన్షన్స్‌ను ముందుగా కంట్రోల్ చేయండి, శాంతిని పరిరక్షించండి. ప్రజలకు కూడా మళ్లీ ఒకసారి అప్పీల్ చేస్తున్నాను. మీరు కూడా సహకరించండి. అందరం కలిసి హైదరాబాదులో శాంతిని పరిరక్షించి, తరువాత ఏం జరిగిందో అప్పుడు రెవ్యూ చేసుకోవచ్చు. ఆ విధంగా చెయ్యాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.9.30

SRI AKBARUDDIN OWAISI: Let me have a chance.

MR. SPEAKER: We leave it here. You are having a Meeting at 10'O clock. If you want to make an Appeal, I don't mind, but any discussion should not lead to any chaos. If you want to use the Mike, you should appeal only for peace to be restored.

SRI AKBARUDDIN OWAISI: Peace can be restored only when the Government acts upon and takes steps. Only when the Government acts, otherwise how will the peace get restored.

MR. SPEAKER: That is the reason why a Meeting is going to be conducted. Whatever suggestion you want to give you give in the Meeting.

SRI AKBARUDDIN OWAISI: Let the arrests be stopped first. The police are entering the houses and arresting innocent Muslim youth. Who is responsible for it? Sir please ask the Home Minister to send additional Police forces there.

MR. SPEAKER: Please co-operate. You give your suggestions in the meeting. We leave it there.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

ప్రశ్న నెం.30 (1480) ః

Question No. 1480. We had already an elaborate discussion on the same issue. Question No. 1480 is deemed to have been answered.

### ఎన్.ఆర్.ఇ.జి.పి. పనుల సామాజిక తనిఖీ

ప్రశ్న నెం. 30 (1480)

S/Sri. P Ramulu(Achampet), S Venugopala Chary(Mudhole), G Nagesh(Boath), A Venkata Praveen Kumar Reddy(Thamballapalle), K E Krishna Murthy(Done), Palle Raghunatha Reddy(Puttaparthy), K Sreedhar(Vardhannapet), J Venkata Ramana (Kaikaluru) , Smt Paritala Sunithamma (Raktadu), Smt. H Hemalatha (Satyavedu) , S/Sri. G Kishan Reddy(Amberpet), Ganta Srinivasa Rao(Anakapalli), J Ranga Reddy(Miryalaguda). - Will the Minister for Rural Development, N.R.E.G.P be pleased to state:

a) the areas in which the Social audit was conducted on National Rural Employment Guarantee Programme works;
b) number of cased where irregularities were noticed; and
c) the details of amount recovered so far along with places?

**MINISTER FOR NREGP (SRI. VATTI VASANTHA KUMAR)**

a) 1464 Social Audits have been conducted in various Mandals since inception, covering all the villages, where NREGA works are implemented.
b) 32997 irregularities were brought out in the Social Audit, involving an amount of Rs. 56.37 crore.
c) An amount of Rs. 6.34 crore has so far been recovered settling 8540 objections. Action is being taken for recovery of the balance amount by the District Collectors, using the provisions of R.R.Act.

SRI AKBARUDDIN OWAISI: Examinations are starting at 9.30 AM...

MR. SPEAKER: Government has made a very categorical statement that they are seeking a list of students who have not attended the examination, and if required they do not mind conduct a re-examination.

SRI AKBARUDDIN OWAISI: The students have already reached the Examination Centers. They should be provided security. Violent incidents are taking place in the presence of Policemen Sir.

MR. SPEAKER: Minister says that the security was already provided.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO MIM WHO ALSO RUSHED TO THE PODIUM)

Please resume your seats.

House is adjourned for 15 minutes.

(The House then adjourned at 09.32 AM)

ఉ. 10.10

(విరామానంతరం సభ తిరిగి ఉ. 10.17 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము
## ప్రశ్న నెం.30(1480) చర్చకు తీసుకోవడం గురించి

SRI P.RAMULU(ACHAMPET) : First question Sir.

MR.SPEAKER: First question is already deemed to have been answered. We had 4 ½ hours discussion on the subject. We had a question before the Statement. That was also clubbed to the question. Now, after having discussion for 4 ½ hours, we cannot repeat it. Please resume your seats. Yes, Ranga Reddy Garu, make a Special Mention. I will ask the Minister to respond.

(INTERRUPTIONS FROM MEMBERS, TELUGU DESAM PARTY)

(AT THAT JUNCTURE, SRI J.RANGA REDDY, DISPLAYED A BANNER "VARI DHANYANIKI MADDATU DHARA KALPINCHALI.")

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు(కొనసాగింపు)

ప్రశ్న నెం.47(1409)

MR.SPEAKER : Question No.47(1409) is postponed at the request of the Member. Question No.1604, Minister for Minorities Welfare.

(INTERRUPTIONS)

ప్రశ్న నెం.30(1480)(కొనసాగింపు)

MR.SPEAKER : Is it justified? After discussing the issue for 4 ½ hours in the House, is it justified to repeat the same thing. That is not parliamentary practice. Please resume your seat.

SRI MOTHKUPALLI NARSIMHULU (THUNGATHURTHI): Please permit for five minutes.

MR.SPEAKER: Once, I have announced to the House that it is deemed to have been answered, it is not correct on your part. Please resume your seats.

(INTERRUPTIONS CONTINUED)

I request you to resume your seats. Ramulu Garu, I have been considerate towards you. Please sit down. You are a senior member. Please resume your seat. The Minister for Minorities Welfare is also in a meeting. We will take it up later. Yes, Question No.1488, Minister for Endowments.

శ్రీ పి. రాములు(మైకు లేకుండా): సార్, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. అయిదు నిమిషాలు మాత్రమే మాట్లాడతాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి) (మైకు లేకుండా): అధ్యక్షా, రాములు గార్కి ఒక్కరికి మాట్లాడటానికి అవకాశమివ్వండి.

MR.SPEAKER: Please name the Member. We cannot go on like this. Go and read Rule 43(2) of the Rules. It is not correct. Question No.70 (1448) Minister for Endowments. Yes, Ramulu Garu, I request you to please resume your seat.

(At that juncture, Sri P.Ramulu resumed his seat.)

## టిటిడిలో అవకతవకలు

ప్రశ్న నెం . 70 (1448)

సర్వశ్రీ/శ్రీమతి గాలి ముద్దుకృష్ణమ నాయుడు(నగరి), బొజ్జల గోపాల కృష్ణారెడ్డి(శ్రీ కాళహస్తి), ఎన్.అమరనాథరెడ్డి (పలమనేరు), ఏ.వెంకట ప్రవీణ్ కుమార్ రెడ్డి(తంబళ్లపల్లి), హెచ్.హేమలత(సత్యవీడు), డి. నరేంద్ర కుమార్ – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తిరుమల తిరుపతి దేవస్థానాల బోర్డులలో విభేదాలు, ఛైర్మను, సభ్యులపై ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్న విషయం వాస్తవమేనా ;

ఆ) సేవా టిక్కెట్లను జారీ చేయడంలోను గదుల కేటాయింపులలోను అవినీతిపై అధికంగా ఆరోపణలు ఉన్న విషయం వాస్తవమేనా ;

ఇ) టి.టి.డి భక్తి ఛానల్, ధర్మ ప్రచార పరిషత్తు, టి.టి.డి ఇంజనీరింగు శాఖ, ప్లాస్మా టి.వికొనుగోలు, టి.టి.డి స్టోర్స్‌కు సంబంధించి సామాగ్రి కొనుగోళ్లలో ఆరోపణలు ఉన్నాయన్న విషయం వాస్తవమేనా;

ఈ) అనర్హులైన వ్యక్తులకు మల్బెట్ వస్త్రం ఇచ్చి, మహాద్వార ప్రవేశానికి అనుమతించిన విష,యం వాస్తవమేనా?

**దేవాదాయ శాఖ మంత్రి(శ్రీ గాదె. వెంకట్ రెడ్డి):**

అ) లేదండీ

ఆ) విచక్షణారహితంగా సేవా టిక్కెట్లను అడ్వాన్సు బుకింగ్ చేయడంలోను, సెల్లారు టిక్కెట్లను జారీ చేయడంలోను కొన్ని అవకతవకలు దృష్టికి వచ్చాయి. సంబంధిత ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యను ప్రారంభించడమయింది. విచారణ పురోగతిలో వుంది.

ఇ) లేదండీ

ఈ) లేదండీ.

ఉ. 10.20

MR.SPEAKER: I think first two Members are not there. So, we will take up the next question. Yes, Amarnatha Reddy garu...... Amarnatha Reddy is also not there. Yes, B. Gopalakrishna Reddy garu and A. Venkata Praveen Kumar Reddy garu... question on T.T.D.

(INTERRUPTIONS FROM SRI P. RAMULU, TDP)

ప్రశ్న నెం.30(1480) (కొనసాగింపు)

Ramulu garu, I have given a Ruling. Please sit down. It is deemed to have been answered. See, I have also clubbed Ranga Reddy's question, which was before the Statement I have not done only to you. Please sit down. Yes, Gopalakrishna Reddy garu on T.T.D.

(తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ పి.రాములు మొదటి ప్రశ్నకు సంబంధించి, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిగారిని సోషల్ ఆడిట్‌పై వివరణ ఇవ్వవలసందిగా గౌరవ సభాపతిగారిని కోరారు)

(అంతరాయం)

ప్రశ్న నెం.70(1448)(కొనసాగింపు)

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి: అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం గురించి మీకు బాగా తెలుసు. అక్కడ జరిగేటటువంటి విషయాలన్నీ మీకు బాగా తెలుసు. గౌరవ మంత్రిగారికి మరియు ముఖ్యమంత్రిగారికి హిందు ధర్మ ప్రతిష్టను కాపాడేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆ నియమ నిబంధనలను కాపాడేందుకు బాధ్యత వున్నది. అయితే దురదృష్టం ఈ మధ్య కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎన్ని అవినీతి అక్రమాలు బయటకు వస్తున్నాయో చెప్పనవసరం లేదు. అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రజలకందరికి తెలుసు. సేవా టిక్కెట్లనన్నింటిని బయట బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకోవడం జరుగుతోంది. ఆ విషయాలను బోర్డ్ సమావేశంలో చర్చించుకునేటప్పుడు, ఒక సభ్యుడు మాకు టిక్కెట్లు వద్దని లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చాడు, కానీ, అతని పేరున టిక్కెట్లను రిలీజ్ చేయించుకుని వాటిని బ్లాక్‌లో అమ్ముకున్నారని ఆ వ్రాసిన సభ్యుడే ఆరోపిస్తున్నాడు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఛైర్మన్‌కు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారికి ఎక్కడ పొంతన లేకుండా ఎవరికి వారే, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం, అవి బయటకు పొక్కడం, అంటే ఎక్కడైనా అవినీతి జరిగితే జరగవచ్చేమోగానీ, తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వయంగా దేవుడి దగ్గర, (ఇరిగేషన్ తదితర చోట్ల అవినీతి జరిగితే జరగవచ్చేమోగానీ), తిరుమలలో దేవుడి దగ్గర కూడా ఇటువంటి

కార్యక్రమాలను చేస్తుంటే, ఒక నమ్మకం వుండాల్సిన చోటనే నమ్మకాన్ని వమ్ముచేసే పరిస్థితి అక్కడ నెలకొని వుంది. దేవుడికి సంబంధించిన నగల విషయంలో హైకోర్టు వారు ఆదేశాలిచ్చి, నగలకు సంబంధించిన లిస్ట్‌ను మరియు వాటి విలువకు సంబంధించిన వివరాలను హైకోర్టు వారికి సమర్పించమని ఆదేశాలిస్తే, తిరుమల తిరుపతి దేవస్థానం వారు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. ప్రధానంగా తిరుమల తిరుపతి దేవస్థానం విచారణ నిమిత్తం జగన్నాథరావు కమిటీని వేసింది. కమిటి విచారణ చేసిందా, విచారించి ఏమైన నివేదికను సమర్పించిందా, అసలు కమిటీ నియామకం జరిగిందా, వాటి వివరాలను మంత్రిగారు సభకు తెలియజేయాల్సిన అవసరం వుంది. తరువాత దేవుడి నగలను స్వయంగా అర్చకుడే తీసుకెళ్లి కుదువ పెట్టే పరిస్థితి తిరుమలలో ఏర్పడింది. నగలను కుదువ పెట్టిన విషయం, పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడం, ఈ విధంగా పత్రికల్లో పుంఖాలు, పుంఖాలుగా రావడం మనం అందరం చూశాం. తిరుమలకు వి.ఐ.పి. వస్తే, ఆయనకుంది మహాద్వార ప్రవేశం. ప్రతిసారి వి.ఐ.పి. తిరుమలకు వచ్చినప్పుడు ఆయనతో పాటు మహాద్వార ప్రవేశంలోకి చొచ్చుకుని పోయి, అడిగిన పోలీసు సిబ్బందికి కార్యకర్తలమని చెబుతూ, అక్కడ ఏ విధంగా ఈరోజు అపహాస్యంపాలు చేస్తున్నారో కూడా మనకందరికి తెలుసు. దేవుడి దగ్గర కూడా ఇలాంటి అపహాస్యాలు, కార్యక్రమాలు చేసుకుంటు పోతుంటే, చివరకు వీరికి మనుగడ వుండదు. దేవుడి దగ్గర నిజాయితీగా, అవినీతికి ఆస్కారం లేకుండా చూడాల్సిన బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానంకు వుంది. వీళ్లకు మేం బాగా చేస్తున్నామనే ఆలోచన వుండవచ్చు, కానీ ప్రజల్లో కూడా ఆ భావన రావల్సిన అవసరం వుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు తిరుమలలో తిరుమల తిరుపతి దేవస్థానంలో భయం మరియు భక్తితో పనిచేసేటటువంటి పరిస్థితులుండేవి. ఈరోజున అక్కడ విచ్చలవిడిగా ప్రవర్తించే పరిస్థితి వచ్చింది.

MR.SPEAKER: Please be restrained. This is connected with lakhs of pilgrims. You have to be very careful while talking.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి: ఈ విధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి అక్కడ కార్యక్రమాలు సజావుగా జరిగితే కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే వనరుల కంటే తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎక్కువగా ఆదాయం వచ్చే పరిస్థితి వుంది. ఆ విధంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అంత పెద్ద దేవాలయాన్ని కాపాడవలసిన బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానానికి, రాష్ట్ర ప్రభుత్వానికి వున్నది. కానీ, అక్కడ సజావుగా జరిగేటటువంటి కార్యక్రమాలను అందరు కలిసి తలా ఒక చేయి వేసి వాటిని ప్రక్కదోవపట్టిస్తూ, ప్రభుత్వానికి, తిరుమల తిరుపతి దేవస్థానానికి చెడ్డపేరు వచ్చే విధంగా ప్రయత్నిస్తున్నారు. ఆ విధంగా గాకుండా అక్కడ ఒక మహోత్తరమైనటువంటి కార్యక్రమాన్ని చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుంది.

ఈరోజున తిరుమలలో శీఘ్ర దర్శనం మరియు సుదర్శనం అనేది ఎక్కడకు పోయిందో ఎవరికి తెలియదు. అక్కడ క్యూ కాంప్లెక్సును నిర్మించడం, ఆ కాంప్లెక్సుకు తాళం వేయడం తప్ప, ఒక సైంటిఫిక్‌గా హ్యాండిల్ చేసేటటువంటి విధానం కూడా లేక లోపభూయిష్టంగా వుంది. బోర్డ్ మీటింగ్‌లో ఈరోజు తీసుకున్న నిర్ణయాలు రేపటి రోజున అమలు అయ్యే పరిస్థితి కనబడడం లేదు. మరల గొప్పలు చెప్పుకుంటున్నారు. దేవుడిని ఇక్కడ కాపాడే పరిస్థితి లేదు గానీ, గొప్పగా దేవుడిని న్యూయార్క్ తీసుకుపోతాం, వాషింగ్‌టన్‌కు తీసుకుపోతాం, ఇంకో చోటికి తీసుకుపోతామనే విధంగా ప్రకటనలను తిరుమల తిరుపతి దేవస్థానం గుప్పిస్తోంది. బోర్డు మీటింగ్‌ను కన్యాకుమారిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కావాలంటే కన్యాకుమారికి వెళ్లండి గానీ, దేవుడికి సంబంధించిన మీటింగ్‌ను అక్కడ ఏర్పాటు చేయడం ఎందుకనే విధంగా ప్రజల్లో

అభిప్రాయాలున్నాయి. దేవుడిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అక్కడ సక్రమంగా కార్యక్రమాలను నిర్వహించడం లేదు. కాబట్టి ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకుని తిరుమలలో పవిత్రతను కాపాడవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని మరియు ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అనిపిరెడ్డి వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో కొలువై వున్న అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుపతి. ఈ యొక్క పవిత్రతను మరింతగా పెంచి, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రతిష్టను పెంచాల్సినటువంటి బాధ్యత అక్కడి పాలక మండలి బోర్డ్‌పైన మరియు ప్రభుత్వం పైనా ఎంతైనా వుంటుంది. కానీ, ఇప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి పరిణామాలను మనం చూసినట్లైతే, ఆ ప్రతిష్టను పెంచే సంగతి అటుంచి, వున్న ప్రతిష్టను పూర్తి స్థాయిలో దిగజార్చేవిధంగా అక్కడ వున్నటువంటి బోర్డ్ వ్యవహరిస్తోందన్న సంగతి ఎన్నోసార్లు మన దృష్టికి వచ్చిన సంగతిని నేను మరోసారి ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుల్లో వున్న 11 మంది సభ్యుల్లో ఇద్దరు సభ్యులు తప్ప, మిగితా సభ్యులంతా పూర్తి స్థాయిలో విరివిగా టిక్కెట్లను ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఈరోజున పాలక మండలి సభ్యులు పూర్తిగా ఏజెంట్ల వ్యవస్థను నిర్మించుకుని, ఆ వ్యవస్థ ద్వారా సేవా టిక్కెట్లు అమ్ముకోవడం వంటి కార్యక్రమాలు మన దృష్టికి ఎన్నోసార్లు వచ్చాయి, వస్తున్నాయి. అదే విధంగా 31.12.2009వ తేదీని జరిగిన ఒక పాలక మండలి సమావేశం కేవలం పాస్‌ల వ్యవహారంపైనే జరిగిందంటే, తిరుమల తిరుపతి దేవస్థానంలో పరిస్థితులు ఏవిధంగా వున్నవనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి నేను తీసుకువస్తున్నాను.

అదే విధంగా పవిత్రమైన మల్బెట్ వస్త్రాలను పారిశ్రామికవేత్తలకు, రాజకీయనాయకులకు తిరుమల తిరుపతి దేవస్థానం పలు సందర్భాల్లో అందిస్తున్నారు. ఇది కూడా చాలా తీవ్రమైన అంశంగా పరిగణించాల్సి వస్తోంది. అదే విధంగా అర్హతలేని వారందరికి ఇష్టికపాల్ స్వాగతాలివ్వడం జరుగుతోంది. అదే విధంగా తమిళనాడు రాష్ట్రంలోని వేలూరు నందలి స్వర్ణదేవాలయానికి సంబంధించిన శక్తిపీఠానికి సంబంధించిన అమ్మవారికి కూడా ఇటువంటి స్వాగతం ఇవ్వడం జరిగిందంటే, ఇది ఎంత దారుణమైనటువంటి విషయమో ఈ సందర్భంగా నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా★★ [*]

MR.SPEAKER: Praveen kumar Reddy garu, no names please.

శ్రీ అనిపిరెడ్డి వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి: సరే సార్, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుల మరియు ఛైర్మన్ మధ్య పలు వివాదాలు చోటు చేసుకుంటున్న సంగతి కూడా ఈ సందర్భంగా మన దృష్టికి వస్తున్నాయి.

MR.SPEAKER: Names will not go on records.

---

[*] Expunged as ordered by the Chair

శ్రీ అనిపిరెడ్డి వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి: అదే విధంగా వైకుంఠ ఏకాదశి రోజున ఛైర్మన్ గారు తన పేరు మీద పాస్‌లను ఇవ్వొద్దని చెప్పి, వ్రాతపుర్వకంగా వ్రాసి ఇచ్చిన తరువాత కూడా ఆయన పేరు మీద పాస్‌లు ఇష్యూ అయినాయి. ఇది మేము చెబుతున్నటువంటి విషయం కాదు. అక్కడ పాలక మండలి సభ్యులే ఆరోపణలు చేస్తూ చెబుతున్న విషయం. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గారు గానీ, మిగిలిన ఇతర పాలక మండలి సభ్యులు గానీ, ఇంకో సభ్యుని మీద, ఆయన పలు కమిటీల్లో మిగిలినటువంటి తుడా కమిటీలో మరియు తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీల్లో సభ్యునిగా వుండి పలు అక్రమాలకు పాల్పడిన సంగతిని కూడా వాళ్లు చెబుతున్నారు. దీనిమీద కూడా ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించవలసి వుంటుంది.

అదేవిధంగా ఒక సభ్యుడు తుమ్మలగుంటలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన రూ.14.00 కోట్ల నిధులతో అక్కడకు రోడ్డు వేయడం జరిగింది. అక్కడకు నాలుగు లైన్ల రోడ్డును వేసే కార్యక్రమం కూడా జరుగుతోంది. దీని సంగతిని కూడా ప్రభుత్వం తేల్చాల్సిన అవసరముంది.

అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తుమ్మలగుంట తిరుమల తిరుపతి దేవస్థానంగా కూడా పేరు మార్చే కార్యక్రమం జరుగుతోందని నేను ఈ సందర్భంగా మీద్వారా సభకు తెలియపరుస్తున్నాను. వీటిపై దృష్టిసారించి ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: కన్నబాబు గారు మీరు తిరుమల తిరుపతి దేవస్థానం పై మాట్లాడండి.

శ్రీ అనిపిరెడ్డి వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి: సార్, ఒక నిమిషం. మా జిల్లాకు సంబంధించిన తిరుమల తిరుపతి దేవస్థానంపై సభలో మాట్లాడే అవకాశం మొట్ట మొదటిసారి నాకు కల్పించారు. తి.తి.దే.న్ని కాపాడుకోవల్సిన అవసరం బాధ్యత మన అందరిపైన వుంది. నేను ఎవరిపైన స్పెసిఫిక్‌గా ఆరోపణలు చేయడం లేదు. అక్కడ జరిగే పరిణామాలను, పరిస్థితులను టోటల్‌గా సభ దృష్టికి తీసుకువచ్చేందుకే, ఆ కార్యక్రమంపైనే నేను వాటిని ప్రస్తావిస్తున్నాను.

అదేవిధంగా తిరుమలలో ఈరోజున శ్రీవారి ఆనంద నిలయాన్ని, అనంత స్వర్ణమయం ప్రాజెక్టుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ఛైర్మన్ గారు వారి తి.తి.దే. తొలి సమావేశంలోనే ప్రకటించడం జరిగింది. వందల సంఖ్యలో వున్న శిలాశాసనాలు, అదేవిధంగా టెంపుల్ యొక్క సహజత్వం పూర్తి స్థాయిలో దెబ్బతినే పరిస్థితి వుంటుంది. కాబట్టి దీన్ని కూడా తక్షణమే రద్దుచేయాల్సిన అవసరం వుంది. ఎందుకంటే ఇది మంచి కార్యక్రమం కాదనే విషయాన్ని ఇప్పటికే ఎంతోమంది ఆగమశాస్త్ర పండితులు మరియు ధార్మిక సంస్థలు, పండితులు చెబుతున్నారు. దీన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముంది.

తరువాత స్పెసిఫిక్‌గా కొన్ని ప్రశ్నలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను. తిరుమల తిరుపతి దేవస్థానం జ్యువలరీకి సంబంధించినంతవరకు ఒక కమిటీ, శ్రీ యస్.రమణకుమార్ అనే సీనియర్ ఎస్.ఓ. తి.తి.దే. గారు కమిటీ తరుపున ఒక నివేదికను సమర్పించారు. ఏమిటంటే, అక్కడ వున్న స్వామి వారి జ్యువలరీ

విలువ సుమారు యాభై వేల కోట్లకు పైగా విలువ చేస్తుందని చెబుతూ ఆయన  ఒక నివేదికను  స్పెసిఫిక్‌గా సమర్పించారు. అది వాస్తవమా, కాదా అనే విషయాన్ని మనం తేల్చాల్సిన అవసరముంది. అదేవిధంగా  ఆ అధికారి సమర్పించిన నివేదికను సభ ముందుంచవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా వున్నది. కాబట్టి దయచేసి ఆ నివేదికను సభ ముందు వుంచవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఫైనల్‌గా ఈరోజున, ధర్మప్రచార పరిషత్ అనే కార్యక్రమములో ప్రతియేట దాదాపు ఇరవై కోట్ల రూపాయలను తిరుమల తిరుపతి దేవస్థానం ఖర్చు చేస్తోంది. గత కొన్ని రోజులుగా తి.తి.దే. ఆ మొత్తాన్ని కూడా విపరీతంగా పెంచడం జరిగింది. నేను చివరిగా ప్రభుత్వానికి తెలియజేసేదేమిటంటే, క్రొత్తగా మనం ధర్మ ప్రచార పరిషత్ పేరున ఇన్ని కోట్ల రూపాయలను ఖర్చుచేసి ప్రచారం చేయనక్కర్లేదు. ఎందుకంటే, తిరుపతిలో ప్రస్తుతమున్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిని గానీ, అదేవిధంగా అక్కడ పనిచేస్తున్నటువంటి ప్రభుత్వాధికారులను గానీ  ప్రభుత్వం పూర్తిస్థాయిలో  ప్రక్షాళన చేసినట్లైతే,  అదే ధర్మప్రచారం చేసినట్లవుతోంది. అక్కడ ఎన్నో అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాబట్టి వాటిపై ప్రభుత్వం దృష్టిసారించి, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రక్షాళన గావించి, తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్టను మరియు తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రతిష్టను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతూ, మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు మీకు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.30

శ్రీ  కురసాల కన్న బాబు(కాకినాడ రూరల్) : అధ్యక్షా, వెంకటేశ్వర స్వామి అంటే ప్రపంచ వ్యాప్తంగా భక్తి ప్రపత్తులు  వుంటాయి.  ప్రపంచంలోనే పేరున్న ఈ దేవుడికి  అప్రతిష్ఠ  మూటగట్టే విధంగా, కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఈనాడు ప్రతి రోజూ పత్రికలలో వార్తలు వస్తున్నాయి.  పుంఖాను పుంఖాలుగా వస్తున్న ఈ వార్తలను చూసి  తలదించుకోవలసిన పరిస్థితి ఈ రోజు వుందనటంలో అతిశయోక్తి లేదు. టిటిడికి సంబంధించి ఎక్కడ  సమావేశం జరిగినా యిక, టి.వి.లకు వేరే పనేమీ లేనంతగా మెటీరియల్ యిచ్చే పరిస్థితి ఈరోజు కనపడుతున్నది.  ఛైర్మన్ గారికి ఇతర సభ్యులకు మధ్య, అదే విధంగా అధికారులకు ఛైర్మన్ గారికి మధ్య గ్యాప్ వుందని దానిప్రభావం పరిపాలనపైన  పడుతోందని రకరకాల  వార్తలు వస్తున్నాయి అధ్యక్షా.

టిటిడికి సంబంధించినంతవరకూ రాజకీయాలను చొప్పించడం వల్ల  , కేవలం రాజకీయాల వల్ల ఈ రోజు అప్రతిష్ఠ పాలయ్యే  పరిస్థితి వచ్చింది.  గత కొద్ది కాలంగా దేవుడిపైన  నమ్మకం లేని వ్యక్తులను, మత విశ్వాసం లేని వ్యక్తులను దీనిలోకి తీసుకువస్తున్నారన్న అపప్రధ  కూడా వుంది అధ్యక్షా.  సెంటిమెంటుకు సంబంధించిన విషయంలో ఇంతటి అజాగ్రత్త గాని, ఇంతటి నిర్లక్ష్యం గాని పనికి రాదని ఈ సందర్భంగా మేం చెబుతున్నాం .

మహా ద్వారా దర్శనం పారిశ్రామిక వేత్తలకు,  పార్టీ కార్యకర్తలకు, లేదంటే ఎవరెవరో పలుకుబడి వున్న వారికి  మాత్రమే చేస్తున్నారు.  కాని అక్కడ  స్థానికంగా ఎన్నికైన ఒక పార్లమెంటు సభ్యుడికి గాని, శాసన సభ సభ్యుడికి గాని మహా ద్వార దర్శనం కల్పించలేని పరిస్థితి ఈ రోజు వుంది.  ఎప్పటివో పాత పద్ధతులను మార్చు కోవలసిన అవసరం వుంది. అందుకోసం  దీనిపైన సమీక్షించవలసిన అవసరం వుంది.

టిటిడి దేవుడి నగలకు సంబంధించి వచ్చిన ఆరోపణలు ఈ రాష్ట్రం మొత్తాన్ని కుదిపేశాయి. అదే విధంగా, ధర్మ ప్రచారం పేరుతో జరుగుతున్న ఈ ప్రచార కార్యక్రమాలలో కూడా చాలా అవకతవకలు చోటు చేసుకున్నాయని మనం ప్రతి రోజూ పత్రికలలో చూస్తున్నాం . టిటిడి భక్తి ఛానెల్‌కు సంబంధించి ఎన్నో అవి నీతి వ్యవహారాలు జరిగినట్లుగా సమాచారం వుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం, భక్తుల మనోభావాలను అర్థం చేసుకుని , వారికి సాంత్వన చేకూర్చే విధంగా ఒక వైట్ పేపర్‌ని రిలీజ్ చేయాలి అధ్యక్షా. అక్కడ టిటి డిలో ఏం జరుగుతోంది? అభివృద్ధి నిమిత్తం ఏం చేయాలనుకుంటున్నారు? ప్రభుత్వం జోక్యం ఏమిటి ? ఇక్కడ వస్తున్న ఆరోపణలపైన, ఆస్తులపైన, ఇక్కడున్న ఉద్యోగుల భద్రతపైన , భక్తుల భద్రతపైన ఒక వైట్ పేపర్‌ను విడుదలచేయాలని మా పార్టీ తరఫున మేం డిమాండు చేస్తున్నాం అధ్యక్షా.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు(విశాఖపట్నం సౌత్) : అధ్యక్షా, కలియుగ దైవం అయిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి విషయంలో తెలుగుదేశం శాసన సభ్యులు చాలా ఆవేదన వ్యక్తపరిచారు. నిజమే, ఏ అవకతవకలు జరిగినా, అక్కడ ఏరకమైనటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వేలెత్తి చూపేటువంటి బాధ్యత ప్రతి పౌరుని పైనా వుంది. అందులో ముఖ్యంగా ప్రజా ప్రతినిధులపై మరీ ఎక్కువగా వుంటుంది. కాని తిరుమల తిరుపతి దేవస్థానాన్ని మరీ రాజకీయ వ్యవస్థగా చేయడమన్నది చాలా దురదృష్టకరం . ఎందుకంటే అక్కడ అవినీతి జరిగిందనీ, ఇంకా అనేక యితర ఆరోపణలు చేస్తూ సభ్యులు వేలెత్తి చూపించారు. అక్కడ ముగ్గురు శాసన సభ్యులం ప్రాతినిధ్యం వహిస్తున్నాం . ఇంకా మిగతా సభ్యులు కూడా వున్నారు. ఎవరి మీద ఎటువంటి ఆరోపణలున్నా, ఆ ఆరోపణలకు సంబంధించిన వారి పేరు పెట్టి ,ఇదుగో ఫలానా వారు అక్కడ అవి నీతి చేస్తున్నారని , వీళ్లపైన ఫలానా ఆరోపణలున్నాయి, దీని వల్ల అక్కడ వ్యవస్థ భ్రష్టు పడుతున్నదని , భక్తులకు దీని వల్ల అసౌకర్యాలు కలుగుతున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం వుండక్కర్లేదు. ముఖ్యంగా అక్కడ ఈ విధంగా వ్యవస్థ భ్రష్టు పట్టడానికి ఇఓ గారికి, ఛైర్మన్ గారికి మధ్య వున్న విభేదాలకు ప్రాధాన్యత యివ్వ కుండా చేయాలి. ప్రతి దానిలోనూ, చర్చ, చర్చకు ప్రతి చర్చా రెండూ వుంటాయి. కాబట్టి, దాని ద్వారా అక్కడ వెంకటేశ్వరస్వామిని దర్శించేందుకు వచ్చేటువంటి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించబడాలి. ఆ వచ్చిన వారికి సరైన దర్శనం , అనేక రకాలు సేవలు కల్పించడంలో ట్రస్ట్ బోర్డు కీలక పాత్ర వహించాలి. అందుకు గాను వారు తప్పకుండా యింకా ఏవైనా సూచనలు , నిర్దిష్టమైన సూచనలు యిస్తే వాటిని పాటించేందుకు, అటు ఇవో గారు, మేము కూడా సిద్ధంగా వున్నాం .

1966 వ సంవత్సరంలో అప్పటి న్యాయ శాఖా మంత్రి గా వున్నటువంటి , దేవాదాయ శాఖా మంత్రిగా వున్నటువంటి స్వర్గీయ పి.వి. నరసింహా రావు గారు, హిందూ దేవాదాయ – ధర్మాదాయ చట్టంలో మొట్ట మొదటి సారి పెను మార్పులు తీసుకువచ్చారు. మరలా 1986 లో ఆ చట్టంలో మార్పులు చేసారు. 2007 వరకూ కూడా ఆ చట్టంలో వున్నటువంటి లోపభూయిష్టమైన విధానాల వల్ల, ఈ రాష్ట్రంలో వున్నటువంటి దేవాలయాలలో ధూపదీప నైవేద్యాలు లేని పరిస్థితి అప్పుడు వుంది. 2007 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి, దివంగత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు హిందూ దేవాదాయ – ధర్మాదాయ చట్టంలో పలు మార్పులు తెచ్చారు. పలు మార్పులు తెచ్చి ఏ దేవాలయాలైతే అవసాన దశలో వున్నాయో, ఆ దేవాలయాలలో అన్నిటినీ పూర్వ వైభవంలోకి తీసుకు రావాలని, ధూపదీప నైవేద్యాలు వుండాలని, అర్చకులకు కనీస వేతనాలు వుండాలని, కనీస భుక్తి వుండాలని, వారు కడుపునిండా తిని జీవనం సాగించాలని, దేవాలయాలకు వచ్చే భక్తు లకు ఎలాంటి అసౌకర్యాలూ కలగకూడదని, వారికి అన్ని రకాల సేవలందించే విధంగా అన్ని దేవాలయాలూ

కూడా పూర్వం వైభవంతో వుండాలన్న వుద్దేశ్యంతో చేయడం జరిగింది అధ్యక్షా. ఇందులో ఏదైనా లోపభూయి ష్టంగా వుంటే దానిని తప్పకుండా సరిదిద్దాలి.

అలాగే, గౌరవ దేవాదాయ శాఖా మంత్రి గారు యిక్కడే వున్నారు కనుక ,కొన్ని దేవాలయాలు అసంపూర్తిగా వున్నాయి, కొన్ని శిథిలావస్థలో వున్నాయి, వాటికి కూడా దేవాదాయ శాఖ సిజిఎఫ్ ఫండ్ ను యింతవరకూ కేటాయించడం లేదు. కాబట్టే ఆ నిధులను విడుదల చేయాల్సిందిగా కోరుతున్నాను. ఆ దేవాల యాలలో వున్న డబ్బులు, ఆ దేవాలయాల అభివృద్ధికి ఖర్చు పెట్టడంలో తప్పులేదు. దాని మీద కూడా గౌరవ మంత్రి గారు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె. వెంకట రెడ్డి : అధ్యక్షా, సభ్యులందరూ కూడా అటు బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి గారు, ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు, ద్రోణంరాజు శ్రీనివాస్ రావు గారు, కన్న బాబు గారు వీరందరూ కూడా తిరుపతి దేవస్థా నానికి సంబంధించినంతవరకూ అనేక సమస్యల గురించి ప్రశ్నించడం జరిగింది.

మొదటి ప్రశ్నకు వెళితే, దేవాలయాలకు పవిత్రత లేదు అనే మాట చెప్పడం ధర్మంగా లేదు. భారత దేశంలో, దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఖ్యాతి గాంచిన దేవదేవుడు, దేవాలయం యిది. పరిశుభ్రత విష యంలోగాని, మెయిన్టెనెన్సు విషయంలోగాని, అడ్మినిస్ట్రేషన్ విషయంలో గాని బాగా పకడ్బందీగా జరుగు తున్న దేవాలయం భారత దశంలో ఎదైనా వుందంటే అది వెంకటేశ్వర స్వామి దేవాలయమనే మాట అందరి దృష్టికి కూడా తీసుకు వస్తున్నాను.

రెండవది పాలక మండలి సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు వున్నాయనే మాట అంటున్నారు. యింతవరకూ పాలక మండలి మధ్య అభిప్రాయ భేదాలున్నాయని గాని, లేదా పాలక మండలి అధ్యక్షుల మీద అభియోగాలున్నాయని గాని , లేదూ సభ్యుల మీద అభియోగాలున్నాయని గాని యింతవరకూ మా దృష్టికి రాలేదనే విషయం మనవిచేస్తున్నాను.

( ప్రతి పక్ష పార్టీ తెలుగు దేశం పార్టీకి సభ్యుల నుద్దేశించి ) నేను చెప్పే సమాధానం విన్న తర్వాత మీరు మాట్లాడండి. (అంతరాయం ) వినండి. You cannot go on shouting like that. Let me answer. యిప్పుడు అభిప్రాయభేదాలు వున్నాయనేది ప్రభుత్వ దృష్టికి రాలేదు గాని, ( తెలుగు దేశం పక్ష సభ్యులు గోవిందా. గోవింద. అని గట్టిగా అరవ సాగారు. ) ఏం లాభమయ్యా ఊరికే అరిచి? కాసేపుఅర వండి. గోవింద, గోవింద అని. మంచిది సంతోషం . భగవంతుని యొక్క నామం . ఆయనను స్మరిస్తే కూడా మంచిదే.

అధ్యక్షా, గోవిందా అని అరుస్తూ భగవంతుని తలచుకోవడం మంచి కార్యక్రమం శాసన సభలో. సార్, వారి చెప్పినట్లు అభిప్రాయభేదాలు బోర్డులో వున్నాయని నేను అనుకోవడం లేదు. కాని సభ్యుల మధ్య మాత్రం కొన్ని అభిప్రాయ భేదాలున్న మాట మాత్రం వాస్తవం . ( తెలుగు దేశం పార్టీ సభ్యులనుద్దేశించి) నేను చెప్పేది వినండి. వినకపోతే ఎలాగండీ? సభ్యుల మధ్య కొంచెం భేదాభిప్రాయాలున్న మాట వాస్తవం . ఆ విషయాలు పత్రికలలో రావడం కూడా వాస్తవమేనని మనవి చేస్తున్నాను. కాని అది ఎలా అంటే వాదోప వాదాలు బోర్డులో జరుగుతున్నాయి. ఒకరిపై ఒకరు ఎలిగేషన్సు చేసుకుంటున్నారు. ఈ ఎలిగేషన్సు విషయానికి వచ్చేసరికి అవి

ఎంత వరకు సక్రమం, ఎంతవరకు అక్రమం అన్న విషయం మనం ఆలోచించాల్సిన అవసరం వుంది. బోర్డులో అభిప్రాయ భేదాలు వున్నాయనే మాట, వుడా ఛైర్మన్‌కు వున్నట్లు, లేకపోతే ★★ * వున్నట్లు.......

MR. SPEAKER : Let us not go into names.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అందుకే నేను వారు మట్లాడేప్పుడు, ★★

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ, నేమ్స్ వద్దండీ. We will avoid names.

ఉ.10.40

శ్రీ గాదె వెంకట రెడ్డి : అందువల్ల నేను అభిప్రాయ భేదాల గురించి సమగ్రంగా చెప్పడం జరిగింది. ఏదైనా పరిపాలనకు సంబంధించినంతవరకూ అభిప్రాయ భేదాలున్నప్పటికీ కూడా , పరిపాలన సక్రమంగా, ఖచ్చితంగా నడుస్తున్నదనే విషయం చెప్పడానికే నేను ఈ విషయం మనవి చేస్తున్నాను. బోర్డులో ఏ తీర్మానం వచ్చినా, ఏ అభివృద్ధి కార్యక్రమాలు సవరించినా అన్ని కార్యక్రమాలూ సక్రమంగా నడుస్తున్నాయి. తిరుపతి దేవస్థానానికి సంబంధించిన ఏ కార్యక్రమాలూ కూడా కుంటుపడటం లేదనే మాట నేను మరొకసారి మనవి చేయదలచుకున్నాను.

రెండవది సెల్లార్ టికెట్స్ విషయం గురించి గాని, అర్చన,తోమాల సేవకు సబంధించిన టికెట్సుకు సంబంధించి అవకతవకలు జరిగాయనే మాట కొంత వరకూ నిజమే. ఈ విషయమై అప్పట్లో ఎంక్వయిరీ కూడా చేయడం జరిగింది. క్రిమినల్ ఛార్జెస్ కూడా ఫ్రేం చేసి, సూర్యనారాయణ గారి మీద, కస్తూరి రంగరాజన్ మీద మేం ఛార్జ్ చేయడం జరిగింది. కేసులు నడుస్తున్నాయనే మాట తెలియజేస్తున్నాను. వారిని సస్పెండ్ కూడా చేయడం జరిగింది. ఎ.ఇ.ఓ శ్రీమతి భారతి గారిని కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. సెల్లార్ టికెట్స్ అవకతవకల విషయంలో చంద్రయ్య సెట్టి గారి మీద, జానకి రాం మీద కొన్ని ఆరోపణలు వచ్చాయి. వారిద్దరినీ కూడా సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు కూడా పెట్టడం జరిగింది. ఎకామిడేషన్సు విషయంలో, చెంగళ్రాజు గాని, తిరుపతి నాయక్ గారిని, దొరై స్వామి గారిని సస్పెండ్ చేయడం జరిగింది. ఎక్కడైతే అక్రమాలు జరిగాయో అక్కడ తిరుపతి దేవస్థానం వారిని సస్పెండ్ చేసి, యాక్షన్ తీసుకోవడం జరిగింది. అందుచేత ఈ సెల్లార్ టికెట్సును కూడా రద్దు చేయడం జరిగింది. శీఘ్ర దర్శనం టికెట్సును పెట్టడం జరిగింది. Every one is entitled to purchase. ఒకరి రెకమెండేషన్ అవసరం లేదు. కాబట్టి శీఘ్ర దర్శనం పేరుతో మేం కొత్తగా పెట్టడం జరిగిందనే మాట తెలియజేస్తున్నాను. అర్చన, సెల్లార్ దర్శనాలను రద్దు చేయడం జరిగింది. ఈ శీఘ్ర దర్శనాల మూలంగా టిటిడి బోర్డుకు చాలా డబ్బు రావడం జరిగిందని కూడా నేను మనవి చేస్తున్నాను. ఆ అమౌంట్సు కూడా తేది. 21.03.2010 నుంచి 24.03.2010 వరకూ రూ. 15 లక్షల 39 వేల 300 లు శ్రీఘ్ర దర్శనం ద్వారా రావడం జరిగింది. అలాగే, శీఘ్ర దర్శనం ద్వారా తేది 21.02.2010 నుంచి 20.03.2010 వరకూ రూ.81 లక్షా 613 వేల 500లు , అలాగే 21.01.2010 నుంచి 20.02.2010 వరకూ రూ. 86 లక్షలు వచ్చిందనే మాట మనవి జేస్తున్నాను. అలాగే, 21.12.2009 నుంచీ 20.01.2010 వరకూ

---

* Expunged as ordered by the Chair

రూ. 85 లక్షల 814 వేల 100 లు రావడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ శీఘ్ర దర్శనం అనేది ప్రతివారికీ లభిస్తుంది. ముందుగా టికెట్సు బుక్ చేసుకోవలసిన అవసరం లేదు. ఎప్పటికప్పుడు ఎవరైనా సరే కొనుక్కోవచ్చు. అందువల్ల తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ఆదాయం పెరిగిందనే మాట మనవి చేస్తున్నాను. కాబట్టి, ఈ టికెట్సు విషయంలో కూడా రిఫార్మ్ తీసుకు రావడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను.

తర్వాత, గోపాల కృష్ణా రెడ్డి గారు నగల విషయం కూడా చెప్పారు. నగల విషయంలో జ్యూవలరీ ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నగల విషయంలో కేసు హైకోర్టులో పెండింగులో వుంది. అందుచేత ఈ విషయం గురించి మేం మాట్లాడవలసిన అవసరం లేదని కూడా మనవి చేస్తున్నాను.

కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగిందని వారు అంటున్నారు. ఇంతవరకూ కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరగడం అనేదే లేదని కూడా మనవి చేస్తున్నాను.

( ప్రతిపక్ష పార్టీ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: Let him finish.

శ్రీ గాదె వెంకట రెడ్డి : వినండీ. నేను మాట్లాడే లోపే తొందరపడితే ఎలా? అరే నన్ను చెప్పనీయండి. స్పీకర్ గారూ, నేను చెప్పిందాకా వినకండా, వారు నేను ఒక మాట మాట్లాడగానే గోవిందా అంటే ఎలాగండీ? అయితే, ఆ మాటను వారు సార్థకం చేసుకుంటున్నారు. దేవుడి పేరును తలచుకుని. అది చాలా సంతోషమైన విషయం . మరలా యింకో సారి అందరూ గోవిందా అని అనండి. అందరూ అనండి. బాగుందని చెబుతున్నాను. (అంతరాయం ) చెప్పనిస్తారా లేదా? వద్దంటే మానుకుంటా. ఏం పోయిందిప్పుడు?

కాని యిప్పుడు ఒకటి జరిగింది. ఆదాయానికి మించి ఎస్టిమేట్స్ తయారు చేసి శాంక్షన్ యివ్వడం జరిగిందనే మాట ఒప్పుకుంటున్నాను. అందుకనే దాదాపు రూ. 1354 కోట్లు , ఆ టైంలో పాతబోర్డు శాంక్షన్ చేయడం జరిగింది. కాని కొత్త బోర్డు వచ్చిన తర్వాత దానిని స్క్రూటినైజ్ చేసి రూ. 500 కోట్లు మటుకే పరిమితం చేయడం జరిగింది. అది కూడా ఇన్ ఎ ఫేజ్డ్ మేనర్ చేయడం జరిగింది. ఈ 3 సంవత్సరాలలోపు around Rs. 1500 crores or Rs.1600 crores, whatever it might be. It may be even Rs.1600 crores. But the figure I got is only Rs. 1354 crores. అందువల్ల ఈ విషయంలో కూడా మళ్లా బోర్డు స్క్రూటినైజ్ చేసి రూ. 500 కోట్లు, రూ. 600 కోట్లకు పర్మిషన్ యివ్వడం జరిగిందనే మాట కూడా నేను మనవి చేస్తున్నాను.

తర్వాత యింకొక విషయం కూడా నేను మనవి చేయ దలచుకున్నాను. అది కూడా ఈ సంవత్సరం ఫేజ్డ్ మేనర్ రూ. 175 కోట్లు పెట్టడం జరిగింది.

ఇక వారు తుమ్మల కుంట విషయం చెప్పారు. ఛైర్మన్ గారు తుమ్మల కుంట గ్రామానికి రోడ్డు వేశారు అనే మాట వాస్తవం . పుష్కరిణికి రూ. 40 కోట్లు ఖర్చు పెట్టారు. రోడ్డుకు రూ. 14 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ ఖర్చు పెట్టడం అయిపోయింది. దాని గురించి యిక మనం చర్చించి కూడా ప్రయోజనం లేదనే మాట మనవి

చేస్తున్నాను. డబ్బు యిచ్చాము, అది ఖర్చు పెట్టడం కూడా అయిపోయింది, యిక దాని గురించి మనం చర్చించడం అనవసరం.

సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు పవిత్రతను గురించి మాట్లాడుతున్నారు. టిడిపి హయాములో పవిత్రత, పరిశుభ్రతల నిమిత్తం ఈ వేయి స్థంభాల మండపం కూలగొట్టి అపచారం చేశారు. అది పవిత్రత కిందకు వస్తుందా? అలాగే వారు ఆ నాడు సాంప్రదాయాన్ని కూడా మంటగలిపారనే విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

వైకుంఠ ఏకాదశికి సంబంధించి కూడా వారు ప్రస్తావించారు. వైకుంఠ ఏకాదశి నాడు సక్రమంగా విఐ పిలకు టికెట్టు రాలేదు అనేమాట యిప్పుడు వచ్చింది. దాని మీద ప్రెస్ వాళ్లు కూడా ఒక పెద్ద ఆర్టికల్ రాయడం జరిగింది. 1600 టికెట్సు ఆ నాడు యివ్వాలని నిర్ణయం చేశాం. ఇవి అందరికీ యివ్వలేక పోయిన మాట వాస్తవం . చాలా మంది యిబ్బంది పడిన మాట వాస్తవం . ఏది ఏమైనా వైకుంఠ ఏకాదశి సక్రమంగా జరిగిందనే మాట పత్రికలలోరావడం జరిగింది. అలాగే విఐపి లకు సంబంధించినంత వరకూ అసౌకర్యం జరి గిందని కూడా మీ అందరికీ మనవి చేస్తున్నాను.

తర్వాత, అనంతమయి, స్వర్ణమయి ప్రాజెక్టుల విషయం . ఈ ప్రాజెక్టులకు సంబంధించి, దేవస్థానా నికి సంబంధించి ఒక్క నయా పైస ఖర్చు పెట్టే సమస్య లేదు. మేం దేవస్థానం డబ్బులు దీనికి ఉపయో గించడం లేదు. దాతలు యిచ్చినటువంటి బంగారంతోటి దేవాలయాన్ని స్వర్ణమయం చేయాలన్న ఆలోచన మాకు వచ్చింది. దానికి తోడు , ఏమంటున్నారంటే, శాసనాలు ఏవైతే వున్నాయో అవి మరుగున పడిపోతాయి, కాబట్టి బంగారం అనవసరం అనే మాట చెప్పేవారు కొంతమందివున్నారు.

ఉ.10.50

దానికి తోడు, ఏమంటున్నారంటే, స్క్రిప్చర్స్ ఏవైతే ఉన్నాయో, శాస్త్రాలు ఏవైతే ఉన్నాయో అవి మరుగున పడిపోతాయి, కాబట్టి బంగారుమయం చేయడం అనవసరం అనే మాట వారు చెప్పారు. కొంత మంది ఏమంటున్నారంటే, ఆగమ శాస్త్రం, ఆగమ శాస్త్ర పండితులు ఉన్నారు. వారు ఒప్పుకోవడం లేదంటున్నారు. నేను అంటున్నాను, ఈ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చేసిన నిర్ణయాన్ని మనం కన్సిడర్ చేయాల్సిన అవసరం లేదు. ఏదైనా అవసరం వస్తే, ఈ ఆగమ పండితులను సంప్రదించడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ, ఈ శాస్త్రాలు పరిరక్షించాలి, కావాలి, చెందాలనుకొంటే ఎప్పుడైనా అవి తొలగించి, ఆ శాస్త్రాల్లో ఏమి ఉందనన్నది తెలుసుకోడానికి సి.డి.లు తయారు చేస్తున్నాం. స్క్రిప్చర్స్, సి.డి.లు ఉన్నాయి. ఇంకా అనుమానం వచ్చి అది కాదని అనుకొంటే ఎప్పుడైనా సరే అవి తొలగించి ఆ శాస్త్రాల్లో ఏమి ఉందన్న విషయం పరిశీలించడానికి అవకాశం ఉందని మనవి చేస్తున్నాను.

'ధర్మప్రచార పరిషత్' గురించి ప్రస్తావించారు. ఈ ధర్మప్రచార పరిషత్ నిమిత్తం రూ.25 కోట్లు ఖర్చు చేస్తున్నారన్న విషయం కరెక్ట్. 'వేద పాఠశాలు' 'శ్రీవారి కళ్యాణం' గురించి సభ్యులు మాట్లాడారు. శ్రీవారి కళ్యా ణం విషయంలో కన్యాకుమారిలో బోర్డు మీటింగ్ పెట్టుకొన్నట్లు చెప్పారు. శ్రీవారి కళ్యాణం అక్కడ ఖర్చుతో, ఇక్కడి విగ్రహాలు తీసుకువెళ్లి కాదు. లోకల్‌గా ఉండే ఖర్చుతో, అక్కడ శ్రీవారి కళ్యాణం చేయడానికి గాను బోర్డు

మెంబర్స్ అంతా అక్కడ మీటింగ్ పెట్టుకోవడంలో తప్పు లేదని అనుకొంటున్నాను. అది తప్పు లేదని మనవి చేస్తున్నాను. అందుచేత, శ్రీవారి కళ్యాణం అక్కడ జరుగుతున్నది కాబట్టి, బోర్డుమెంబర్స్ అక్కడకు పోయి, అక్కడ కళ్యాణం జరుగుతోంది కాబట్టి అక్కడ మీట్ కావడంలో తప్పేమిటి చెప్పండి. I don't think there is any irregularity or illegality or mis-use of power అనే విషయం చెప్పాలనుకొన్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి గోవిందా... గోవిందా... అంటూ నినాదాలు చేశారు.)

వారు పాపాలు అన్నీ చేసి ఉంటే ఈ 'గోవింద' నామ స్మరణతో అవి పరిష్కారమైపోతాయి. కళ్యాణమస్తు కార్యక్రమాన్ని ఐదు విడతలుగా జరపడం జరిగింది. ఇప్పటికి 34,173 కళ్యాణాలు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. It is one of the important programmes of our Tirupati Devasthanam, then about Rs. 1600 crores was spent for కళ్యాణమస్తు కార్యక్రమం క్రింద చేశామని మనవి చేస్తున్నాను. పుస్తక ప్రసాద పంపిణీ క్రింద, భగవద్గీత, విష్ణు సహస్రనామం, ముకుందమాల మొదలైన గ్రంథాలు మేము ప్రచురించడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ధార్మిక ప్రచురణలు, సంగీత, సాహిత్య నృత్య కార్యక్రమాలు, రాష్ట్రంలో, దేశంలో వివిధ ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వ్యాప్తికి, ధర్మ ప్రచార పరిషత్‌కి ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి గోవిందా... గోవిందా... అంటూ నినాదాలు చేశారు.)

ఇప్పుడు కొత్తగా 'లోక కళ్యాణ రథం' అనే కొత్త ప్రోగామ్‌ని ప్రచార కార్యక్రమంలో ఏర్పాటు చేశాము. ఈ 'లోక కళ్యాణ రథం' మొట్టమొదటగా ఈస్ట్ గోదావరిలో 16.4.2010న ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. ఈ 'లోక కళ్యాణ రథం' లో ఈ ఐడాల్స్‌ని మూవ్‌మెంట్ చేసి అక్కడ చక్కని కార్యక్రమాన్ని చేయడానికి అవకాశం కలుగుతుందని మనవి చేస్తున్నాను. దీన్ని ఒక గ్రామం నుండి మరో గ్రామానికి తీసుకువెళ్లి మొత్తం రాష్ట్రం అంతా ఈ కార్యక్రమాలు చేయాలని అనుకొంటున్నాం. తరువాత 'గోవింద కళ్యాణం' అని కొత్తగా పెట్టాము. ఈ గోవింద కళ్యాణంకి సంబంధించినంత వరకు, ఏప్రియల్ 25వ తేదీ 2010న ట్రైబల్ ఏరియాల్లో చేస్తున్నాము. Most of the tribal area villages లో ఈ గోవింద కళ్యాణం అనే దాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉందని, చేస్తున్నామని తెలియజేస్తున్నాను. అలాగే, శ్రీవారి కళ్యాణం విషయాలు చెప్పారు. ఇది కూడా ఎవరైతే స్పాన్సరింగ్ కమిటి చేస్తున్నారో, ఇదివరకు మనం చేశాము. అది it should be recommended by the District Collector or Endowments Department చేస్తే గానీ శ్రీవారి కళ్యాణాలని చేయడానికి వీల్లేదన్న మాట మనవి చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం ఈ విధంగా ధర్మ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని మనవి చేస్తున్నాను.

రమణ కుమార్ గారి విషయం ప్రస్తావించారు. ఇది ప్యూర్‌లీ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన వ్యవహారం. ఈ అపాయింట్‌మెంట్స్ we are no way concerned. Just listen to me, it is not the appointment made by the TTD, but it is appointment made by the Home Department. ధర్మ ప్రచార కార్యక్రమాల గురించి కూడా చెప్పడం జరిగింది.

''మహాద్వార దర్శనాల'' విషయం గురించి సభ్యులు మెన్షన్ చేశారు. మహాద్వార దర్శనం విషయంలో as per the guidelines and instructions issued by the Government from time to time,

ie.,ROC.Endowments, dt. 27.3.1991 and ROC. dt. 20.5.1991 only 20 categories of persons are permitted through Mahadwara for darshanam of Venkateshwara Swamy. The list of high dignitaries waiting for darshan through Mahamandapam is furnished below.

President of India, Vice President of India, Prime Minister of India, Governor of Andhra Pradesh, Former President, Former Vice President, Deputy Prime Minister of India, Chief Justice of India, Speaker of Lok Sabha, Chief Minister of Andhra Pradesh, Ministers of Union, Dy.Chairman Planning Commission, Chief Ministers of other States, Governor's of other States, Judges Supreme Court, Minister in-charge of Endowments and all other Legislators of A.P. Ex-Prime Minister, Speaker and Dy.Speaker of Legislative Assembly and Chairman and Deputy Chairman of Legislative Council. Apart from that, those who are eligible for Mahadwara is Pitadhipatis. పీఠాధిపతులు అంతా కూడా there are about 16 Pitadhipatis who are entitled to go through Mahadwara అని మీకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా మల్చెట్ వస్త్రాలు ఎవరికో ఇచ్చారు, స్వర్ణమయ దేవాలయంకి ఇచ్చారన్న మాట మనవి చేస్తున్నాను. అవి పీఠాధిపతుల క్రింద వస్తాయి. దాని విషయంలో there is no such irregularity అనే మాట మీకు మనవి చేస్తున్నాను.

కన్నబాబు గారు కూడా మహాద్వారానికి సంబంధించిన విషయాలు ప్రస్తావించారు. ద్రోణంరాజు శ్రీనివాస్ గారు కూడా మాట్లాడారు. పి.వి.నర్సింహారావు గారు దేవాదాయ శాఖ మంత్రిగా చేశారు.1966లో చట్టం వచ్చింది. తరువాత 1986లో అమెండ్‌మెంట్ వచ్చింది. తరువాత 2007వ సంవత్సరంలో certain amendments were brought by the Government దాని మీద రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా, ధూప, దీప, నైవేద్యాలకు సంబంధించినంత వరకు 2006లో జి.ఓ.ఇష్యూ చేశారు. ఈ జీ.ఓ. ప్రకారం ప్రతి దేవాలయానికి ఎక్కడైతే ప్రాపర్టీస్ లేవో, అక్కడ ఒక కమిటి ఉంటుంది. రూ.2500లు ఈ ధూప, దీప, నైవేద్యాల నిమిత్తం దేవాలయాలకు ఇవ్వడానికి అవకాశం ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి గోవిందా... గోవిందా... అంటూ నినాదాలు చేశారు.)

MR.SPEAKER : Please finish your answer.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అందువల్ల... సభ్యులడిగిన విషయాలకు నేను క్షుణ్ణంగా సమాధానాన్ని తెలియజేస్తున్నాను. వినే ఓపిక లేకపోతే ఎట్లా ? కామన్ గుడ్ ఫండ్ (సి.జి.ఎఫ్) విషయం గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ కామన్ గుడ్ ఫండ్ విషయంలో చాలా తక్కువ ఆదాయం ఉంది.

ఉ.11.00

రూ.50 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాల నుంచి కామన్ గుడ్ ఫండ్ 5 శాతం వసూలు చేస్తున్నారు. దీనిలో 2 శాతం ధూపదీప నైవేద్యాల కోసం, 3 శాతం దేవాలయాల రిపేర్సు కోసం. నేను వచ్చేక ఒకే దేవాలయానికిచ్చారు. ఎందువల్లనంటే అక్కడ డబ్బు లేదు. We have taken up a collection drive also to collect some amounts also. We will start giving this CGF grant amount from next April onwards. We have taken up some works but I cannot take up all the works. I want to limit the amount also so that preference can be given to all the people of the M.L.As. That is the position of the CGF I hope I have covered all the points that have raised. If

there is anything left, please bring it to my notice and I want the cooperation of all sections of the people. ఇది పవిత్రత కలిగి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దేవాలయం. ఆ పవిత్రతను కాపాడటానికి మీరు సూచనలివ్వండి. చేస్తే వాటిని అమలు చేస్తాము. ఏదో ప్రతిపక్షం వారిచ్చారని విస్మరించేది లేదు. We will take every aspect, every suggestion and every opinion of everybody. We will take it for consideration and we will set it right If something goes wrong, we will set it right అనే మాట సభ దృష్టికి మీ ద్వారా తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆల్‌రెడీ అడిగిన వాటికి అన్నిటికీ చెప్పారు. అడిగిన వాటిని don't repeat them.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : సార్, ఇది చాలా ఇంపార్టెంట్. ప్రపంచంలోనే వాటికన్ సిటీ తర్వాత ఎక్కువ మంది భక్తులు వచ్చేది గాని, ఎక్కువ ఆదాయం వచ్చేది గాని ఈ దేవాలయం. దాదాపు 90 కోట్ల మంది హిందువులకు సంబంధించిన అంశం. దీని పవిత్రతను కాపాడాలన్నది ఎవరి లక్ష్యమైనా కూడా. టిటిడి బోర్డు ఛైర్మన్‌గా, మెంబర్సుగా ఎవరిని నియమించాలి? హిందూ ధర్మం మీద, హిందూ సిద్ధాంతాల మీద, కట్టుబాట్లు ఉన్నవారిని నియమించాలా లేక నాస్తికుల్ని నియమించాలా? " పర్మిషనిస్తే ఆ దేవుడిని చెప్పుతో కొడతాను, రాయి అది" అన్న వాడిని టిటిడి బోర్డు ఛైర్మన్‌గా నియమిస్తారా? హిందూ సాంప్రదాయం ప్రకారం పెళ్లి కూడా చేసుకోని వాడిని నియమిస్తారా? వోటింగ్‌లో క్రాస్ వోటింగ్ చేసినందుకు ఆయనను, కనీసం నైతిక బాధ్యత కూడా లేని వ్యక్తిని, పార్టీ మార్చిన వ్యక్తిని ఛైర్మన్‌గా నియమిస్తారా?

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

అవునమ్మా, అది దేవస్థానం. రాజకీయం కాదు. డైరెక్టర్లుగా అటువంటి నాస్తికుల్ని నియమిస్తారా? మంత్రి గారిప్పుడే చెప్పారు. రమణ కుమార్ గారు హోం డిపార్టుమెంటు నియమించిన వారు, ఆయన రిపోర్టు మాకు సంబంధం లేదు అని అన్నారు.

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంటు నియమించింది అని చెప్పారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : దేవస్థానంలో ఆయన చీఫ్ విజిలెన్సు ఆఫీసరుగా నియమించబడిన వ్యక్తి. ఆయన అక్కడకు డెప్యుటేషను మీద పోయాడు. దేవస్థానం ఎంప్లాయే. ఆయన పని చేసిన 2 సంవత్సరాలూ దేవస్థానం ఎంప్లాయి గానే ఆయనను ట్రీట్ చేస్తారు. హోం డిపార్టుమెంటుకేం సంబంధం ఉండదు. ఇ.వో. కిందనే, బోర్డు ఛైర్మన్ కిందనే పని చేస్తాడు. దాదాపు రూ.50 వేల, 60 వేల కోట్ల రూపాయల విలువైన వజ్రాలు, వైఢూర్యాల గురించి రిపోర్టు ఇస్తే ఆ రిపోర్టు గవర్నమెంటుకు ఇస్తామని చెప్పడం మంచి పద్ధతి కాదు.

MR.SPEAKER::- You did not follow what he said. Appointment is done by the government but not by the T.T.D.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : రమణ కుమార్ రిపోర్టును మేము అడిగేము. జగన్నాధరావు గారు రిటైర్డ్ జడ్జి. కమిషనరుగా వేశారు. అ రిపోర్టును మేము బయట పెట్టమని అన్నాం. దానిని ఎందుకు దాచిపెట్టుకున్నారని అడిగేము. దానిని టచ్ చేయలేదు. ప్రతి 6 మాసాలకు హుండీలో వేసిన బంగారం అంతా బొంబాయిలోని మింట్‌కి పోతుంది. అక్కడ శుద్ధి చేస్తారు. శుద్ధి చేస్తే, గత నాలుగైదేళ్లలో ఎంత తరుగొచ్చింది?

వస్తే మేగ్జిమం 15 నుంచి 20 శాతం తరుగొస్తుంది. కాని 30 నుంచి 40 శాతం తరుగు చూపించారు. వేల టన్నులు. టన్నుల కొద్దీ బంగారాన్ని శుద్ధి చేశారు. ఇన్ని టన్నుల మీద 10 నుంచి 40 శాతం అంటే ఎన్ని టన్నుల బంగారం దుర్వినియోగం అయిందో చూడండి. దీని మీద ఆడిట్ ఉందా? లెక్కలున్నాయా? ఇంతకు ముందు ఎంత తరుగు వచ్చింది?

అలాగే రెండవది, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు. దీనికి రూ.20 కోట్లు బడ్జెట్. దీనికి ఆడిట్టూ లేదు, ఎకౌంటింగూ ఏమీ లేదు. దీనికి రూ.200 కోట్లకు పెంచేశారు. దీని కిందనే కళ్యాణమస్తు గాని, దళిత గోవిందం గాని, మత్స్య గోవిందం గాని, వ్రతాలు, హిందూ ధర్మ ప్రచారం అన్నీ ఉన్నాయి. ఇప్పుడే మంత్రి గారు చెప్పారు, ఈ కళ్యాణోత్సవాలన్నీ వాళ్ల డబ్బులతో చేస్తున్నామని. అక్కడ డబ్బులు కలెక్టు చేస్తున్నారు, హుండీలు పెడుతు న్నారు. భక్తులు వెంకటేశ్వర స్వామి కిచ్చామని అనుకుంటున్నారు. కాని కోట్లు కోట్లు వసూలు చేస్తున్నారు. అదంతా ఏమయింది?

అదే విధంగా కడప నుంచి 3 దేవాలయాలను తీసుకున్నారు. దండి ఆంజనేయస్వామి, దేవుని కడప, మరొకటి. అక్కడ దాదాపు 450 మందిని టిటిడి ఎంప్లాయీస్‌గా తీసుకున్నారు. మామూలుగా అయితే షరా ఫ్‌గా తీసుకోవాలి. వాళ్లను సూపరింటెండెంట్సుగా, ఇంకా వేరేగా తీసుకున్నారు. 40 మంది కడప వాళ్లకు తిరు మలలో షాపు ఇచ్చారు వాళ్ల నుంచి రూ.20 లక్షల దాకా తీసుకుని. యువనాయకుని గన్‌మెన్ 6 మందికి ఆ షాపు ఇచ్చారు. ప్లాస్మా టీవీలు రూ.33 లక్షల కొకటి చొప్పున కొన్నారు. ఈ ప్రపంచంలో రూ.33 లక్షలకు ఎక్క డైనా టీవీ కొంటారా సార్? నామినేషన్ కిచ్చారు. 60 టీవీలు కొంటామన్నారు. దాదాపు రూ.10 కోట్లు పెట్టి 30 ప్లాస్మా టీవీలు కొన్నారు. ఇంకా 30 టీవీలు కొనలేదు. ముందే 60 టీవీలకు వాళ్లు కమిషన్ ఇచ్చేసి, ఇప్పుడు ఆ మనిషి తిరుపతి చుట్టూ తిరుగుతున్నాడు. నేను 60 టీవీలకు పాలక మండలికి డబ్బు ఇచ్చాను, 30 టీవీలే తీసుకున్నారు, నా చేతికి 30 టీవీలది పోయిందని ఆతడు ఏడుస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్ : ముద్దు కృష్ణమనాయుడు గారూ, ఇప్పటికే గంటా అయిదు నిముషాలు అయింది. ఇంపార్టెంటు కాబట్టే పోస్టుపోన్ చేసి ఈ రోజు తీసుకున్నాం.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: సార్. మనిద్దరం చిత్తూరు జిల్లావాళ్లమే. దేవుని యొక్క పవిత్ర తను కాపాడతామని చెపుతున్నాం కాబట్టి, టిటిడిలో అక్రమాలు, అన్యాయాలు అరికట్టి సక్రమంగా అమలు చేయమని టిటిడి బోర్డును పెట్టారు. హిందూ ధర్మాన్ని ప్రచారం చేయమని. రోజా బోర్డు మెంబర్సుకి టిక్కెట్లు ఎందుకండీ? బోర్డు మెంబర్సుకి కళ్యాణం టికెట్లు 10, ఛైర్మన్‌కి 20. అలాగే సుప్రభాతం టికెట్లు కూడా పెట్టు కుని, అమ్ముకుంటున్నారు. బోగస్ కార్యక్రమాలు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికి 1 గంటా 10 నిమిషాలైంది. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : సార్, కేంద్ర పర్యావరణ శాఖ వారు కొండ మీద వేడి ఎక్కువ అవు తోంది, చెట్లు నరికేస్తున్నారు, గెస్టు హౌసులు కట్టవద్దు అని చెబితే, కాంగ్రెసు ప్రభుత్వం వచ్చేక 60 గెస్టు హౌసుల కిచ్చారండి. కోటీశ్వరులకి 60 గెస్టుహౌసులిచ్చి అదంతా కాంక్రీట్ జంగిల్‌గా మార్చేశారు. పవిత్రమైన స్థలాన్ని గెస్టు హౌసుల కిస్తున్నారు. వాళ్లు 100 రోజులు 150 రోజులు ఉండి, డబ్బు కి అమ్ముకుంటున్నారు. బోర్డు

మెంబర్సుకు ఎలాట్ చేసుకుని రూ.5 కోట్లు, 10 కోట్లు తీసుకుని, ఒక్కొక్క స్థలాన్ని కోటీశ్వరులకు అమ్ము కుంటున్నారు. వ్యాపారం అయిపోయింది. గెస్టుహౌసులు, కాటేజిలు అమ్ముకుంటున్నారు. హిందూధర్మ ప్రచారం పేరుతో కోట్లకు కోట్లు దిగమింగుతున్నారు.

వెంకటరెడ్డి గారు సమాధానం అలా ఎందుకు చెప్పేరనడం లేదు. మామూలుగా దేవస్థానం వాళ్లు చీఫ్ మినిస్టరును తప్ప ఇంకెవరినీ లెక్కబెట్టరు. నాకు తెలుసు. మంత్రులంటే లెక్కే లేదు. అదీ అక్కడ పరిస్థితి. వాళ్లు చెప్పింది మినిస్టరు గారు చిలకపలుకులు పలుకుతారు తప్ప ఏం చెయ్యరక్కడ. అసలు ఏదీ చూపించరాయనకి లోపలకు తీసుకుపోయినపుడు. భగవంతుడు ఎంత పవర్‌ఫుల్ అనేది, ఇదేమీ ఫస్టు టైం కాదు. 350 డాలర్లు పోయాయంటే ప్రభుత్వం రెక్‌లెస్‌గా సమాధానం చెప్పారు. అదే చంద్రబాబు గారు మాట్లా డితే ఇష్టం వచ్చినట్లు ఆయన్ని దూషించారు. కూర్చోవయ్యా, పోతేపోయింది. ఎవరో ప్రైమ్ మినిస్టర్‌కి ఇవ్వాల్సి వుంటుంది. విజిట్ చేశారు అన్నారు. భగవంతుడు ఎటువంటివాడో, ఎవరూ కూడా పొరబాటు చెప్పకూడదు. ప్రభుత్వం ఉన్నది కరెక్టు చేయడం కోసం. దేవుడి సొమ్ముని కాపాడటం కోసం. సార్, తమిళనాడు నుంచి నడ కతో వస్తారు సార్, కాళ్లు అరిగిపోయేట్టుగా. 500 – 600 కిలోమీటర్లు. ముక్కుపుల్ల, తాళిబొట్టు కూడా తీసి, వేస్తారు సార్, బీదవాళ్లు. అటువంటి సొమ్ముని కోటీశ్వరులకిస్తున్నారంటే, దోచుకుంటున్నారు. ఏ విధంగా చేస్తు న్నారంటే, ఇంతకంటే అన్యాయం ఉండదు. దోపిడీ ఉండదు.

ఉ.11.10

MR. SPEAKER: You cannot go on like this, it is not a short discussion. Please conclude.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: ఇంత జరుగుతుంటే సెక్యూరిటి ఆఫీసర్‌గా ఎమ్.కె.సింగ్‌ను వేశారు. ఆయన మీద అభియోగాలు నమోదై హైకోర్ట్‌దాకా నడిచింది. ఆ వివరాలన్నీ మా కేశవ్‌గారు చెప్పారు. అటువంటివారిని వేయవచ్చా? హిందూ ధర్మంమీద మీకు నమ్మకం ఉందా? మీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు, హోండిపార్ట్‌మెంట్ అన్నారు. ఐ.పి.ఎస్.ల పోస్టింగ్‌లన్నీ ముఖ్యమంత్రిగారు చూస్తుంటారు. ఒక అభియోగం వచ్చిన వ్యక్తిని పవిత్రమైన ఆలయంలో, లక్షలాదిమంది భక్తులు వచ్చేదగ్గర వేయవచ్చా?

తిరుమలకు ఎంతోమంది వస్తుంటారు. అక్కడ గతంలో పనిచేసిన జె.ఇ.ఓ.లు ఆడవారిని పట్టి నెట్టారని కంప్లైంట్స్ వచ్చాయి. గర్భగుడిలో తొందరగా సొమ్మని నెడుతూ ఉంటారు. అందమైనవారు వస్తే వారిని గట్టిగా నెట్టేది. దేవస్థానంలో ఈవిధంగా చేయవచ్చా? దేవుడిముందు ఇవన్నీ జరుగుతున్నాయి. ఒక ఛైర్మన్ అయితే ఆయనకు కావలసిన ఆమెను తీసుకెళ్లి దేవుడిముందు ఒక గంట కూర్చున్నాడు. అది ఎంత అపవిత్రం? అవన్నీ చేయవచ్చా? పేపర్లన్నీ ఘోషించాయి. ఇన్ని జరుగుతున్నా ఈ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. అక్కడ జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు; భక్తులుపడే బాధలు అన్నీ ఇన్నీ కావు. మామూలు భక్తులు వేలాదిమంది టికెట్లు దొరకక, దర్శనం దొరకక తిరిగిపోతున్నారు.

కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతోంది. పర్చేజెస్‌లో, కాంట్రాక్ట్‌లలో అవినీతి ఉన్నది. జలయజ్ఞంలో మొదలుపెట్టిన మొబిలైజేషన్ అడ్వాన్సెస్ అక్కడ కూడా మొదలుపెట్టారు. ఇక్కడ గురువుచేస్తే

అక్కడ శిష్యుడు చేశాడు. మొబిలైజేషన్ అడ్వాన్సెస్ రూపంలో కోట్లు కోట్లు తినేశారు. సక్రమంగా చేయండి.

మా డిమాండ్ ఏమంటే అంతా బాగా జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. హౌస్ కమిటి వేయండి, అందరం పోదాము, హౌస్ కమిటీకి కూడా మీరే ఛైర్మన్‌గా ఉండండి. మీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలవారిని కమిటిలో పెట్టండి. ఒక హౌస్ కమిటి వేసి అక్కడ ఏమి జరుగుతుందో చూద్దాము. మేము చెప్పేవన్నీ మీకు చూపిస్తాము. అక్కడ జరిగే అన్యాయాలు, అక్రమాలు మీ కళ్లకు చూపిస్తాము. అప్పుడైనా అవన్నీ మీరు అరికడతారా? మీరే నిర్ధారణ చేయండి. స్పీకర్‌గారు ఆ జిల్లావాసులే కాబట్టి స్పీకర్‌గారికే రిపోర్ట్ సబ్‌మిట్ చేద్దాము. ప్రభుత్వం దానిపై ఎటువంటి చర్య తీసుకుంటుందో మనం పరిశీలిద్దాము. హౌస్ కమిటి వేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు వెంకటరెడ్డిగారు he is a good advocate, but arguing a bad case. వారు అంటారు, అయ్యా, మహాద్వారంగుండా వచ్చిన మాట వాస్తవమే, ఫలానావారే రావాలని చెబుతారు. టికెట్స్ అమ్మిన మాట వాస్తవమే, రూ.1100 కోట్లవి రూ.600 కోట్లకు మార్చేసిన మాట వాస్తవమేనని చెబుతారు. అయితే అక్కడ మాత్రం పవిత్రత ఉందని అంటారు. ఎందుకు ఉందంటే ధూపదీప నైవేద్యం పెడుతున్నారట. పొగవేసి పవిత్రత కాపాడుతున్నారట. ఇక్కడ ఈవిధంగా తినేసిపోతుంటే పవిత్రతకు ఏమీ కాదట. సభ్యులు కొట్లాడుకునే మాట వాస్తవమట, కొట్టుకున్న మాట వాస్తవమట. మొదట దృష్టికి రాలేదన్నాడు, అద్దాలు పెట్టుకున్న తరువాత దృష్టికి వచ్చిందని చెప్పారు.

ముద్దు కృష్ణమనాయుడుగారు మాట్లాడుతూ చెప్పారు, అక్కడకు మంత్రి వెళ్లినా ఆయన పరిస్థితి అంతే అవుతుందని చెప్పారు. అసలు ప్రభుత్వానికి, దానికి సంబంధమే లేదు. వారొక సపరేట్ ప్రభుత్వం అని అనుకుంటున్నారు. ఎందుకు ఆవిధంగా అనుకుంటున్నారు, ఎందుకు ఆవిధంగా చేస్తున్నారు తెలియదు. మంచి చేస్తుంటే పొగుడుదాము. తప్పు చేస్తుంటే ఆ తప్పు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. అక్కడ జరిగే తప్పులన్నీ మంత్రిగారు ఒప్పుకున్నారు. వారు కొట్లాడుకున్న మాట వాస్తవమే, రోడ్లు వేసిన మాట వాస్తవమే, వెయ్యి కోట్లది ఆరు వందలకోట్లకు మార్చిన మాట వాస్తవమే, ఆల్‌మోస్ట్ అన్నీ వాస్తవమేనని మీరు ఒప్పుకున్నారు. ఏమి చేస్తారో చెప్పాలి.

రమణకుమార్ రిపోర్ట్ పెట్టమని చెప్పాము. దానికి సమాధానం చెప్పలేదు. అదేవిధంగా జగన్నాథరావుగారి రిపోర్ట్ పెట్టమని చెప్పాం. దానికి కూడా సమాధానం లేదు. అయ్యా, వందల కోట్ల రూపాయలు విలువచేసే పింక్ డైమండ్ ఒకటి పగిలిపోయినా దిక్కులేకుండా ఉందని చెప్పాము. నగలు ఎత్తుకెళ్లి తాకట్టు పెట్టారు. పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టుకున్నారు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. వాటిగురించి చెప్పలేదు. ఇదంతా తప్పు కాదంట. ఆయన అక్కడి పవిత్రతను బాగానే కాపాడుతున్నాడంట. ధూపదేప నైవేద్యంవేస్తే శాంతి అయిపోతుందంట.

వెంకటేశ్వరస్వామి ముల్లోకాలకు అధిపతి. ఆయనగురించి మనందరం ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. దాంట్లో రాజకీయాలు లేవు. ప్రతిపక్షంగా మేము రాజకీయం చేయాలని కాదు. ఏరోజు జరిగినా తప్పు తప్పే. కనీసం మీరు మాట్లాడలేకపోయినా మేము మాట్లాడుతున్నాము. You are appointed as advocates for the government. You cannot argue against your case. ఇందులో మేము

తప్పుచేసే ప్రసక్తే లేదు. అయ్యా, పెద్దపెద్ద కోటీశ్వరులను, స్పెషల్ ఫ్లైట్స్‌లో వచ్చినవారికి మాత్రం ఒక రకం, సామాన్య భక్తులకు మాత్రం మరొక రకం.

అంతకుముందు సంవత్సరం వైకుంఠ ఏకాదశ రోజు నేను వెళ్లాను. జె.ఇ.ఓ., ఛైర్మన్ వారి ఇళ్లల్లో రిసెప్షన్, పెళ్లి జరుగుతున్నట్లు అక్కడ నిలబడి వచ్చిన వారందరికీ స్వాగతం పలుకుతూ, పరిగెత్తుతూ, దేవుడి దగ్గర ఉన్నారు. దేవుడికి దణ్ణం పెడుతున్నామో, వీరికి దణ్ణం పెడుతున్నామో అర్థంకాలేదు. అయ్యా, వీరి ప్రాపకం పెంచుకునే కోసమా? వెంకటరెడ్డిగారికి అన్నీ తెలుసు. ఆయనకు కూడా కొంత అనుభవం ఉన్నది. అయితే దానిని ప్రభుత్వం కరెక్ట్ చేయలేకపోతోంది. పుట్టింది అక్కడే, పెరిగింది అక్కడే, అప్పటినుండి దేవున్ని చూస్తున్నాము. ఈరోజు జరిగే అన్యాయాలు ఎప్పుడూ జరగలేదు. దేవుని తరుపున మాట్లాడుతున్నాము. అయ్యా, ఒక విజిలెన్స్ ఆఫీసర్‌ను వేశారు. ఆయన చరిత్ర అందరికీ తెలుసు. In the process of administration, ఎమ్.కె. సింగ్ అనే వ్యక్తిని వేశారు. ఇ.ఓ.గారు చేర్చుకోలేదని లోకల్ పేపర్స్‌లో వచ్చింది. మీరు కూడా చూశారు. ప్రతిదానికి ఇ.ఓ.గారిమీద అభియోగాలు చేయటం జరుగుతోంది. అడ్మినిస్ట్రేషన్ చూసేది ఆయన, ఆయన చేయాలి. Board is advisory in nature. అక్కడే వర్కింగ్ ఇ.ఓ.ల మాదిరిగా, కొండమీదనే ఆఫీసులు ఓపెన్ చేశారు. బోర్డ్ మెంబర్లకు టికెట్లు, వారు అమ్ముకోవటాలు, పి.ఎ.లను పెట్టుకోవటాలు, what is this? తమాషా చేస్తున్నారు. దయచేసి దీనిపైన చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి సిటీ) : అధ్యక్షా, కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు, విశ్వాసాలకు సంబంధించిన విషయం ఇది. భక్తుల మనోభావాలకు, విశ్వాసాలకు సంబంధించిన విషయంపైన సభలో సభ్యులు రాజకీయాలు మాట్లాడటం లేదని చెబుతూ అదే చేశారు. ఇటుప్రక్క కూర్చున్నప్పుడు అటువారిగురించి ఎన్నో సందర్భాలలో వారితో కలసి పత్రికా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు చాలా తీవ్రాతి తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఎటువంటి ఆరోపణలంటే ఇప్పుడు మాట్లాడిన దానికంటే చాలా తీవ్రంగా మాట్లాడారు. అవన్నీ కరెక్టా అని ఈరోజు నేను సభాముఖంగా అడుగుతున్నాను. మేము సభ్యులుగా అయిన తరువాత ప్రతి విషయంలో, ప్రతి రూపాయి విషయంలో బాధ్యతగా ఉన్నాము.

వైకుంఠ ఏకాదశిరోజు 2000 మందికి పాస్‌లు ఇవ్వాలన్నప్పుడు సామాన్య భక్తులకు అగ్ర తాంబూలం ఇవ్వాలని ఇ.ఓ.గారుగాని, సభ్యులమైన మేముగాని వ్యవహరించాము. సామాన్య భక్తులకు 4.30 గంటలకు ప్రవేశం ఇవ్వాలనుకున్నప్పటికీ 3.30 గంటలకే ప్రవేశం కల్పించటం జరిగింది.

చట్టసభ నుండి ముత్యంరెడ్డిగారుగాని, నేనుగాని, ద్రోణంరాజు శ్రీనివాసరావుగారుగాని టి.టి.డి. మెంబర్స్‌గా నియమించబడి సుమారు నాలుగు నెలలు అయినది. ఏరోజైనా చిన్న ఆరోపణనైనా వారిని నిరూపించమనండి, శాసనసభ సభ్యత్వానికే మేము రిజైన్‌చేసి ఈ హౌస్‌నుండి వెళ్లిపోతాము. రాజకీయం కాదని చెబుతూ, ఇక్కడ కూర్చుని అక్కడి సభ్యులమీద తీవ్రమైన ఆరోపణలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నాలిక ఉంది కదా అని ఎటుపడితే అటు మాట్లాడటం సరికాదని సభాముఖంగా నేను తెలియచేస్తున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: అధ్యక్షా,....................(అంతరాయం)

MR. SPEAKER: Narendra garu, please resume your seat. Let the Minister complete his reply. Yes, Minister garu.

శ్రీ గాదె వెంకట రెడ్డిః అధ్యక్షా, వైకుంఠ ఏకాదశికి సంబంధించినంత వరకు I would like to bring to the notice of the House about what exactly happened. One B. Murali who is Correspondent has written. An unprecedented rush of pilgrims, stampedes, dharnas by politicians for VIP passes ..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః అది లాస్ట్ టైమ్‌కు సంబంధించింది సర్. మేము ఆరోజు వెళ్లాము సర్.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ఃఒక్క ఆఫీసర్ కూడా దొరకలేదు సర్. తాళాలు వేసుకుని వెళ్లారు సర్.

SRI GADE VENKATA REDDY: I am reading it. Why do you bother about that? దయచేసి వినండి. Death of pilgrim especially on Vaikuntaekadasi day on the Thirumala Hills on Monday. For food they are forced to wait in serpent queues for more than 24 hours pilgrims staged dharnas, protests against receiving letters by the TTDS for the inconvenience caused. What I said is..

(Interruptions)

MR. SPEAKER: Please listen to the Minister. Please listen to the Minister.

SRI GADE VENKATA REDDY: There is unprecedented rush. There is stampede. There is dharna and there is rush. There was some kind of inconvenience for some of the VIPs.

(Interruptions)

That is the only thing. But not with an intention not to give respect to the VIPs. That also you keep in mind. Unprecedented rush is there. The TTD has to necessarily look after the pilgrims as well as the VIPs. VVIPs were also there. So, you cannot blame the TTD Board for the simple reason that they could not provide passes as we expected. రెండవది ఏమిటంటే కోటీశ్వరులకు ఎవరికి భూములు ఇచ్చారో వారు మేడలు, మిద్దెలు కట్టుకుంటున్నారని అన్నారు. చెబుతాను వినండయ్యా. Probably, there were instances before three years. For the last three years onwards ..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః ఆ రోజు మేము వెళ్లాము సర్.

(ఈ దశలో టిడిపి సభ్యులు హౌస్ కమిటీ వేయండి అని అడిగారు)

శ్రీ గాదె వెంకట రెడ్డిఃచెబుతాను వినండయ్యా. ఎవరికీ ఈ బిల్డింగ్స్ కట్టడానికి, బంగళాలు కట్టడానికి స్థలాలు ఇవ్వలేదనే మాట సత్యం . If any incident is there you bring to my notice that they have given permission for some construction for big VVIPs and definitely we will see that

some action will be taken against them also అనే విషయం కూడా తెలియచేస్తాను. ముద్దు కృష్ణమ నాయుడు గారు చాలా బాగా ప్రజెంటేషన్ చేశారు. ఆయనకు ఆ శక్తి సామర్థ్యాలున్నాయి. వారు మాట్లాడిన మాటలు వారికే చెప్పాలనే అభిప్రాయం నాకు ఏమి లేదు. పార్టీ అనండి, ఇంకోటి అనండి, ఇంకోటి అనండి. I do not want to blame him also. I do not want to give discredit to him also. But, he brought to the notice of the Government regarding atrocities committed against pilgrims by the TTD Board అనే విషయం చాలా ఆవేశంగా మాట్లాడారు. ఆయన ఆక్రోశమంతా టిటిడి బోర్డు మీద, టిటిడి ఛైర్మన్ మీద ఆక్రోశమంతా వెళ్లబుచ్చారు. సంతోషము.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అడ్మినిస్ట్రేషన్ మీద సర్.

SRI GADE VENKATA REDDY: The administration is very, very perfect. I can vouchsafe for that. The administration of the TTD is very perfect. Especially I am telling you. Well experienced persons are there. I do not think that in their knowledge with an intention they committed any blunder regarding the administration. But, the point is one thing..

(ఈ దశలో టిడిపి సభ్యులు గోవింద గోవింద అని అరిచారు. )

We got very efficient officers in so far as the TTD is concerned. I am requesting all the Members. I may not know so many things. But, I would like to emphasize and appeal to all the Members that if you bring any irregularity to my notice I will definitely take action. ఇంకోటి గవర్నమెంట్‌కు పవర్ లేదని అంటున్నారు. చాలా పొరపాటు. The Government has got ample powers in so far as TTD is concerned, which is inserted in the Act, itself. When the provision is there in the Act naturally the Government will have power to – what do you call – supervise or rectify. Directions can be given by the Government. There is no doubt about that అని కూడా మనవి చేస్తున్నాను.

(Interruptions)

Let me complete. If you want any answer from me I am prepared to give answer. Another thing which has been said by Muddukrishnama Naidu is House Committee. ఇంకోటి ముద్దు కృష్ణమనాయుడుగారు హౌస్ కమిటీ కావాలని అన్నారు. నేను అంటున్నాను. There is no necessity for House Committee at this stage. If any irregularity is there, keeping that in view only, I appeal to the Members of this august House to give me proposals and I get them enquired and I shall intimate the action taken on that to every Member. That is the only thing I can say. This is the attitude of the Government. There is no necessity for House Committee. This is the only point for consideration. శ్రీనివాస్‌గారు మాట్లాడారు. గోపాలకృష్ణగారు కూడా అన్ని విషయాలు చెప్పారు. I have already answered all the questions in so far as they are concerned to me. అతనికి సంబంధించిన విషయాలు ఇంతకుముందు మాట్లాడడం జరిగింది. పవిత్రత పోయింది, పరిపాలన సక్రమంగా లేదు, అవకతవకలు జరిగాయి, దుర్మార్గం జరిగిందని అంటున్నారు. ఎందుకంటే మీరు అపోజిషన్‌లో ఉన్నప్పుడు అలా చెప్పక తప్పదు. Whatever it might be I will come up. అందువల్ల మనవి చేస్తున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అపోజిషన్‌లో ఉంటే ఇలా అనకతప్పదు, గవర్నమెంట్‌లో ఉంటే బలపరచక తప్పదా?

శ్రీ గాదె వెంకట రెడ్డిః మీరు కాగితాలు ఇవ్వండి. పిటిషన్సు ఇవ్వండి. ఎలిగేషన్సు ఎంక్వైరీ చేస్తాను. ఎలిగేషన్సు మీద ఎంక్వైరీ చేస్తానని అనడం ద్వారా నేను తప్పుకుంటానని అనడం లేదు. రమణామూర్తి కమిటీ విషయంలో డాలర్స్ విషయంలో అడిగారు. ఈ విషయంలో the State Government has already ordered for enquiry. జస్టిస్ రంగనాథ్‌మిశ్రాగారి రిపోర్ట్ ఇప్పుడే వచ్చింది. ఫస్ట్ రిపోర్ట్. ప్రిలిమినరీ రిపోర్ట్ సబ్‌మిట్ చేశారు. We are examining it and we are placing the report in a very short time before the House. I would like to inform the House that these are the basic points made by the Hon'ble Members and all the queries made by the Hon'ble Members. I hope that I have satisfied everybody. I have given answer to everybody on every question and on every aspect in so far as the TTD is concerned.

(Interruptions)

As far as Vigilance Officer is concerned I have already said very clearly that it is the Home Department. The Government appointed so and so as the Officer. K.B.Singh.

(Interruptions)

Please wait. It is not the purview of the TTD to appoint. It is the purview of the Government. If there are allegations against him the Government has got every right to enquire into the allegations so far made and the Government take appropriate and necessary action.

(Interruptions)

I said very clearly. It is not in the purview of the TTD but it is in the purview of the Government and the Government will take every action. This is already discussed on the Floor of the House.

(Interruptions)

One thing. In so far as the Act is concerned and the rules are concerned the Government need not take the consent of the TTD regarding posting of Officers. The Government has got ample and independent power regarding appointment of EO and JEOs.

(Interruptions)

I said no. They are in no way concerned. The Government will do the needful. We will do it. As far as TTD is concerned you are not supposed to do…

(Interruptions)

MR. SPEAKER: I think we had enough discussion for 1½ hours. We had enough discussion. No clarifications. You have asked for House Committee and they have rejected your demand for House Committee. If you want to protest I will give opportunity. Lest, we will go to the next question.

ఉ 11.30

డా. జె. గీత ః అధ్యక్షా, మంత్రి గారు ఎంతో ఓపికతో, సహనంతో మీరు ఎన్ని ప్రశ్నలు సంధించినా అన్ని ప్రశ్నలకు జవాబులు చెబుతున్నారు. మీరు కూడా వారికి పర్మిషన్ ఇచ్చారు. ఇది డిబేటుగా కన్వర్ట్ అయిపో తుంది సార్. It is becoming a debate. పర్సనల్ ఎలిగేషన్స్ కూడా వస్తున్నాయి. As per the rules regarding allegations are not allowed. Sir, please refer to Page 122 of the Rules. It says that no allegation of defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned. ఇక్కడ ఛైర్మన్స్ మీద అభియోగాలు జరుగుతున్నాయి. నాస్తి కూడా అన్నారు. మరి అలాంటివి ఇంకా ఒకసారి ఇంకేమో ఎలిగేషన్స్ చేశారు.

MR. SPEAKER: We will leave it there.

Dr. J. GITA : This is enough. I think we cannot go into any more information. Please come in different form. మినిస్టరు గారు చాలా ఎక్స్‌క్లూజివ్‌గా ఆన్సర్ చేశారు.

(Interruptions)

MR. SPEAKER : No. We had enough discussion for 1 ½ hour. You have asked for House Committee and they have rejected. The question is closed. If you want to protest I will give opportunity.

(Interruptions)

ఇంక క్వొశ్చన్ ఇక లేదండి. We will leave it here. I think we had enough discussion. We will leave it here. We will leave it here. We will go to the next question.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః సర్, ఇది చాలా పవిత్రమైన స్థలం. ప్రపంచ విఖ్యాత పుణ్యక్షేత్రం.

MR. SPEAKER : Are you on protest?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః సర్, ప్రపంచవ్యాప్తంగా వస్తూ వుంటారు. దీని యొక్క పవిత్ర తను కాపాడాలనే ఉద్దేశ్యంతో మేము మంత్రి గారికి ఏమి చెప్పాము? అక్కడ అన్యాయాలు, అక్రమాలు జరుగు తున్నాయి. మేము స్పెసిఫిక్‌గా చెప్పాము. మీరు ఒక హౌస్ కమిటీ వేయండి. మీరంతా కూడా చూడండి, దానిని రెక్టిఫై చెయ్యండి.

MR. SPEAKER : They have rejected your proposal for House Committee very clearly. The Minister has said that it is not necessary. If you want to protest you protest. Otherwise, we will go to the next question.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః పిసిసి ప్రెసిడెంట్ శ్రీ డి.యస్. శ్రీనివాస్ గారు వంద మందిని తీసుకువెళ్లారు. అది వాస్తవమా, కాదా? ఆ విధంగా పోవచ్చా? అదే విధంగా మేల్చాట్ వస్త్రం సార్. మఠాధిప తులు వస్తే ఆ టెంపుల్ దగ్గరకు తీసుకుపోయారు. నిరశన చెబుతున్నాను సార్. తమిళ నాడుకు పోయి ఆ యొక్క బంగారు ఆభరణం స్వామి వారిది తీసుకొనిపోయి.........

( అంతరాయం )

MR. SPEAKER : He is on protest. Please resume your seat.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అదే విధంగా సోనియా గాంధీ గారు ఎయిర్‌పోర్ట్‌కు వెళితే తీసుకొనిపోయి ఇస్తున్నారు. ఈ విధంగా సాంప్రదాయాన్ని ఉల్లంఘిస్తున్నారు. దేవుడిని తీసుకొని వెళ్లి పుట్టపర్తిలో కళ్యాణోత్సవాలు చేస్తున్నారు. అక్కడ ఒక దేవుడు అంటారు. దేవుడిని తీసుకొనిపోయి స్వర్ణ దేవాలయాలలో పెట్టడం వాళ్ల స్వార్థం కోసం, ప్రాబల్యం కోసం ఈవిధంగా చేస్తున్నారు. ఈ పక్క నుండి ఆ పక్కకు మారావని సూర్యప్రకాష్ గారు చెప్పారు. ఇదే కౌన్సిల్‌లో 1979 అక్టోబరులో ..........

MR. SPEAKER : We will leave it here. We will leave it here. We will leave it here Muddukrishnama Naidu garu.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ఆ రోజున మంత్రిగారు చాలా బ్రహ్మాండముగా పొగిడారు. ఆ ఆనవాయితీని నేర్చుకోండి సూర్యప్రకాష్ గారు. ఇన్ని మేము చెప్పినా కూడా ఈ ప్రభుత్వం ఈ దేవస్థానములలో జరిగే అక్రమాలను, అన్యాయాలను అరికట్టాలనే ఉద్దేశం కూడా లేదు. ఏడు కొండలను రెండు కొండలు చేశారు. క్రైస్తవ మత ప్రచారం జరుగుతుంది, దాని గురించి పట్టించుకోవడం లేదు. అన్యమత ప్రచారం జరగకూడదు అని చెప్పినా కూడా అటువంటివి ఏమీ జరగకుండా కోటీశ్వరులకు, స్పెషల్ ఫ్లైట్ వేసుకొని వచ్చే వాళ్లకు గంటల తరబడిఅక్కడ దర్శనం చేయించి వాళ్ల దగ్గర కోట్ల రూపాయలు లాక్కుంటూ, వాళ్ల దగ్గర కోట్లు, కోట్లు ఆదాయం పొందుతూ దేవుడి యొక్క పవిత్రతను పూర్తిగా తీసేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంత అపవిత్రంగా ఎప్పుడూ కూడా లేదు. దానికి నిరశనగా మా పార్టీ తరపున ప్రొటెస్ట్ చేసి కూర్చుంటున్నాము.

శ్రీ కురసాల కన్నబాబు : అధ్యక్షా, ఈ సామాన్య భక్తుల గురించి గానీ, వారి సౌకర్యాల గురించి గానీ వారి మనోభావాల గురించి గానీ ప్రభుత్వం పెద్ద సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపించడం లేదు. ఎన్ని సార్లు చెప్పినా రాజకీయంగా మాట్లాడి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. దేవుడి దగ్గర రాజకీయాలు చేస్తే అదంత సబబు కాదు.

MR. SPEAKER : You are on a protest Kanna Babu garu.

శ్రీ కురసాల కన్నబాబు : నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను అధ్యక్షా. ఏదైనా ఒక పింక్ డైమండ్‌ని నాణేలతో కొడితే పగిలిపోయిందని చెప్పి తప్పించుకొనే పరిస్థితిలో వుంటే దేవుడిని గానీ, దేవస్థానాన్ని గానీ ఇంక ఎవరు కాపాడతారు? ఆ వైఖరే అవలంబిస్తే ఇక్కడ చివరకు నిబద్ధత గల అధికారులను కూడా గవర్నమెంటు వెయ్యడం లేదు. విజిలెన్స్ అధికారిని ఆరోపణలు వున్న అధికారిని వేశారని చెబుతున్నా దానిని వెనక్కు తీసుకొనడానికి కూడా ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయకుండా ప్రభుత్వం ఏదో రూపంలో తప్పించుకొనే ప్రయత్నం చేస్తుంది. ఈ అధికారులను నియమించడంలో గాని, లేక భక్తుల సౌకర్యాలు ఇతర విషయాలు గానీ, ధర్మ ప్రచారం చేయడంలో గానీ బాధ్యతాయుతంగా ప్రభుత్వం వ్యవహరించడం లేదని చెప్పి మా పార్టీ తరపున మేము భావిస్తున్నాము. ఇప్పటికైనా సరే టిటిడి తరపున వస్తున్న ఆరోపణలను ఎప్పటికప్పుడు సరిచేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. దీనిపైన కప్పదాటుగా వ్యవహరించే అవకాశం లేదు. ఇన్ని ఆరోపణలు వస్తు

న్నందుకు శాసన సభా సంఘాన్ని వేయమని ప్రతిపక్షాలు కోరడమనేది చాలా సబబుగా కనిపిస్తుంది, దయచేసి దానికి అంగీకరించమని కోరుతున్నాను.

MR. SPEAKER : They have rejected it.

శ్రీ కురసాల కన్నబాబు : రిజెక్ట్ చేశారు కాబట్టే తరువాత ఈ విషయాన్ని పెద్ద సీరియస్‌గా తీసుకో కుండా ఏదో నవ్వులాటగా భావించినట్లుగా ఒక పక్కన జరిగాయని ఒప్పుకుంటూనే లేదని బుకాయిస్తుంది ప్రభుత్వం. అదే విధంగా సమాధానం చెబుతుంది. మరొక వైపున గోవిందా, గోవిందా అని అవహేళన చేసే ట్లుగా ఇదేదో ప్రభుత్వ వ్యవహారం, అధికార పక్ష వ్యవహారం అన్నట్లుగా తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్షం కూడా వ్యవహరించడం బాగా లేదు. ఈ ప్రభుత్వ వైఖరికి టిటిడి పైన గానీ, వెంకటేశ్వర స్వామి వ్యవహారంలో గానీ ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపించకుండా పూర్తిగా తప్పించుకొనే ధోరణిలో మాట్లాడడాన్ని మా పార్టీ తరఫున తీవ్ర నిరశన వ్యక్తం చేస్తున్నాము.

## ముస్లిం సామూహిక వివాహ కార్యక్రమం అమలు

ప్రశ్న నెం.165(1604)

సర్వశ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు ఈస్ట్) , మల్లాది విష్ణు(విజయవాడ సెంట్రల్) – గౌరవనీయు లైన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, ప్రాథమిక విద్య, ఎస్ఎస్ఏ, గ్రంథాలయాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ప్రభుత్వం నిర్వహించాలని ప్రతిపాదించిన ముస్లిం సామూహిక వివాహాల కార్యక్రమం వివరాలు ఏమిటి ;

(ఆ) కార్యక్రమం అమలును నిలిపి వేసిన విషయం వాస్తవమేనా ;

(ఇ) అందుకు గల కారణాలు ఏమిటి ;

(ఈ) ఈ కార్యక్రమాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు ఏమిటి?

**అల్ప సంఖ్యా వర్గాల సంక్షేమం శాఖ మంత్రి (అహ్మదుల్లా మొహమ్మద్ సయ్యద్):**

( అ) సామూహిక వివాహాల కార్యక్రమం తర్వాతి దశను నిర్ణయించలేదు. అయితే కడప జిల్లాలో 28.2.2010 తేదీన 29 సామూహిక వివాహాలను జరిపించడమయింది.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ షేక్ మస్తాన్‌వలి : ఈ రాష్ట్రంలో 2008-09 సంవత్సరం నుండి ముఖ్యంగా ముస్లిం మైనారిటీ పేద బాలికల కోసం, వాళ్లను ఆదుకోవాలని, వాళ్లకు పెళ్లిళ్లు చేయాలనేటటువంటి పరిస్థితులలో పేదరికంగా వున్నటు వంటి వాళ్లను ఆదుకోవాలని చెప్పి గొప్ప తలంపుతో ఈ ప్రభుత్వం పేద ముస్లిం బాలికల సామూహిక వివాహ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అప్పటి నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి సామూహిక వివాహాలను చేప ట్టడం జరిగింది. 2009 వరకు కూడా ఈ ప్రభుత్వం భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేనట్లుగా 1156 పెళ్లిళ్లకు

రమారమి రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వివాహాలు జరిపించినటువంటి పరిస్థితి. 2009 సంవత్సరం నుండి దాదాపు ఇప్పటి వరకూ 10 మాసాలు అవుతుంది. ఈ 10 మాసాల నుండి కూడా దాదాపు అనేక ఫారాలు పూర్తి చేసినవి పెండింగ్‌లో వున్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. మరి ఇంతవరకూ డేట్స్ ఖరారు చేయలేదని చెప్పి గౌరవ మంత్రి గారి దృష్టికి, సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అయితే ఎప్పటిలోపు ఈ డేట్లు నిర్ణయిస్తారు? తిరిగి మరలా చిగురించేటటువంటి ఆశలతో ఈ సామూహిక వివాహాలకు సిద్ధముగా వున్న కుటుంబాలకు ఎప్పటిలోపు చేస్తారు? ప్రభుత్వం ఆ డేట్లను తెలియజేయాలని కోరుతున్నాము. అదే విధంగా పేద బాలికలు ఈ వివాహాలు చేయించుకోడానికి చాలా ఫారాలు ఈ రోజున ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. జీవో నెం.34, మైనారిటీ వెల్‌ఫేర్ ద్వారా చేపట్టినటువంటి ఈ పథకాన్ని గత పది నెలల నుండి పెండింగ్‌లో పెట్టారు, ఏ డేట్ నుండి తిరిగి ప్రారంభిస్తారో గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని చెప్పి మీద్వారా కోరుతున్నాను.

శ్రీ షాజహాన్ భాషా(మదనపల్లి) : స్పీకర్ సర్, మైనారిటీలు అన్ని విధాలుగా వెనుకబడివున్న ఈ తరుణంలో దివంగత నేత డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ముస్లిం మైనారిటీస్ మాస్ మ్యారేజెస్ క్రింద ఈ ప్రోగ్రాం చేపట్టారు.

ఉ.11.40

ఇది రాష్ట్రంలోనున్న మైనారిటీలకు పెద్ద సహకారం. నేను ఎం.ఎల్.ఏ అయిన తరువాత మా నియోజకవర్గంలో 90 పెళ్లి ళ్లు జరిగాయి. ఇప్పటి ముఖ్యమంత్రి రోశయ్య గారు ఫండ్స్ అలకేట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. వీటి కోసం పదిహేను వేల రూపాయలను ఇస్తున్నారు. పదిహేను వేల రూపాయలలో పెళ్లికి సరిపోయే మొత్తం సామాగ్రిని కొనుక్కోవాలి. తాళిబొట్టును మా భాషలో లచ్చా అంటారు. అది కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ పదిహేను వేల రూపాయలు సరిపోవడం లేదు కాబట్టి దయచేసి దీనిని ఇరవై అయిదు వేల రూపాయలకు పెంచాలని మంత్రి గారిని కోరుతున్నాను. పెళ్లి ఖర్చుకు ఇస్తున్న పదిహేను వేల రూపాయలు ఏమాత్రం సరిపోవడం లేదు. కాబట్టి నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ పదిహేను వేల రూపాయలను ఇరవై అయిదు వేల రూపాయలు చేస్తే వారికి సరైన న్యాయం చేసిన వారవుతారని తెలుపుకుంటున్నాను.

శ్రీ మల్లాది విష్ణు : అధ్యక్షా, విజయవాడ నగరంలో సామూహిక పెళ్లి ళ్ల కు సంబంధించి ఇంకా 109 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సంవత్సరానికి ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి ఈ కార్యక్రమం వల్ల పేద ముస్లిమ్స్ అందరికీ బాగా ఉపయోగపడుతుంది. అలాగే షాజహాన్ గారు చెప్పినట్లు దీనికి సంబంధించి డబ్బును పెంచవలసిన అవసరం ఉంది. దానిని పాతిక వేల రూపాయలకు పెంచితే బాగుంటుంది. ఈ ముస్లిమ్ వివాహాలకు సంబంధించి పెండెన్సీని ప్రభుత్వం తొందరగా క్లియర్ చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రమణ(జగిత్యాల) : అధ్యక్షా, ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ముస్లిమ్లు సామూహిక వివాహాలకు సంబంధించి కొన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. రోజురోజుకీ పెరుగుతున్న ఆర్థికభారం వల్ల, ఈ వివాహ ఖర్చులకు సంబంధించి ముస్లిమ్ సోదరులు ఇబ్బంది పడుతున్నారు. వాళ్ల కుటుంబాలు ఆర్థిక

సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు. పేద హిందువుల వివాహాల కొరకు టి.టి.డి వారు సహాయం చేస్తున్నారు. ముస్లిమ్ సోదరులకు అటువంటి ఆదాయం లేదు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షాదీఖానాలను నిర్మించడం జరిగింది. వాటి ద్వారా వారికి, ఉచితంగా వివాహం చేసుకునే అవకాశం కలిగించే విధంగా ప్రభుత్వం జీవోలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా స్పందించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న ముస్లిమ్స్ యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. పేద వాడికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతున్నాను. పదివేల రూపాయలతో ఈరోజుల్లో ఏ పెళ్లీ జరగదు కాబట్టి కనీసం యాభై వేల రూపాయలిస్తే పేదవాడికి ఉపయోగం కలుగుతుంది. వాళ్లకున్న ఆర్థికభారం తగ్గుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ విషయంలో చొరవ తీసుకొని ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, సామూహిక వివాహాలకు సంబంధించిన ఈ కార్యక్రమానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. చాలా మంది పేద కుటుంబాలకు సంబంధించిన వారు వివాహాలు చేసుకోడానికి ముందుకు వస్తున్నారు. గవర్నమెంట్ ఇస్తున్న డబ్బును ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా వాళ్లు తల్లిదండ్రుల మీద ఆధారపడుతున్నారు. పెళ్లి అయిన తరువాత సెపరేట్‌గా ఉండవలసిన అవసరం ఉంది కాబట్టి వారి సంసారానికి అనుగుణంగా ఇంటి స్థలం, పక్కా గృహం, రేషన్ కార్డు ఇవ్వాలి. వాళ్ల కాళ్ల మీద వాళ్లు జీవించాలంటే వాళ్లకు ఒక ఇంటి స్థలం, పక్కా గృహం, రేషన్ కార్డు కూడా కల్పిస్తే సంతోషంగా ఉంటుంది. అలా చేస్తే వాళ్లు ఇళ్లు నిర్మించుకొని కాపురం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా కొంత అమౌంట్‌ని కూడా పెంచాలి. ఈ రకంగా వారికి సహాయసహకారాలు అందిస్తే ఎక్కువ మంది పేద కుటుంబాలలోనున్న ముస్లిమ్ పిల్లలు వివాహాలు చేసుకోడానికి ముందుకు వస్తారు. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఆ రకంగా సహకారాన్ని అందించడానికి పూనుకోవాలని కోరుకుంటున్నాను. అదే విధంగా షాదీఖానాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. ఉన్న షాదీఖానాలు కంజెస్టెడ్‌గా ఉన్నాయి. ఎక్కడైతే ముస్లిమ్ మైనారిటీ ప్రజలు పెద్ద సంఖ్యలో ఉంటారో, అక్కడ షాదీఖానాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MRS. CHRISTINE LAZARES (NOMINATED) : It is such a joy when the Government also contributes to the marriages of the poor young girls. But, the amount earmarked is very, very low. I request through you sir, that the Minister will appeal to our Government to enhance from Rs. 15,000/- to at least Rs. 25,000/- and as Mr. Julakanti said, we definitely need Shadhi khanas. It is a very small issue. The Government should also give priority to the young people. Housing is very important one. Priority should be given for the 4% young people who is getting married.

శ్రీ అహ్మదుల్లా మహ్మద్ సయ్యద్ : అధ్యక్షా, 2007 సంవత్సరంలో నేను మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు, కమిటీ రాజస్థాన్ రాష్ట్రాన్ని పర్యటించింది. అక్కడి నుండి వచ్చి రిపోర్ట్ ఇచ్చిన వెనువెంటనే స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు మాస్ మ్యారేజెస్ అని స్పెషల్ ప్రోగ్రామ్‌ని పెట్టడం జరిగింది. గౌరవసభ్యులు మస్తాన్ వలీ గారు దానికి సంబంధించి ఇస్తున్న డబ్బు సరిపోవడం లేదని చెప్పారు. ఈ విషయమై ఏప్రిల్, మే నెలల్లో సమావేశం ఏర్పాటు చేసేందుకు ఒక డేట్ ఫిక్స్ చేసి, అందరికీ తెలుపుతాము. షాజహాన్ గారు పదిహేను వేల రూపాయలను, ఇరవై అయిదు వేల రూపాయలకు పెంచాలని అన్నారు. అందుకు సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి తెలియపరుస్తాము. వాళ్లు జీవో ఇవ్వాలి. పదిహేను వేల

రూపాయల వరకే  సీలింగ్ ఉంది కాబట్టి  మిగతా డబ్బు వక్ఫ్ బోర్డు నుండి ఏర్పాటు చేస్తున్నాము. షామియానాలు అదే విధంగా మిగతా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము.  గౌరవ సభ్యులు మల్లాది విష్ణు గారు కూడా ఇరవై అయిదు వేల రూపాయలకు పెంచాలని అన్నారు.  వారికి  కూడా ఇదే సమాధానం. రంగారెడ్డి గారు  ఒక ఇల్లును నిర్మించమని అడిగారు. తల్లిదండ్రులను చూసుకోవాలని, వారి దగ్గరే ఉండాలని మనం పిల్లలకు పెళ్లి చేస్తున్నాము.  ఇల్లు ఇచ్చి బయటకి వెళ్లమనంటే ఎట్లా? అది బాగుండదు.  ముసలి వాళ్లను ఎవరు సాకుతారు?

మిస్టర్ స్పీకర్ : అది ఆయన రిక్వస్ట్.

శ్రీ అహ్మదుల్లా మహ్మద్ సయ్యద్ :  రమణ గారు షాదీఖానాలను ఏర్పాటు చెయ్యమన్నారు,  ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేస్తాము.  తెలుగుదేశం హయాంలో చేసామని వారు మాట్లాడారు. తెలుగుదేశం హయాంలో ఏమీ చెయ్యలేదు.  చేసిందంతా కాంగ్రెస్ ప్రభుత్వమే.  ఇది ప్రవేశపెట్టింది రాజశేఖర రెడ్డి గారు.  మైనారిటీలకు ఏమైనా చేశారంటే  అది  రాజశేఖర రెడ్డి గారే. రాజశేఖర రెడ్డి గారు చేసినట్లు ఇప్పుడు మా ముఖ్యమంత్రి రోశయ్య గారు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :  రమణ గారు,  షాదీఖానాలు మేము కట్టామని అన్నారు.

శ్రీ అహ్మదుల్లా మహ్మద్ సయ్యద్  :  సార్, కట్టారు.  కట్టలేదని అనలేదు.  సగం సగం కట్టి వదిలేశారు. అవి పూర్తి చేసే బాధ్యత మాది. తప్పకుండా చేస్తాము.  లాజరాస్ గారు కూడా మాట్లాడారు.  15 శాతం నిధులు క్రిస్టియన్ మైనారిటీలకు  ఇస్తున్నాము. ఇప్పటి దాకా రెండు వందల పెళ్లిళ్లు చేసాము. ఈ బడ్జెట్‌లో వాళ్లకు  **15**  పర్సెంట్ ఇస్తున్నాము.  అన్ని రకాలుగా వాళ్లకు సహాయం చేస్తున్నాము.

ప్రశ్న నెం.167(1612)

MR. SPEAKER:  Question No. 167(1612) has been postponed at the request of the Member.

## జంట నగరాలలో బస్ టెర్మినళ్లు

ప్రశ్న నెం.  168 (1699)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్ నగర్) –  గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. జంటనగరాలలో అనేక ప్రదేశాలలో భారీ ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు బస్సు టెర్మినళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతున్న విషయం వాస్తవమేనా,

ఆ. సదరు పనిని ఆర్.టి.సి, జెఎన్ఎన్‌యుఆర్ఎం కింద చేపడుతున్న విషయం వాస్తవమేనా,

ఇ. అయితే, ఎప్పటిలోగా దీనిని పూర్తిచేయడమవుతుంది?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు):**

అ. అవునండీ. జంటనగరాలలో వివిధ ప్రదేశాలలో బస్సు టెర్మినళ్లు, ప్రయాణీకుల వసతి కేంద్రాల నిర్మాణాన్ని ఏ.పి.ఎస్.ఆర్.టి.సి చేపడుతున్న విషయం వాస్తవం.

ఆ. అవునండీ. జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సదరు పనులను ఏపిఎస్ఆర్‌టిసి చేపడుతుంది.

ఇ. ఈ ప్రాజెక్టులను ఇది వరకే ప్రారంభించడమయింది. 2010 అక్టోబరులో దీనిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రం అవుతుంది. ఆ ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి ఏపిఎస్ఆర్‌టిసి వాళ్లు ప్రస్తుతం ఉన్న బస్ స్టాండ్లను కాకుండా కొత్తగా బస్ టెర్మినల్స్‌ను నిర్మించి, బస్ స్టాండ్లను చేపడతారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. సదరు పనిని ఏపిఎస్ఆర్‌టిసి, జెఎన్ ఎన్‌యుఆర్ఎం కింద చేపడుతున్న విషయం వాస్తవమేనా? అది వాస్తవం అయితే ఇప్పటివరకూ ఎన్ని బస్ టెర్మినల్స్‌ని రాష్ట్రంలో నిర్మించారు, ఎన్నింటిని నిర్మించబోతున్నారు, ఎప్పటికల్లా ఈ పనులను పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.11.50

శ్రీమతి డి.అనసూయ(ములుగు) : అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు కొత్త బస్ డిపోల నిర్మాణం చేసే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? మా ములుగు నియోజకవర్గం చాలా పెద్దది. 7 మండలాలు మా నియోజకవర్గంలో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: ఈ ప్రశ్న జెఎన్ఎన్‌యుఆర్ఎంకు సంబంధించినది. జనరల్ బస్ డిపోలు కాదు.

శ్రీమతి డి.అనసూయ: అధ్యక్షా, అవకాశం ఉంటే ఆలోచించాలని కోరుతున్నాను. ములుగు నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపో నిర్మించాలని కోరుతున్నాను. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మా నియోజకవర్గంలో జరుగుతుంది. కానీ అక్కడ బస్ డిపో లేదు. కరీంనగర్, వరంగల్లు, ఖమ్మం జిల్లాలనుంచి బస్సులు తిరుగుతున్నాయి. మా నియోజకవర్గం నుంచి రాష్ట్ర రహదారి 202 పోతుంది. రాష్ట్రం మొత్తం ఆర్టీసీ నష్టాలలో నడుస్తున్నా కూడా ఇటీవల జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరవలన ఆర్టీసికి దాదాపు ఇరవై, ముప్పై లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. కానీ అక్కడ బస్ డిపో లేకపోవడంతో, సరైన రవాణా సౌకర్య లేమితో ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. కావున ములుగులో బస్ డిపో నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ప్రభాకరరావు(నందిగామ) : అధ్యక్షా, విజయవాడ నుంచి కంచికచర్లవరకు జెఎన్ఎన్‌యూఆర్ఎం బస్సులు నడుపుతున్నారు. నియోజకవర్గ కేంద్రాలైన నందిగామ, జగ్గయ్యపేటవరకు ఈ బస్సులను నడిపితే ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుంది. నేను ఈ విషయమై ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కూడా రిక్వెస్ట్ చేశాను. వారు తప్పకుండా ఆయా సర్వీసులను పొడిగించడానికి చర్యలు తీసుకుంటామని

చెప్పారు. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే విజయవాడ నుంచి కంచికచర్ల వరకు నడుపుతున్న బస్సులను నియోజకవర్గ కేంద్రమైన నందిగామ వరకు పొడిగించాలని కోరుతున్నాను.

విజయవాడ నుంచి సబర్బన్ ఏరియాలవరకు ఈ బస్సులను నడుపుతున్నారు. అలా తిప్పే బస్సులను ముఖ్యంగా విజయవాడనుంచి కంచికచర్లవరకు నడుపుతున్నవాటిని నియోజకవర్గ కేంద్రాలైన నందిగామవరకు, జగ్గయ్యపేటవరకు పొడిగించాలని నేను కోరుతున్నాను.

శ్రీ కురసాల కన్నబాబుః అధ్యక్షా, జంట నగరాలలో ట్రాఫిక్ అంటే పద్మవ్యూహాన్ని తలపించే పరిస్థితి. దీనికి సంబంధించి సరైన ప్రణాళిక లేకపోవడంవల్ల రోజురోజుకూ ఇబ్బందులు అధికమై ఉద్యోగులు ఆఫీసులకు రావాలంటే గంటన్నర, రెండు గంటల ముందు వారు ఇంటినుంచి బయలుదేరవలసి వస్తుంది. ట్రాఫిక్ సంబంధించి రెగ్యులర్గా చేసేదేమంటే చలాన్లు రాయడం. ప్రతి సందులో కాపుకాసి వీలైతే అడ్డంకులు పెట్టి చలాన్లు రాయడం జరుగుతుంది.

MR.SPEAKER: This is about RTC.

శ్రీ కురసాల కన్నబాబుః అధ్యక్షా, దీనిలో ఒక పాయింట్ ఉంది. చలాన్లు రాయడం, లేదంటే వారి దగ్గర ఎంతో కొంత తీసుకొని వారిని వదలిపెట్టడం జరుగుతుంది. అసలు చలాన్ల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు కానీ, ఆ విధంగా వసూలు చేసిన మొత్తాన్ని ట్రాఫిక్ మెరుగుదలకు కానీ, ట్రాఫిక్ పట్ల అవగాహన కల్పించడానికి ఆ మొత్తాన్ని ఖర్చు చేస్తున్నారా, లేదా? అదే విధంగా కొన్ని ప్రధానమైన రోడ్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. అటువంటి ప్రతిపాదనలు చాలా కాలం నుంచి పెండింగ్లో ఉన్నాయి. ఉదాహరణకు ఖైరతాబాద్ కూడలి తదితర ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు నిర్మిస్తామని, ప్యారలల్ రోడ్లు నిర్మిస్తామని గతంలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది ఎంతవరకు వచ్చింది? దానికి సంబంధించిన సమాచారం ఉంటే తెలపాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

డా.ఎస్.వేణుగోపాలచారి (ముథోల్) : అధ్యక్షా, జెఎన్ఎన్ఆర్యూఎం పథకం కింద జంట నగరాలలో బస్ టెర్మినళ్లు నిర్మిస్తున్నారు. ట్రాఫిక్ ఎక్కడ ఎక్కువగా ఉందో, అక్కడ నిర్మించే ఆలోచన ఉందా? జంట నగరాలలో కూకట్పల్లితోబాటు ట్రాఫిక్ కూడళ్లలో బస్షెల్టర్లు నిర్మించవలసిన అవసరముంది. కొన్ని చోట్ల ల్యాండ్ అందుబాటులో లేకపోయినా భూసేకరణ చేయడంతో కొంత మంది కోర్టును ఆశ్రయించడంతో స్టే రావడంవలన వాటి నిర్మాణం ఆగిపోయిన పరిస్థితి ఉంది. ఆ స్టేలను తొలగించి వెంటనే బస్ టెర్మినళ్లను నిర్మించే ప్రతిపాదన ఏమైనా ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజుః అధ్యక్షా, అధ్యక్షా, శ్రీధర్రెడ్డిగారు వేసిన ప్రశ్న జెఎన్ఎన్యూఆర్ఎంకు సంబంధించినది. జెఎన్ఎన్యూఆర్ఎం అంటే జవహర్లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్. ఇది అర్బన్కు అనగా హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలకు సంబంధించింది. వారు మాట్లాడుతూ ఎప్పటిలోగా ఈ పథకం కింద పనులు చేస్తారని అడిగాను. 2010 ఆఖరులోగా పూర్తి చేస్తామని నేను చెప్పాను. 162.13 కోట్ల రూపాయలతో హైదరాబాదులో పనులు చేపట్టడం జరిగింది. దీంట్లో 35 శాతం జెఎన్ఎన్యూఆర్ఎం కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. మిగిలిన 65 శాతం రాష్ట్రం అనగా ఏపీఎస్ఆర్టీసీ భరిస్తుంది. హైదరాబాదులో నాలుగు చోట్ల పది కోట్ల రూపాయలతో బస్ టెర్మినళ్లు ఏర్పాటు చేస్తున్నాం. అవి

ఫరూఖ్‌నగర్, పటాన్‌చెరు, కోఠి, ఈసిఐఎల్ క్రాస్ రోడ్స్. 7 చోట్ల 13 కోట్ల రూపాయల వ్యయంతో ప్రయాణీకుల ఎమినిటీస్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నాం. ముషీరాబాద్, హయత్‌నగర్, శంషాబాద్, తుర్కయాంజాల్, బండ్లగూడ, మెహిదీపట్నం, కూకట్‌పల్లి. అలాగే 5 చోట్ల 4.20 కోట్ల రూపాయల వ్యయంతో బస్ డిపోలను నిర్మిస్తున్నాం. అవి ముషీరాబాద్-2, హయత్‌నగర్, శంషాబాద్, తుర్కయాంజాల్, బండ్లగూడ. శ్రీమతి అనసూయగారు మాట్లాడుతూ ములుగులో బస్ డిపో ఏర్పాటు గురించి అడిగారు. ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా కూడా చెబుతున్నాను. వరంగల్ జిల్లా భూపాలపల్లిలో బస్ డిపో ప్రతిపాదన ఉంది. అలాగే ములుగులో డిపో గురించి పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను. కన్నబాబుగారు మాట్లాడుతూ రోడ్ల వెడల్పు చేయడం గురించి అడిగారు. ఆ విషయం రవాణాశాఖ పరిధిలోకి రాదు. ఆర్ అండ్ బి శాఖ లేదా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధికి సంబంధించిన అంశం. సంబంధిత మంత్రిగారి వద్దకు వెళితే వారికి సరైన సమాధానం వస్తుంది. వేణుగోపాలచారిగారు ట్రాఫిక్ సమస్య గురించి మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి బస్ టెర్మినళ్లను ఏర్పాటు చేస్తున్నాం. సభ్యులు ఇంకా ఏమైనా ప్రశ్నలు వేయాలనుకుంటే వాటిని రాసి పంపితే పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## సోమశిల దక్షిణ కాలువ నిర్మాణ పనులు

ప్రశ్న నెం.69(1472)

Sri Sridhara Krishna Reddy(Nellore City) , Sri Anam Vivekananda Reddy(Nellore Rural), Sri M. Maheedhar Reddy(Kandukuru), Sri M.Ugra Narasimha Reddy(Kanigiri) , Sri G. Ravikumar(Addanki) , Sri M. Chandra Sekhar Reddy(Udayagiri), Sri K. Venkatarami Reddy(Dharmavaram) - Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) Whether there is any proposal with the Government to restore the construction works of South Canal of Somasila in Nellore Distrisct?
b) Whether the Government is contemplating to allocate funds in this regard?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) Yes Sir.

The work of “Easening of side slopes and Cement Concrete lining to bed and side slopes of South Feeder Channel from Km 11-40 to Km. 74.725 and creation of Irrigation Potential to an extent of 1912 acres under its Distributory System” has been taken up and is under execution with an agreement value of Rs.28.81 crores.

b) Yes Sir.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని గత ఆరు సంవత్సరాలుగా నెట్టుకొస్తున్న మంత్రిగారికి మీద్వారా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఎవరు ఎన్ని అడ్డంకులు పెట్టినా, ఎన్ని ఇబ్బందులు కల్పించినా స్వచ్ఛతకు నిలబడి ప్రతి ఒక్క అభియోగాన్ని, ప్రతి ఒక్క నిందారోపణను కూడా తీర్చి ఆ నిందలన్నింటినీ కూడా పక్కన పెట్టి మా ప్రభుత్వం జలయజ్ఞం కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నెరవేరుస్తుందని చెప్పినందుకు మంత్రి పొన్నాల లక్ష్మయ్యగారిని నేను మనసారా అభినందిస్తున్నాను. ఎటువంటి నిందలంటే, మామూలుగా ఎవరైనా అయితే కచ్చితంగా వాటిలో మునిగిపోయి ఉండేవారు, లేదా ఆ నిందలతో చనిపోయేవారు. కానీ ప్రతి ఒక్క నిందను ధైర్యంతో, ఆయనకు ఉన్న

నిజాయితీతో ఎదుర్కొన్నాడు కాబట్టే లక్ష్మయ్యగారిని మనసారా అభినందిస్తున్నాను. సోమశిల దక్షిణ కాలువ.........

(ప్రతిపక్ష సభ్యుల నుంచి "మీకేమి కావాలో చెప్పు " అని వ్యాఖ్యానించారు)

నాకేమి కావాలా? సోమశిల దక్షిణ కాలువ కింద నాకు ఒక్క ఎకరా కూడా లేదు. ఎందుకు అన్యాయంగా మా మీద నిందలు వేస్తారు? నాకు ఒక్క ఎకరా కూడా లేదు.

MR.SPEAKER: Look at me. Don't look at them.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, సోమశిల దక్షిణ కాలువ కింద ఎడకారు కోసం రైతులు చాలా ఆశగా ఎదురుచూస్తున్నారు.

మ.12.00

అదేవిధంగా సోమశిల ప్రాజెక్టు దక్షిణ కాల్వ క్రింద ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలం, వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి మండలం రైతులకు మాగాణి, మెట్ట పంటలకు గాను రెండో పంటకు నీరిస్తామని చెప్పడం జరిగింది కాబట్టి, వారంతా ఎదురు చూస్తున్నారు. కాని వారికి నీరివ్వని పరిస్థితి ఉంది. 78 కిలోమీటర్ల పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దక్షిణ కాలువ క్రింద పొదలకూరు, నెల్లూరు రూరల్ మండలం మొదలైన రైతులకు సంబంధించి దాదాపు 41 వేల ఎకరాల మాగాణికి, 25 వేల ఎకరాల మెట్టకు సాగు కోసం నీరివ్వాల్సి ఉండగా సోమశిల డ్యామ్‌లో నీరున్నప్పటికీ దక్షిణ కాల్వ పూర్తి కానందువ ల్ల నీరివ్వని పరిస్థితి ఏర్పడింది. రూ.30 కోట్లతో పూర్తి చేయాల్సిన ఈ పనులకు సంబంధించి అటవీశాఖ అభ్యంతరాలున్నట్లు తెలిసింది. ఆ అభ్యంతరాలు తొలగించి, 1990 నుంచి పెండింగ్‌లో వున్న ఈ కాల్వ నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, ఎప్పటిలోగా నీరందిస్తారో తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, ఈ సోమశిల ప్రధాన కాలువ పరిధిలో దక్షిణ కాలువ, ఉత్తర కాలువ క్రింద నాలుగు లక్షల ఎకారాలు సాగయ్యే అవకాశం వుంది. దక్షిణ కాలువ పనులు చాలా త్వరగా పూర్తయ్యినప్పటికీ, ఉత్తర కాలువ పనులు మాత్రం నత్తనడకన నడుస్తున్నాయి. ఉత్తర కాలువ పనులకు సంబంధించి, కాంట్రాక్టర్ 0/0 కి.మీ. నుంచి 74 కి.మీ. వరకు చేయవలసి వుండగా, అతను తప్పుడు పత్రాలతో ఈ పనులను పొందిన మాట వాస్తవమేనా? ఈ కారణంగా ఇది కోర్టులో వ్యాజ్యం దాకా పోయింది. అందువల్ల, ఈ పనుల మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఉత్తర కాలువ క్రింద 1.25 లక్షల ఎకరాల పైచిలుకు స్థిరీకరణ గాని, లేదా చెరువులు నింపడం ద్వారా గాని సాగవుతుంది. అయితే, ఇ.పి.సి. ద్వారా చేయవలసిన ఈ పనులు ఇప్పటికే కాలపరిమితి దాటిపోయింది. దీన్ని పూర్తి చేసే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో వున్నదా?

శ్రీ కె. రామకృష్ణ(వెంకటగిరి) : అధ్యక్షా, సోమశిల కండలేరు డ్యాము నా నియోజకవర్గంలో వుంది. కండలేరు డ్యాము ఎన్ని టిఎంసిల కెపాసిటీతో వుంది? ఇప్పటికి ఎంత వాటర్ నింపి వున్నారు? దాని నుంచి చెన్నైకి ఎంత వాటరిచ్చారు? నా నియోజకవర్గంలోని ట్యాంక్స్‌కి ఎంత వాటరిచ్చారు? దీని క్రింద 2 లక్షల 50 వేల ఎకరాల ఆయకట్టు వుంది. అందులో 1.25 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి సరఫరా వుంది. మిగతా 1.30 లక్షల ఎకరాలకు నీరివ్వడం లేదు. అలాంటి పరిస్థితుల్లో వీళ్లు చెన్నైకి ఎంత వాటర్ సప్లై చేశారు? నా నియోజకవర్గంలో ఏఏ ట్యాంకులకు ఎంతెంత నీరు ఇస్తున్నారు? అదేవిధంగా, 17 వ ప్యాకేజీకి సంబంధించి విజిలెన్స్ రిపోర్టు ఇచ్చిన దానిపైన ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? అట్లాగే, 11 వ ప్యాకేజీకి సంబంధించి తెలుగు గంగ కాలువ పనులు రాపూరు నుండి సత్యవేడు వరకు సంబంధించిన విజిలెన్స్ రిపోర్టును డ్రాప్ చేశారా? అదేవిధంగా 9 వ ప్యాకేజీకి సంబంధించి జరిగిన అవకతవకలకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాధ్యులు కారా? అసలు డి.ఇ.లను అక్కడ నియమించారా, లేదా? అట్లాగే, 9 వ ప్యాకేజీకి సంబంధించి ఏపీఆర్ కంపెనీకి అదనంగా కండలేరుకు సంబంధించిన స్పెషల్ పనులు ఇచ్చారు. కానీ, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పక్కకు తప్పించారు. కారణమేమిటి? రైతులకు ఉపయోగపడే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు రైతులకు అవసరం లేదా? ఇప్పుడు టెండర్స్ పిలిస్తే, ఆ పనులకు ఎక్స్‌ట్రాగా రూ. 10 కోట్లు అవుతుంది, ఆ డబ్బు గవర్నమెంట్ భరిస్తుందా, లేక కాంట్రాక్టరు భరిస్తాడా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు(గూడూరు) : అధ్యక్షా, సోమశిల రిజర్వాయరు డెడ్ స్టోరేజీ నుండి 4 టి.ఎం.సి.ల నీటిని ప్రొద్దుటూరు, కడప మున్సిపాలిటీలకు, ఇడుపులపాయ మరియు అనంతపురంలోని సైన్స్ సిటీ, నాలెడ్జ్ సిటీ వీటికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించడం కోసం ప్రభుత్వం 130 జీ.ఓ.ని విడుదల చేసింది. 4 టి.ఎం.సి.ల మంచినీటికి బదులుగా ఉప్పునీటిని సబ్‌స్టిట్యూట్ చేస్తామని ఆ జీఓలో చెప్పడం జరిగింది. ఈ సోమశిల డెడ్ స్టోరేజీ నుంచి కడప, అనంతపురం జిల్లాలకు నీటిని లిఫ్ట్ చేయడం చాలా ఎక్స్‌పెన్సివ్ అని శాస్త్రవేత్తలు మరియు ఇంజనీరింగ్ నిపుణులు చెప్పారు. అయినప్పటికీ, దీనికి సంబంధించి ఒంటిమిట్ట దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభమయ్యాయి. డెడ్ స్టోరేజీ అయిన 6 టి.ఎం.సి.లలో, 4 టి.ఎం.సి.లను తరలించడం వల్ల దానిని సబ్‌స్టిట్యూట్ చేసే కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందా? జరిగితే, ఎప్పటిలోగా దానిని పూర్తిచేస్తారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మస్తాన్‌రావు(కావలి) : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని వివిధ ప్యాకేజీలకు గాను రూ. 1552.80 కోట్ల మొత్తాలతో జలయజ్ఞం క్రింద టెండర్లను పిలిస్తే, అందులో ఈ రోజు వరకు రూ. 139 కోట్ల పనులు జరిగినాయి. అందులో, రూ. 59 కోట్ల చెల్లింపులు పెండింగులో వుండటం వల్ల నెల్లూరులోని వివిధ ప్యాకేజీల క్రింద పనులు ఆగిపోయిన పరిస్థితి వుంది. సోమశిల ప్రాజెక్టు క్రింద కావలి కెనాల్ వుంది. దానికి సంబంధించి రూ. 30 కోట్ల పైచిలుకు పనుల కోసం టెండర్లు పిలవడం జరిగింది. అయితే, వాటి పనులకు సంబంధించిన విషయంలో కాంట్రాక్టర్‌తో ఒక వివాదం వచ్చింది. అదేమంటే, వాల్ తిక్‌నెస్‌కు సంబంధించి 7.5 సెంటీమీటర్లు ఐఎస్ఐ స్టాండర్డ్స్ ప్రకారం కాంట్రాక్టరు వేయడం జరిగింది. అయితే, అది పది సెంటీమీటర్లుగా వుండాలని వీళ్లు అంటున్నారు. అయితే, దాన్ని అగ్రిమెంట్‌లో మెన్షన్ చేయలేదు. కాంట్రాక్టరు మాత్రం ఐఎస్ఐ స్టాండర్డ్ ప్రకారం పనులు ప్రారంభించాడు. అయితే, అది 10 సెం.మీ. లేదని డిపార్టుమెంటు వాళ్లు ఆపివేయడం జరిగింది. 10 సెం.మీ. వేస్తే రూ. 23 కోట్లు నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందని కాంట్రాక్టరు కోర్టులో వ్యాజ్యం వేసినందువల్ల, ఆ పనులు ఆగిపోయాయి. ఈ కావలి కాలువ క్రింద 50 వేల ఎకరాలు అదనంగా సాగుకావాల్సి

వుంది. కోర్టులో వున్న ఈ డిస్ప్యూట్‌ను సాధ్యమైనంతవరకు తొలగించి, ఆ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. లింగారెడ్డి(ప్రొద్దుటూరు) ః అధ్యక్షా, సోమశిల బ్యాక్ వాటర్ నుంచి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కడప మున్సిపాలిటీ మరియు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి మరియు అనంతపురం జిల్లాలోని సైన్స్ సిటీ మరియు నాలెడ్జ్ సిటి నీటి కోసం 4 టి.ఎం.సి.ల నీటిని విడుదల చేస్తామని జీఓలో ఇచ్చిన మేరకు, ఏపీఐఐసీకి అప్పగించిన పనులు సుమారుగా చేయడం జరుగుతున్నది.

మ.12.10

మా ప్రొద్దుటూరులో చాలా ఇబ్బందిపడుతున్నాము. ప్రొద్దుటూరు పట్టణమే కాకుండా, కడప మున్సిపాలిటీ కూడా. దానికిప్పుడు నిధులు లేవనిచెప్పి ఆ పనులు కూడా ఆపేస్తున్నారు. ఆ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది త్రాగునీటి సమస్య సార్, సాగునీటి సమస్య కాదు. త్రాగునీటి సమస్య కాబట్టి, అత్యధిక ప్రాధాన్యతనిచ్చి త్వరగా పూర్తి చేయాలని, దానికి మిగతా నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ఒక ప్రశ్నతో...

MR. SPEAKER: No, No, whatever the relevant questions are there, you answer that.

SRI PONNALA LAKSHMAIAH: Yes Sir. Whatever the relevant information I have with me, I will certainly pass on to them. There is nothing to hide.

MR. SPEAKER: No need to answer the clarifications which are not connected with the question. You can go on to the next one.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ఈ ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల, కలువాయి మండలంలో సెకండ్ క్రాప్‌కు నీళ్లడిగారు. 4 వేల ఎకరాలకు నీళ్లివ్వడానికి సంబంధించిన కమిటీ కూడా ఈ రోజే కూర్చుంటోంది. దీనికి తప్పనిసరిగా ఇచ్చే ప్రయత్నం చేస్తామనే మాట చెబుతున్నాను. తరువాత, 1990 నుంచి ఇప్పటి వరకు ఈ సౌత్ ఫీడర్ కెనాలలో ఎన్ని ఎకరాలు కాస్తు అయ్యిందనే విషయాలు కూడా గౌరవ సభ్యులు అడిగారు. ఈ ప్రశ్న సౌత్ ఫీడర్ కెనాల్‌కు సంబంధించింది కాబట్టి, నా దగ్గర సమాచారం వుంది. కావాలంటే నేను చదువుతాను, లేకుంటే పంపించమంటే పంపిస్తాను. But, in any case, సౌత్ ఫీడర్ కెనాల్‌లో 1990 నుంచి అడిగారు. 2,053 ఎకరాల నుంచి దాదాపు 5,800 ఎకరాల వరకు మాత్రమే 2003-2004 వరకు నీటిసరఫరా జరిగింది. 2004-2005 లో 14,292, 2005-2006 లో 14,292, 2006-2007 లో 23,000 ఎకరాలు, 2007-2008, 2008-2009, ఈ సంవత్సరం కూడా 26,708 ఎకరాలకు నీటిసరఫరాతోపాటు, ఈ చానెల్ నుంచి దాదాపు 25 కుంటలు, చెరువులకు కూడా నీటిని సరఫరా చేయడం జరిగింది. ఇది మొదటి ప్రశ్నకు సమాధానం.

అట్లాగే ఈ నార్త్ ఫీడర్ కెనాల్‌కు సంబంధించి కూడా డీటేల్డుగా మన మహీధర్ రెడ్డి గారు అడిగారు. వారికి సమాధానం తప్పనిసరిగా నేను తెలియజేస్తాను. లేకపోయినట్లైతే, ఈ విషయం మీద ఒక రోజు గౌరవ సభ్యులను పిలిచి కూడా చర్చించడానికి నాకేమీ అభ్యంతరం లేదు. అదేవిధంగా రామకృష్ణ గారు కండలేరు గురించి అడిగారు. ఇది దాదాపు 68 టిఎంసిల నీటి సామర్థ్యం కలిగిన డ్యాము. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఎంత నింపారనే విషయం అడిగారు. వారికి తెలియజేస్తాను. చెన్నై పట్టణానికి నీటిసరఫరా గురించి కూడా ప్రస్తావించారు. ఈ విషయంలో దాదాపు ప్రతి సంవత్సరం కూడా అవసరమైన మేరకు నీటిని తరలిస్తున్నామనే విషయం తెలియజేస్తూ, మరి ఏ సంవత్సరం ఎన్ని టిఎంసిలు నీటిని విడుదల చేసామనే వివరాలు వారికి పంపిస్తాను. అదేవిధంగా 11 వ ప్యాకేజీ, 9 వ ప్యాకేజీ, తరువాత ఏపీఆర్ అన్నారు, లిఫ్ట్ ఇరిగేషన్స్ అన్నారు, విజిలెన్స్ రిపోర్టు గురించి అడిగారు. వీటన్నింటి గురించి కూడా మరి ఈ రోజే వారికి సమాధానం తెలియజేస్తాననే మాట కూడా తెలియజేస్తున్నాను. అదేవిధంగా దుర్గాప్రసాదరావు గారు, మస్తాన్ రావు గారు, లింగారెడ్డి గారు మిగిలిన విషయాల మీద అడిగారు. ఇందులో లిఫ్టింగ్ విషయం, ఒంటిమిట్ట ఈ విషయాలు, తరువాత నెల్లూరులో జరుగుతున్న పనుల గురించి పేమెంట్ విషయంలో కూడా అడిగారు. ఇది ఆగస్టు నుంచి ఇప్పటివరకు పేమెంట్లు జరిగాయి. మిగతా పేమెంట్లు కూడా దీనికి వెంటనే ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయం తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్రొద్దుటూరు డ్రింకింగ్ వాటర్ విషయంలో కూడా అత్యంత ప్రాధాన్యత నివ్వాలనే విషయాన్ని కూడా తెలియజేశారు. ఈ విషయంలో తప్పనిసరిగా పనులు వేగవంతం చేయడానికి కావాల్సిన చర్యలన్నీ చేపడతాం. అదేవిధంగా 4 టిఎంసిల నీటిని విడుదల చేసే విషయంలో కూడా ప్రశ్నలు అడిగారు. దీనికి వ్రాతపూర్వకంగా సమాధానమిస్తాను. ఇక్కడ చెప్పడానికి కొద్దిగా ఇబ్బందికరంగా వుంది, మిగతా వివరాలన్నీ వున్నాయి. నాకెటువంటి అబ్జెక్షన్ లేదు. వాళ్లందర్నీ కూర్చోబెట్టి ఒకసారి సమావేశం నిర్వహించి అభ్యంతరాలను, సూచనలను, అనుమానాలను తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

(సార్, సార్ అంటూ తె.దే.పా. సభ్యులు శ్రీ బి. దుర్గాప్రసాదరావు గారు తనకు తిరిగి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : సార్, ఫారెస్ట్ క్లియరెన్స్ మర్చిపోయారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ పాలసీ విషయంలో మొదటి ప్రశ్నలో అధ్యక్షా, దీనికి ఈ సౌత్ ఫీడర్ చానెల్‌లో 45.22 హెక్టార్ల వన్యప్రాణి సంరక్షణకు సంబంధించిన భూమి ఇమిడివున్న నేపథ్యంలో ఇది కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతున్నది. స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డు దీనికి అనుమతిచ్చింది. నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు ఈ మధ్యనే తేదీ. 22.12.2009 న అనుమతిచ్చింది. దీని తరువాత ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాల వల్ల ఇది కొంత ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవం. ఈ నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు అనుమతిచ్చిన తరువాత, సుప్రీంకోర్టు చేత నియమించబడిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ పరిశీలించిన తరువాత నివేదికను సుప్రీంకోర్టుకు అందజేస్తుంది. సుప్రీంకోర్టు తన అనుమతినిచ్చిన తరువాత ఫారెస్ట్ అడ్వయిజరీ కమిటీ, Ministry of Environment and Forests, Government of India స్టేజ్ – 1 కు క్లియరెన్ ఇవ్వాలి. దీనివల్ల దాదాపు 6,900 ఎకరాలకు ఏదైతే నీటి సరఫరా కంటిన్యుటీ వుందో అది అయిపోయింది. ఈ అనుమతి వచ్చిన తరువాత, తప్పనిసరిగా పూర్తి స్థాయిలో తీసుకుంటాం. ఈ అనుమతి కోసం దరఖాస్తు చేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరి సోమశిల మొత్తం ప్రాజెక్టుకు సంబంధించిన 1,016

హెక్టార్ల భూమికి సంబంధించిన అనుమతిని మళ్లీ తీసుకోవాల్సిందిగా కోరుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఆలస్యం మాత్రమే గాని, వేరే ఆలస్యం లేదు.

SRI. B. DURGA PRASADA RAO: Sir, one minute.

MR. SPEAKER: Q.No.1811.. We will leave it here. He is going to have a meeting with you, you talk in that meeting. Q.No. 1811, Minister for Major and Medium Irrigation. Minister garu...

శ్రీ బి. దుర్గాప్రసాదరావుః (మైకు లేకుండా) సార్, జీ.ఓ.నెం.130ని మాడిఫై చేస్తారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః వారు ఆ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. తప్పనిసరిగా వారితో చర్చించినప్పుడు ఈ వివరాలన్నీ కూడా తెలియజేస్తాం. ప్రభుత్వ...

MR. SPEAKER: We are in the next question. Yes, you can conclude it.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అదే, ఆ విషయాలన్నీ వారితో సంప్రదించి, తరువాత ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా తెలియజేస్తాం.

MR. SPEAKER: Yes, Next question.

## కిన్నెరసాని రిజర్వాయరు నుండి కెటిపిఎస్‌కు నీరు

ప్రశ్న నెం. 127 (2811)

Sri Thummala Nageswara Rao(Khammam), Sri S. Venkata Veeraiah(Sathupalli), Sri Payyavula Keshav(Uravakonda), Sri D. Narendra Kumar - Will the Chief Minister be pleased to state :

a) Whether the Government has decided to utilize water in Kinnerasani Project Reservoir for KTPs;
b) If so, the quantum of rain water preserved for the past three months in the reservoir;
c) Whether it is a fact that there will be shortage of water for the needs of KTPs which are presently sufficient;
d) If so, whether any scheme has been taken up to divert water through pipes from any other soure; and
e) If so, the required time to complete the said pipe lines; the time by which the water will be provided for the needs and the details thereof?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (ON BEHALF OF THE CHIEF MINSITER) (SRI PONNALA LAKSHMAIAH):**

a) Yes Sir.
b) Quantum of rain water is as follows:

| | | | Quantum of net | |
|---|---|---|---|---|

| Sl. No. | Water preserved as on Day/Month | Inflows during the Month (TMC) | Water available (TMC) (Excluding dead storage of 1.45 TMC) | Consumption During month |
|---|---|---|---|---|
| 1 | 1-1-2009 | 0.06 | 1.740 | 0.361 TMC |
| 2 | 1-12-2009 | 0.046 | 1.486 | 0.254 TMC |
| 3 | 1-01-2010 | 0.096 | 1.11 | 0.376 TMC |
| 4 | 1-02-2010 | --- | 0.885 | 0.295 TMC (till date) |

c) Yes Sir.
d) Water will be sufficient up to 31-05-2010. A scheme has been taken up for laying a dedicated pipe line to pump 65 Cusecs of water from Godavari river at Burgampahad with intake structure, pumps and motors.
e) The above said scheme for drawing water will be completed before 31.05.2010.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం యొక్క అనాలోచిత చర్యలు గాని, లేకపోతే ప్రభుత్వ యంత్రాంగం వాళ్ల అదుపులో లేదని చెప్పుకోవడానికి గాని, లేకపోతే వాళ్ల ఆజ్ఞలు పాటించడం లేదని చెప్పేదానికి గాని, ఇంతపెద్ద నష్టానికి కారణభూతమైనటువంటి నిర్ణయాలు తీసుకోవాల్సిన వాళ్లు తీసుకోవడం లేదని, లేదూ.. వీళ్ల ఆధీనంలో లేదని చెప్పడానికి ఇదొక పెద్ద నిదర్శనం అధ్యక్షా. కిన్నెరసాని రిజర్వాయర్, కె.టి.పి.ఎస్. ఆధీనంలో నడిచే 1200 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్‌కి, కొత్తగూడెం, పాల్వంచకు మంచినీటికి, అక్కడున్నటువంటి పరిశ్రమలకి నీళ్లిచ్చేటువంటి రిజర్వాయర్. గత సంవత్సరం దీంట్లో వున్నటువంటి 2.5 టిఎంసిల వాటర్‌ని ధవళేశ్వరానికి వదిలారు. అంటే ఒకవేళ వర్షాలు రాకపోయినా, ఈ కె.టి.పి.ఎస్. నడవాలంటే ఎంత నీళ్లు వుంచుకోవాలో, ఎంత నీళ్లు వదలాలో కనీసం సమీక్షించకుండా ప్రభుత్వం వాటర్ రిలీజ్ చేసింది. తరువాత, వర్షాలు రాకపోతే వెంటనే దీన్ని సమీక్షించుకుని కె.టి.పి.ఎస్.గాని, మంచినీళ్లకు గాని, పరిశ్రమలు గాని నడవాలంటే మనమేం చెయ్యాలని ఆలోచన చేయకుండా, అక్టోబర్ గాని, నవంబర్ గాని, డిసెంబర్ గాని, జనవరి గాని, ఫిబ్రవరి గాని పట్టించుకోకుండా, కాలమంతా వెళ్లబుచ్చి మళ్లీ కిన్నెరసాని ఖాళీ అయిపోయిన తరువాత గోదావరి జలాలను మళ్లీ కిన్నెరసానికి తీసుకొచ్చి స్టేషన్ నడపడానికి టెండర్లు పిలిచారు.

మ.12.20

పిలిచే టెండర్ల విషయంలో కూడా ప్రొసీజర్ ఫాలో కాకుండా ప్రభుత్వానికి తెలియకుండా క్రింది అధికారులు వాళ్ల ఇష్టారాజ్యంగా ఆ కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పుడు క్రొత్తగూడెం, పాల్వంచకు మంచినీళ్లు రావడం లేదు. థర్మల్ స్టేషన్ ఏరోజుకారోజు ఆగిపోతుంది. ఒక్క రోజు థర్మల్ స్టేషన్ ఆగిపోతే, మనకు రూ.20 కోట్ల పవర్ నష్టం జరుగుతుంది. పరిశ్రమలు ఆగిపోతాయి. వ్యవసాయం ఆగిపోతుంది. మనం ఆ పవర్ కొనాలంటే రోజుకు రూ.20 కోట్లు ఖర్చవుతుంది. ఇటువంటి 25 మిలియన్ యూనిట్స్ తయారయ్యే ఈ థర్మల్ స్టేషన్‌న్ని ప్రభుత్వం పట్టించుకోకుండా బజారుకు వదిలేసింది. దానివల్ల జరిగే నష్టం స్పెసిఫిక్‌గా, ఈ వాటర్ రిలీజ్ చేసేటప్పుడు పవర్ వాళ్లకు తెలియకుండా, ఇరిగేషన్ వాళ్లు ఇచ్చారా? పవర్ వాళ్లు ఇచ్చారా? వాటర్ రిలీజ్ చేసిన జీవో ఎవరి ఆధీనంలో నుంచి వచ్చింది? ఒక వేళ ఇచ్చిన తరువాత అక్టోబర్, నవంబర్‌లో దీనిని పట్టించుకోకుండా, ఫిబ్రవరి, మార్చిదాక ఈ ప్రభుత్వం నిద్రపోతుందా? ఇప్పుడు జరిగే నష్టానికి ఎవరు

బాధ్యులు? రేపు భవిష్యత్తులో మే నెలకల్లా ఆ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికాకపోతే, కేటీపీఎస్ నిలిచిపోతే ఈ బాధ్యతను ఎవరు తీసుకుంటారు? దయచేసి చెప్పాల్సిందిగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య : అధ్యక్షా, రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఉన్న కేటీపీఎస్ కేవలం అక్కడ ఉన్న నీటిని విద్యుత్ ఉత్పాదనకే నిర్ణయించబడినప్పటికీ గోదావరి డెల్టాకు నీళ్లిచ్చారు. అయినా కూడా వర్షాలు రాని పరిస్థితి తెలిసినా కూడా, అక్టోబర్, నవంబర్ నెలలలోనే కేటీపీఎస్‌కు నీళ్లు లేకుండా పోతున్న పరిస్థితులలో అప్పుడే ప్రత్యామ్నాయంగా ఆలోచించాల్సిన ప్రభుత్వం, సక్రమంగా ఆలోచించని ఫలితంగా ఈరోజు పెద్దఎత్తున కేటీపీఎస్‌లో పవర్ జనరేషన్ ఆగిపోయే పరిస్థితి వచ్చింది. ఇంత పెద్ద నష్టం జరుగుతున్నా, ఇన్ టైంలో అధికారులు ప్రభుత్వానికి తెలియజేకపోవడం ఒక తప్పు, తెలిసిన తరువాత కూడా అతి తక్కువ ధరలతో టెండర్లు ఓపెన్‌గా ఇచ్చినట్లయితే, ప్రభుత్వం యొక్క డబ్బు ఆదా అయ్యేది. ఈరోజు నామినేషన్ పద్ధతిలో ఒక బడా కంపెనీకి ఇవ్వాల్సి రావడం వల్ల కేటీపీఎస్ మీద అదనపు భారం పడింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. దాని ప్రక్కనే నవభారత్ వాళ్లు కూడా ఈ యొక్క కిన్నెరసాని నీటి మీదనే ఆధారపడి ఉన్నారు. వాళ్లు వాడుతున్న పైపులు కొంచెం వేరియేషన్ ఉన్నా రూ.30 కోట్లతో నవభారత్ వాళ్లు వేస్తున్న ప్రాజెక్టు పూర్తవుతుంది. అదే ఈరోజు మనం నామినేషన్ పద్ధతిలో ఇవ్వాల్సిన పరిస్థితిలో ప్రభుత్వం మీద రూ.86 కోట్లు భారం పడుతుంది. అదేవిధంగా, జీఆర్‌పీ పైపులు రాష్ట్రంలో ఈ ఎల్.ఐ స్కీమ్స్‌కి ఎక్కడ కూడా వాడటం లేదు. మొదటిసారే వాడుతున్నారు. వాటి నాణ్యత ప్రమాణాలేమిటి, అవి సక్రమంగా పనికివస్తాయా లేదా అనేది ఒకటి.

MR.SPEAKER: Please conclude.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య : రెండవది, ఆల్‌రెడీ రైతాంగం మార్కెట్ ధర ఇవ్వకపోవడం వల్ల స్టే కొరకు కోర్టుకుపోయారు. ఇప్పుడు పనులన్నీ ఆగిపోయాయి. మరి ఈ స్థితిలో ఇప్పటికే కరెంట్ కష్టాలు మొదలై రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. కరెంట్ కోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైతాంగం యొక్క సమస్యను తక్షణమే పరిష్కరించే దానికోసం మీ దగ్గర ఉన్న ప్రతిపాదన ఏమిటి? ఆ స్టేని తొలగించి రైతులకు మార్కెట్ ధరకు ఏ రకంగా ఇస్తారు? అదేవిధంగా ఆర్ అండ్ బి వారి పర్మిషన్ కూడా లేకుండా పైపులేస్తున్నారు. దానితోబాటు క్రొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు కూడా మంచినీటి మీద ఆధారపడి ఉన్నాయి. ఇంత ముఖ్యమైన ఈ సమస్యను పరిష్కరించేదానికోసం, పనులు త్వరితగతిన పూర్తి చేసే దాని కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం) : అధ్యక్షా, కిన్నెరసాని రిజర్వాయర్ నుంచి విద్యుత్ ప్రాజెక్టుకు అవసరమైన 1200 మెగావాట్ల జనరేషన్‌తోబాటు, క్రొత్తగూడెం, పాల్వంచ మునిసిపాలిటీలకు మంచి నీటి సౌకర్యం. అలాగే స్పాంజ్‌ఐరన్ సెంట్రల్ గవర్నమెంట్ ప్లాంటు అవసరాల నిమిత్తం, నవభారత్, అదేవిధంగా క్రొత్త జలయజ్ఞంలో భాగంగా 10 వేల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టు అది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఆ ప్రాజెక్టు నుంచి ఏ ఏ ప్రామాణికతలను ఆధారం చేసుకొని నీటిని మళ్లించారో మంత్రిగారు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. నీటిని మళ్లించడానికి అవసరమైన నియమ నిబంధనలు ఏమిటో మంత్రిగారు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కేటీపీఎస్ వాళ్లను మేం అడిగితే, మాకు ఎటువంటి రాతపూర్వక ఆదేశాలు లేవని చెబుతున్నారు. రాతపూర్వక ఆదేశాలు లేకుండానే మౌఖికమైన ఆదేశాల ద్వారా అప్పుడున్నటువంటి మంత్రిగారు తన ఇష్టమొచ్చిన పద్ధతుల్లో నీటిని ఎటునుంచి ఎటువైపైనా మళ్లించవచ్చా? దానికి సమాధానం

చెప్పాలి. వీటితోబాటు, ఇప్పుడు వారు మే నెల వరకు నీటికి గ్యారంటీ ఉంటుందని చెప్పి, మే నాటికి గోదావరి నుంచి నీటిని మళ్లించే క్రొత్త పథకం పూర్తవుతుందని చెబుతున్నారు. కాని అనేక లొసుగులతో అది ఆగిపోతుంది. ఇప్పటికే అది ఆగిపోయే ఉంది. మీరు క్రొత్తగా ప్రతిపాధించిన పథకం. దానిని పూర్తి చేయడానికి ఒక ఐఏఎస్ స్థాయి అధికారి అజమాయిషిలో చేయడానికి ఏర్పాటు చేస్తారా? కిన్నెరసాని క్రింద ఈ సంవత్సరం 10 వేల ఎకరాల క్రొత్త సాగు లేదు కాబట్టి, కొద్దోగొప్పో రెండు, మూడు రోజులకొకసారి మంచి నీళ్లతో గడుపుతున్నాము. కాని ఇదే నీటి లభ్యత ఉంటే మాత్రం అన్ని అవసరాలకు సరిపడవు. కాబట్టి, ఆ నీటిని పర్మినెంట్‌గా ప్రతి సంవత్సరం గోదావరి నుంచి కనీసం ఒక టీఎంసీ నీటినైనా సరే విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటారా అని మేము అడుగుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారు, శ్రీ సండ్ర వెంకట వీరయ్యగారు, శ్రీ కూనంనేని సాంబశివరావుగారు దీని మీద ఉప ప్రశ్నలు అడిగారు. గత సంవత్సరం రబీలో కిన్నెరసాని నుంచి 2.5 టీఎంసీల నీటిని మళ్లించింది వాస్తవం. తెలియకుండా చేయలేదు. ప్రభుత్వం ఆలోచించే ఈ కార్యక్రమం చేసిందనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఇది మొదటిసారిగా చేసిన ప్రక్రియ కానేకాదనేది ఇక్కడ ధృవీకరిస్తున్నాను. గతంలో మూడు సార్లు, తేదీల వారీగా వాటి వివరాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి అవసరం లేదు. ఇది అవసరాల మేరకు అత్యవసర పరిస్థితులలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా చేసిన ప్రక్రియ. అయితే, ఈ నీటిని విడుదల చేయడం వల్ల ఈ సంవత్సరం ఇబ్బంది కలిగిందనే విషయం వాస్తవం. అయినప్పటికీ, 1970-71 నుంచి కిన్నెరసానిలోకి వచ్చిన ఇన్‌ఫ్లోస్‌ని దృష్టిలో పెట్టుకుంటే, అత్యంత తక్కువ ఉంది. కేవలం 1970-71లో అంటే దాదాపు 40 సంవత్సరాల క్రింతం 3.6 టీఎంసీలు వర్షాకాలంలో వచ్చిన చరిత్ర కూడా ఇక్కడ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. కాని దురదృష్టం, ఈ సంవత్సరం ఈ రిజర్వాయరులోకి ఇప్పటివరకు నమోదైన కనిష్ట నీటి ప్రవాహం కానేకాదుకదా, అందులో సగం కూడా రాలేద నే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కేవలం 1.6 టీఎంసీలు, ఒక వైపేమో ఊహించని విధంగా చరిత్రలో లేనివిధంగా కృష్ణాలో వరదలు. ఈ సంవత్సరం ఇదే గోదావరిలో ఊహించని విధంగా అత్యంత తక్కువ నమోదైన ప్రవాహాలను కూడా దానికంటే తక్కువగా, గోదావరిలో నీటి ప్రవాహం ఉన్న విషయం కిన్నెరసానికి వచ్చిన విషయాన్ని దృష్టిలో ఉంచుకున్నాము. అంతమాత్రంచేత, కేటీపీఎస్‌కి నీటిని గానీ లేకపోతే త్రాగునీటి అవసరాలుగాని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదు. దీనికి ప్రత్యామ్నాయం ఆలోచించే చేస్తున్నాం. ప్రస్తుతానికి క్రొత్తగూడెంకు 10 క్యూసెక్కులు, పాల్వంచకు 6 క్యూసెక్కులు, స్పాంజ్‌ఐరన్‌కు 1 క్యూసెక్కు చొప్పున సరఫరా చేయబడుతున్నది. మొన్న ఆ మధ్య కొంత ఇబ్బందుల వల్ల ఒక వారం రోజులు ఇబ్బందైన మాట వాస్తవం. అదేవిధంగా ఈ కిన్నెరసాని నుంచి, డెడ్ స్టోరేజ్ నుంచి కూడా కేటీపీఎస్‌కి త్రాగునీటి అవసరాలకు సరఫరా చేయడానికి 1.45 టీఎంసీలను సరఫరాచేయడానికి, ఇప్పటికే 1500 హార్స్‌పవర్ల మోటర్లను బిగించిన సంగతిని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా, నామినేషన్ మీద ఇచ్చారనే విషయాన్ని గౌరవ సభ్యులు ప్రస్తావనకు తీసుకువచ్చారు. ఇది నామినేషన్ మీద ఇచ్చిన మాట వాస్తమే. సాధారణంగా, ఒక సంవత్సరం, సంవత్సరంన్నర లోపట పూర్తి చేయలేనటువంటి అవకాశాలున్న ఈ కార్యక్రమాన్ని అతి త్వరగా పూర్తి చేయడానికి ప్రత్యేకంగా ఒప్పించి చేస్తున్న కార్యక్రమం. మరి జెన్కో ఏదైతే ఉందో, సాధారణంగా వాళ్లు టెండర్లు పిలిచే ప్రక్రియపై నా దగ్గర వివరాలు కూడా ఉన్నాయి.

ఈ టెండర్ ప్రొసెస్ పూర్తి చేయడానికే తక్కువలో తక్కువగా 5 నుంచి 6 మాసాల కాలం పడుతున్న వాస్తవాన్ని కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. కాని ఈ సంవత్సరం ఈ కరువు వల్ల నీటి

ప్రవాహాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, అక్టోబర్, నవంబర్ నుంచే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసినప్పటికీ కూడా, జనవరిలో ఇది నామినేషన్ మీద ఇవ్వాల్సివచ్చే పరిస్థితులతోబాటు, పనిని పూర్తి చేసే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకున్నది. తప్పనిసరిగా ఈ సంవత్సరం మే నెల చివరి నాటికి పూర్తి చేయాలనే ఉద్దేశంతో దాదాపు ప్రతి రోజు కూడా ఈ పురోగతి మీద సమీక్షిస్తున్నాం. ఇటు జన్కో ఎండీగారు, సీఎండీగారు తరువాత ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులు స్వయంగా నేను కూడా దీనిని మానిటర్ చేస్తూ, ఇప్పుడు ఈ పవర్ డెఫిసిట్ ఉన్న నేపథ్యంలో, ఎటువంటి ప్రమాదం లేకుండా, నిరంతరం కేటీపీఎస్ నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాము. అదేవిధంగా, కరెంట్ నిలిచిపోతుందనే ఆందోళన అవసరం లేదనే మాట కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. భూసేకరణ విషయంలో కోర్టు స్టే ఇచ్చిందనే విషయంపై కలెక్టర్‌తో సంప్రదించి ఆ వివాదాన్ని పరిష్కరింపచేశాము. ఈ పని ఆగకుండా చూసే విధంగా పనులు జరుగుతున్నాయనే విషయాన్ని కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.12.30

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడే మాకు తెలిసే తప్పులు జరుగుతున్నాయని చెబుతున్నారు. నీళ్లు వదలడం ఒక తప్పు. ఒక సంవత్సరం వర్షం పడకపోయినా కూడా కెటిపియస్ నడవాలనే జ్ఞానంతో నీళ్లు వదిలారు. నేను కూడా ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు నీళ్లు వదిలాను. వదిలితే next year వర్షాలు లేకపోయినా కూడా కెటిపియస్‌కు మంచి నీళ్లకు ఇబ్బంది లేకుండా వదలాలనే జ్ఞానం లేకుండా వదిలి ఈరోజు మాకు తెలిసే వదిలేశాం, కాబట్టి ఇప్పుడు డెడ్ స్టోరేజి నుంచి లిఫ్ట్ చేసి మంచి నీళ్లను ఇస్తున్నాం, గోదావరి నుంచి లిఫ్ట్ చేసి మేం కెటిపియస్‌ను నడుపుతాం, దానిని ఏ రకంగానైనా బరితెగించి మా ఇష్టం వచ్చినవట్లుగా చేసుకుంటామని అంటే ఏం చెబుతాం?

MR.SPEAKER: Do not use such extreme words.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అందుకనే జరిగిన దానిని సమర్థించుకోవడానికి కూడా ప్రభుత్వానికి ఒక మార్గం, పద్ధతి ఉండాలి. తప్పు చేసి, దాని గురించి తప్పు చేశారు కాబట్టి ఈ రకమైన పరిస్థితి వచ్చింది. అందువల్ల దానిని సరైన పద్ధతిలో సక్రమంగా చేసుకోమని మేం చెబితే కూడా దానిని మంత్రిగారు వినకుండా మేం రెవ్యూ చేస్తున్నాము, డెడ్ స్టోరేజి నుంచి లిఫ్ట్ చేసి రెండు రోజులకొకసారి పాల్వంచ, కొత్తగూడెంలకు నీళ్లు ఇస్తాం, గోదావరి నుంచి లిఫ్ట్ చేసి తీసుకొచ్చి కెటిపియస్ కెనాల్‌ను నడుపుతాం, నష్టమొచ్చినా పరవాలేదంటే, నాశనమైనా పరవాలేదనే ధోరణికి పోతే మేం చేయగలిగిందేమీ లేదు.

SRI PONNALA LAKSHMAIAH: Sir, these are very sweeping remarks by the Hon'ble Member who worked as the Minister for Irrigation. I totally disagree with him. This Government does not have any such philosophy or any such type of working as is being projected on the Floor of the House. I am very categorically saying that it is a decision made taking everything into consideration. We could save almost to the extent of Ac.9 lakh in rabi in Godavari delta by taking all these things into consideration. We have done a calculated job. It is not the intention of this Government to stop water. We are taking all the measures to see that water is supplied to KTPS and it will not be stopped.

ప్రశ్న నెం.143(1758)

MR.SPEAKER: Question No. 143(1758) is postponed at the request of the Member. Question No.1363, Minister for Endowments.

## భారతీయ స్టాంపుల చట్టానికి సవరణ

ప్రశ్న నెం . 186 (1363)

సర్వశ్రీ డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి(మైదుకూరు), ఇ. ప్రతాప రెడ్డి(శ్రీశైలం) – గౌరవనీయులైన దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) బహుళ రిజిస్ట్రేషన్లను, నియంత్రించేందుకు భారతీయ స్టాంపు చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా ;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి(శ్రీ గాదె వెంకట్ రెడ్డి) :**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. ప్రభుత్వం బోగస్ రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి గాని, తెలియని ప్రాపర్టీలు రిజిస్ట్రేషన్ చేయడం వంటి వాటి మీద గాని చాలా నిర్ణయాలు తీసుకున్నది, కాని బహుళ రిజిస్ట్రేషన్ విధానం గురించి మాత్రం చర్యలు తీసుకోలేదు. ఒక డెవలపర్ గాని, ఒక రియల్ ఎస్టేట్ ఫెలో గాని ఒకటే ప్లాటును నలుగురైదుగురికి అమ్ముతున్నారు. ఇ.సిలో రాకుండా మేనేజ్ చేస్తూ అమ్ముతున్నారు. ఇటువంటి సంఘటనలు హైదరాబాదులో చాలా ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల మీ ద్వారా మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే ఇప్పటికైనా బహుళ రిజిస్ట్రేషన్‌లు ప్రివెంట్ చేయడానికి భారత స్టాంపు చట్టాన్ని సవరించేందుకు ప్రయత్నం చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు బహుళ రిజిస్ట్రేషన్‌లు, fraudulent registrations జరుగున్నాయని చెప్పిన విషయం వాస్తవం. Especially so far as Hyderabad is concerned, these are very many. అందువల్ల దీని గురించి చర్యలు తీ సుకోవడానికి రిజిస్ట్రేషన్ యాక్ట్‌లో there is no such specific provision for that. But we are contemplating to bring some amendment to rules so far as registration is concerned. So far as Stamp Act is concerned, there is no proposal to amend the Stamp Act. It is a Central Act. They are thinking of making some kind of amendment to the Stamp Act. It will be communicated to the Government. We will examine exactly as to what is to be done and what is not to be done, whether they accept it or not.

MR.SPEAKER: Now, we will go to Short Notice Questions. Question No.1459, Minister for Major and Medium Irrigation.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.186-A (1459)

Sri A.Amarnath Reddy and Sri G.Srikanth Reddy (Rayachoti) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that the works of Handri Neeva Sujala Sravanthi (HNSS) Phase-II are going on at snails pace;
b) what is the budget sanctioned till today;
c) whether it is also a fact that due to non payment of bills on time, the contractors have stopped the irrigation works in middle; taken up as a part of Galeru Nagari, Handri Neeva Project in Kadapa District; and
d) if so, specific steps to be taken by the Government to resume the works; and the time by which the said project will be completed?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) No, Sir.
b) Budget for Handri Neeva Sujala Sravanthi for 2009-10 is Rs.969.00 crores.
c) No, Sir.
d) The works are in progress. They are programmed to be completed as follows:

| | | |
|---|---|---|
| a) GNSS Phase-I works | : | 2011-2012 |
| b) GNSS Phase-II works | : | 2013-2014 |
| c) HNSS Phase-I works | : | 2011-2012 |
| d) HNSS Phase-II works | : | 2013-2014 |

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డిః అధ్యక్షా, అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతుందని ప్రతి ఒక్కరం అనుకుంటాము. దీనిపైన మనం ఒక ప్రణాళికను రూపొందించుకొని త్వరగా ప్రాజెక్టును పూర్తి చేయకపోతే తప్పనిసరిగా అనంతపురం జిల్లా ఎడారిగా మారే అవకాశమున్నది. రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలలో అత్యల్ప తక్కువ వర్షపాతముంటుంది. దేశంలో రాజస్థాన్ తర్వాత అత్యల్ప తక్కువ వర్షపాతమున్న దాంట్లో ఈ ప్రాజెక్టును డిజైన్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టును 2010 సంవత్సరంలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు ఆచరణలో లేదు. ఎట్టి పరిస్థితులలో కూడా ఫస్ట్ ఫేజ్‌లో ఉన్న 216 కిలో మీటర్లను పూర్తి చేస్తే మొదటి విడతగా మూడు రిజర్వాయర్లు వస్తాయి. మూడు రిజర్వాయర్లు నిండితే దగ్గర దగ్గరగా రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వవచ్చును. అందువల్ల కనీసం ఆరు నెలల్లో సంబంధిత ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుంది.

అదే విధంగా రెండవ ఫేజ్ 338 కిలో మీటర్లు ఉన్నది. టోటల్‌గా ఈ ప్రాజెక్టు ఆయకట్టును ఆరున్నర లక్షల ఎకరాలకు డిజైన్ చేశారు. ఇప్పటివరకు టోటల్ ప్రాజెక్టు కాస్టు రూ.6,800 కోట్లు అయితే కేవలం రూ.4, 600 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. సుమారు 62% వర్క్ కంప్లీట్ అయింది. Rest of the works గత సంవత్సరం నుంచి చాలా స్లోగా జరుగుతున్నాయి. చాలా చోట్ల కాంట్రాక్టర్లు పనులు

ఆపేసి వెళ్లిపోవడం కూడా జరుగుతున్నది. ఆ విధంగా ఎందుకు వెళ్లిపోతున్నారనేది కూడా తెలియడం లేదు. వారికి బిల్లులు చెల్లించడంలో ఆలస్యం చేయకుండా త్వర త్వరగా చెల్లిస్తే బాగుంటుంది.

అదే విధంగా పదకొండు రిజర్వాయర్లు వస్తున్నాయి. ఈ పదకొండు రిజర్వాయర్లన్నీ కరవు ప్రాంతంలో ఉన్నవే. ఈ జిల్లాలలో చుట్టరికంగా వచ్చినట్లు ఎప్పుడో వర్షాలు వస్తాయి గాని ఎక్కువగా కరవుతో అల్లాడుతున్న ప్రాంతాలవి. దాంట్లో గొల్లపల్లి రిజర్వాయరు, మార్ల రిజర్వాయరు, చెర్లపల్లి రిజర్వాయరు, శ్రీనివాసపురం రిజర్వాయరు, అడివిపల్లి, చిప్పల్లి. దీంట్లో పెలిగల్లి ప్రాజెక్టు ఒకటి పూర్తి అయినది. దానికి కూడా మూడు టి.యం.సిల నీటిని ఈ కెనాల్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు ఏడు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశముంటుంది. ఒక్క అనంతపురం జిల్లాలోనే మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లివ్వడం జరుగుతుంది.

అదే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా త్రాగు నీటి సమస్య ఈ కెనాల్‌కు ఆనుకొని ఉన్న పట్టణాలలోఉన్నది. ఇది పూర్తి అయితే అన్ని పట్టణాలకు నీళ్లిచ్చే అవకాశముంటుంది. ముఖ్యంగా మదనపల్లి, రాయచూర్ వంటి పట్టణాలకు కూడా నీళ్లిచ్చే అవకాశముంటుంది. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం భరోసా కల్గించలేకపోతుందో ఏమో తెలియడం లేదు గాని కాంట్రాక్టర్లు చాలా చోట్ల పనులు మధ్యలోనే ఆపేసి వెళ్లిపోతున్నారు. ఈ ప్రాజెక్టు మాత్రం మాకు గుండెకాయ లాంటిది. కరవు ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు ఇదొక వెలుగులాంటిది. ఈ ప్రాజెక్టును 2013-14 సంవత్సరంలో ఫేజ్–I & II పూర్తి చేస్తామంటున్నారు. ఇది ఎట్టి పరిస్థితులలోను ఇన్ టైమ్‌లో కంప్లీట్ చేయడానికి మంత్రిగారు కృషి చేస్తారని మేము అనుకుంటున్నాం. ఎట్టి పరిస్థితులలోను ఒక భరోసా కల్గించే విధంగా ప్రాజెక్టును కంప్లీట్ చేస్తాము, దానికి మేం నిధులు మంజూరు చేస్తామని చెబితే బాగుంటుంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి. దగ్గర దగ్గరగా ముప్పై నగరాలు అంటే అనంతపురం జిల్లా నుంచి తీసుకుంటే ధర్మవరం, మదనపల్లి ఖదిరి, రాయచోటి, గుంతకల్లు, హిందూపురం, మడకసిర వంటి ప్రాజెక్టులున్నాయి. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తే అన్ని పట్టణాలకు మేలు జరుగుతుంది.

అదే విధంగా ఎలక్ట్రికల్ వర్క్స్ కూడా చాలా స్లోగా జరుగుతున్నాయి. ఇక ల్యాండ్ అక్విజిషన్ తీసుకుంటే ఇరవై రెండు వేల ఎకరాలు టోటల్‌గా వాళ్లకు రిక్వైర్‌మెంట్ ఉంటుంది. టోటల్‌గా ఎన్ని ఎకరాలు ఇప్పటివరకు చేశారన్నది కూడా తెలియడం లేదు. చాలా చోట్ల రైతులకు డబ్బులు చెల్లిస్తామని కెనాల్స్ కూడా తవ్వడం జరిగింది. వాళ్లకు ఇంతవరకు పేమెంటు ఇవ్వలేదు. కనుక వీటన్నింటిని మంత్రిగారు క్షుణ్ణంగా పరిశీలించి ప్రాజెక్టును పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మ.12.40

శ్రీ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి: అధ్యక్షా, హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా ఇప్పటికే అనంతపురం జిల్లాలోని కొన్ని చెరువులకు ప్రభుత్వం నీళ్లు ఇవ్వడం జరిగింది. ఆయకట్టుకు గాకుండా, మరిన్ని చెరువులకు అంటే, ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ధర్మవరం అని కూడా వుంది. కానీ ధర్మవరం లో హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు కాలువ ద్వారా నీళ్లు వెళ్లడం లేదు. అదేవిధంగా జిల్లాలోని మడకశిర మరియు హిందుపురం ప్రాంతాల్లోని కొన్ని చోట్ల హెచ్.ఎన్.ఎస్.ఎస్. ద్వారా చెరువులకు నీళ్లు నింపడానికి ప్రతిపాదనలను ప్రభుత్వం చేసింది. గతంలో దివంగత ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు హిందూపురం పర్యటన

కు వచ్చినప్పుడు కూడా ఈ విధంగా హామీని వారు ఇవ్వడం జరిగింది. ఆరున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లిస్తామని ప్రభుత్వం ఆ సందర్భంగా చెప్పడం జరిగింది. దానిలో భాగంగానే, నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టాలని చెబుతూ, మరొకసారి వారికి సభాముఖంగా మీద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి) : అధ్యక్షా, హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో ఎనిమిదవ మరియు తొమ్మిదవ ప్యాకేజ్‌లు వున్న పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించి, కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్‌లైన్‌ను మార్చే ఆలోచనను చేస్తోందా? ఈ మధ్య కాలంలో ఆ ఆలోచన, ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వున్నట్టుగా మా దగ్గర సమాచారం వుంది. దానికి మంత్రిగారు సమాధానం చెప్పవలసివుంది.

రెండవదేమిటంటే, హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కాలువ త్రవ్వకాల్లో భూములు కోల్పోయిన రైతులకు చాలా మందికి ప్రభుత్వం ఇంతవరకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. అనంతపురం జిల్లాలో ఎంత మంది రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించింది? ఇంకా ఎంత మంది రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం బకాయిలున్నాయి? వాటి వివరాలను తెలియజేయవలసిందిగా నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

మూడవ విషయమేమిటంటే, జిల్లాలో తొంభై ఎనిమిది వేల ఎకరాల ఆయకట్టుకు 2008, డిశెంబర్ మాసంలోపే నీళ్లు ఇస్తామని ప్రభుత్వం తెలియజేసింది. ఇప్పటికి దాదాపు రెండు సంవత్సరాల కాలం గడిచింది. ఇప్పటి వరకు ఒక చుక్క నీటి బొట్టును కూడా ఇవ్వని మా ట వాస్తవమా? ఎంత కాలంలోపల అనంతపురం జిల్లాకు నీళ్లను హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం నీళ్లను విడుదల చేస్తుందో, తెలియజేయవలసిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు, సర్వశ్రీ శ్రీకాంత్ రెడ్డి గారు, వెంకటరామిరెడ్డి గారు మరియు పల్లె రఘునాథరెడ్డి గారు కొన్ని అనుబంధ ప్రశ్నలను అడిగారు. ఈ పనులు త్వరితగతిన పూర్తిచేసి, వెనుకబడిన అనంతపురం జిల్లాకు హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వాలనే విషయంలో సభ్యుల అభిప్రాయంతో ఏకీభవిస్తూనే, ఆ దిశలోనే ఈ పథకం గానీ, నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం ఆ పథకానికి కేటాయించిన బడ్జెట్ మరియు ఖర్చు చేసిన మొత్తాలను ఒకసారి పరిశీలించినట్లైతే ప్రభుత్వ ప్రాధాన్యత చాలా స్పష్టంగా మీకు తెలుస్తుంది.

2004-05వ సంవత్సరం బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.11.00 కోట్లను కేటాయిస్తే, ఆ సంవత్సరం కాలంలో రూ.45.00 కోట్ల పనులు ఆ జిల్లాలో జరిగినాయి. 2005-06వ సంవత్సరానికి ఆ పథకానికి రూ.46.50 కోట్ల నిధులను బడ్జెట్‌లో ప్రతిపాదిస్తే, రూ.183.00 కోట్ల పనులు ఆ పథకం క్రింద జరిగినాయి. 2006-07వ సంవత్సరానికి రూ.253.00 కోట్ల మేరకే పనులు జరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తే, రూ.415.00 కోట్ల పనులు జరిగినాయి. అదే విధంగా 2007-08వ సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపు

రూ.925.00 కోట్లైతే, రూ. 900.00 కోట్ల పనులు జరిగితే, 2008-09వ సంవత్సరంలో రూ.1165.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపు అయితే, రూ.1364.73 కోట్ల పనులు జరిగినాయి. 2009-10వ సంవత్సరంలో రూ.1009.00 కోట్లను బడ్జెట్‌లో కేటాయిస్తే, రూ.1051.00 కోట్ల పనులు జరిగినట్టుగా ప్రభుత్వం వద్ద రికార్డు నమోదైంది.

అంటే, ఈ కరువు ప్రాంతానికి త్వరితగతిన నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో, కేటాయింపులకు భిన్నంగా పనులు జరిగే మేరకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు ఫేజ్-1లో రూ. 2489.00 కోట్ల పనులకు గానూ, రూ. 2118.00 కోట్ల పనులు అంటే దాదాపు 85% పనులు పూర్తయినాయి. తప్పనిసరిగా 2011-12వ సంవత్సరం నాటికి ఈ పనులను పూర్తిచేయాలనే సంకల్పంతో కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ఫేజ్-2 లో రూ.4099.00 కోట్ల పనులకు గాను రూ. 1950.00 కోట్ల పనులు అంటే దాదాపు 48% పనులు పూర్తయినాయి. అది కూడా, పెండింగ్ బిల్లుల విషయంలో ఇప్పటివరకు కొంత ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కొన్నా, ఆగష్టు చివరి మాసం వరకు కూడా బిల్లుల పేమెంట్‌ను ప్రభుత్వం చేసింది. ఈమధ్యనే దాదాపు వంద కోట్ల రూపాయల పేమెంట్లు కూడా జరిగినాయి. తరువాత ఫేజ్-1 మరియు ఫేజ్-2 లో మరి కొన్ని బిల్లుల పేమెంట్ చేయాల్సివుంది. తప్పనిసరిగా త్వరలోనే పేమెంట్ చేసి,పనులు పురోగతిలో వుండేలాగ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా ల్యాండ్ అక్విజిషన్ విషయంలో ఫేజ్-1 లో మొత్తం 14,968 ఎకరాల భూమికి గాను 12,356 ఎకరాల భూమిని ఇప్పటికే ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. అంటే 83% గా నమోదు కాబడింది. అట్లాగే, ఫేజ్-2 లో దాదాపు 26,000 ఎకరాల భూమికి అక్విజిషన్ ఇస్తే, 7,781 ఎకరాల భూమి అంటే 24% గా నమోదైంది.

ఈ విధంగా పనులు కొనసాగుతున్నాయి. రెండవ ఫేజ్ పనులు 2011-12వ సంవత్సరం నాటికి పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అదేవిధంగా ఈ పథకంలో లేని చెరువులు, గుంటలను కూడా నీటితో నింపాలనే కోరికను గౌరవ సభ్యులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ విధంగా చేపడుతున్న పనులన్ని పూర్తయినాక, అవకాశాల మేరకు, వీలైనంత మేరకు చెరువులకు, గుంటలకు నీటిని నింపేందుకు ప్రభుత్వం ఎప్పుడు కూడా వెనకంజ వేయదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు, శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు పుట్టపర్తి పరిధిలోని ఎనిమిది మరియు తొమ్మిదవ ప్యాకేజి విషయంలో స్పష్టమైన అంశాన్ని, అలైన్‌మెంట్ ఛేంజ్ అంశాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం నా వద్ద..........ఇప్పుడే సమాధానం వచ్చింది. విషయమేమిటంటే, పుట్టపర్తి దగ్గర, ''Due to problem of Airport, Satya Sai Trust raised the issue of change of land alignment. The issue was examined by a Committee headed by Advisor, Rayalaseema along with Engineer-in-Chief and Chief Engineer, C.D.O''. ఇంకా అందులోని పూర్తి ఫైండింగ్స్‌పై నాకు ఇప్పటి వరకు సమాచారం లేదు. వచ్చినవెంటనే గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

అదే విధంగా అనంతపురం జిల్లాకు సంబంధించిన పేమెంట్స్ విషయంలో మొదటి ప్రశ్నకు సమాధానంగా చెప్పడం జరిగింది. ఇది ఎప్పటి లోపల పూర్తిచేస్తారని గౌరవ సభ్యులు అడిగారు. దీన్ని 2011-

12వ సంవత్సరం నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలనే సంకల్పంతోటి పనులను ఈ ప్రభుత్వం చేయిస్తుందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్టుగా 2011-12వ సంవత్సరం నాటికి ఈ పథకాన్ని ప్రభుత్వం పూర్తిచేసినట్లైతే మేము ప్రతి ఒక్కరం మంత్రిగారిని అభినందిస్తాం. తప్పనిసరిగా ప్రతి ఇంటిలో మంత్రిగారి ఫోటో కూడా వుంచుకుంటాం. దయవుంచి ఈ ప్రాజెక్టుకు ప్రియారిటీని ఇచ్చి, ఆయన చెప్పిన విధంగా చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు పనులను అమలు చేయాలి. ఒకవేళ డిస్ట్రిబ్యూటరీస్ కనుక అక్కడక్కడ ఆలస్యం అయ్యే అవకాశం వుంటే, కనీసం మైన్ కెనాల్ పనులనైనా కంప్లీట్ చేసినట్లైతే, త్రాగునీటి సమస్యనైనా, ఎందుకంటే పట్టణాలల్లో త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా వుంది. కాబట్టి మైన్ కెనాల్‌ను పూర్తిచేసినట్లైతే, త్రాగునీటి సమస్యకు పరిష్కారమైనా దొరకుతుంది. ఎట్టిపరిస్థితుల్లోనైనా మంత్రిగారు గానీ, ప్రభుత్వాధికారులుగానీ అనుకున్న సమయానికి ప్రాజెక్టు పనులను పూర్తిచేసినట్లైతే, అంతకన్నా సంతోషించదగ్గ విషయం మరొకటి వుండదు. కరువు ప్రాంత ప్రజలు కూడా నిత్యం ప్రభుత్వాన్ని మరియు మంత్రిగారిని పొగడ్తలతో కొనియాడుతారని ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: సార్, గాలేరు-నగరి విషయం కూడా మీకు తెలుసు. అదే విధంగా తిరుపతి దగ్గర బాలాజీసాగర్, పద్మసాగర్, శ్రీనివాససాగర్, వేణుగోపాలసాగర్. అవి అయిన తరువాత వేపగుంట సాగర్ మరియు అడవిపుత్తూరు సాగర్ వున్నాయి. వేపగుంట సాగర్, అడవిపుత్తూరు సాగర్‌ను అభివృద్ధి పరుస్తోంది ఈ ప్రభుత్వం. కానీ, ఈ ప్రక్క వర్షాలు పడడం లేదు. జీరో పర్సంట్ వర్షపాతం నమోదౌతోంది. ఎందుకంటే ఇక్కడ, తిరుపతి ప్రక్కన ల్యాండ్ కాస్ట్ పెరిగిపోయింది. ఎయిర్‌పోర్ట్ పడుతోందని ల్యాండ్‌ను ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. గవర్నమెంటేమో ఎకరా భూమికి ఐదారు లక్షలకు మించి ఇవ్వడం లేదు. కాబట్టి ఆ వివాదంతో అక్కడ కాలువల పనులు పూర్తికాలేదు. రెండవ విషయమేమిటంటే, తిరుమల కొండల క్రింద టన్నెల్‌ను త్రవ్వవలసి వుంది. దాదాపు రూ. 1500.00 కోట్ల విలువైన టన్నెల్స్‌ను త్రవ్వవలసివుంది. అవి కాంట్రాక్టుతో పనిలేదు. తిరుపతికి నీళ్లు రావాలంటే కడప జిల్లా నుంచే రావల్సివుంది. రాజంపేట నుంచి అక్కడకు నీళ్లు రావల్సి వుంటుంది. అక్కడ వర్క్సేమో **టైలె అండర్** చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులకేమో పనులను చేయడం లేదు. దానివల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం లేదు. మూడవ విషయం ఏమిటంటే, ఈ పనులను ఎప్పటిలోగా ప్రభుత్వం మొదలు పెడుతుంది. తరువాత హంద్రీ-నీవా సుజల స్రవంతి విషయంలో కూడా రైతులకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. ప్రభుత్వం ఎప్పటిలోగా నష్టపరిహారాన్ని ఇస్తుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. మరియు స్పెషల్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని కారణాన వారు పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. వారికి బిల్లులను ఎప్పటిలోగా చెల్లిస్తారు, రైతులకు నష్టపరిహారం ఎప్పటిలోగా ప్రభుత్వం ఇస్తుంది, అదేవిధంగా ఈ గాలేరు-నగరి వరుస క్రమంలో బాలాజీ సాగర్, శ్రీనివాససాగర్, పద్మసాగర్, వేణుగోపాల్‌సాగర్, టన్నెల్ పనులను ఎప్పటిలోగా త్రవ్వుతారో తెలియజేయాల్సిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీకాంత్ రెడ్డి ప్రధానకాలువ పనులనైనా త్వరగా పూర్తి చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించమని కోరుతున్నారు. ఈ త్రాగునీటి అవసరాలతోపాటు తప్పనిసరిగా 2011-12వ సంవత్సరంలో నేను ఇంతకు ముందు చెప్పినట్టుగా, పథకాన్ని పూర్తిచేయాలనే ప్రభుత్వ

సంకల్పంతోటే, ప్రతి నెల పనులను సమీక్షిస్తూ, అవసరమైన నిర్ణయాలను ప్రభుత్వం పనులను పూర్తిచేయడానికి తీసుకుంటుందనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు, శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు గాలేరు-నగరి రిజర్వాయర్ గురించి, టన్నెల్ గురించి మరియు ఇతర కార్యక్రమాల గురించి కూడా ప్రస్తావించారు. ప్రతిసారి వీటిని రివ్యూచేసి పనులు త్వరితగతిన పూర్తిచేయడానికి మేము మొదటగా నిర్ధారించిన లక్ష్యం మేరకే చేయడానికి ప్రయత్నం జరుగుతుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రైతులకు నష్టపరిహారం మరియు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు విషయాలను గౌరవ సభ్యులు ప్రస్తావించారు. రైతులకు నష్టపరిహారం మరియు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు విషయంలో, ఆగస్టు మాసం చివరి పెండింగ్‌లో వున్న కాంట్రాక్టర్లకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లుల చెల్లింపు పూర్తయిందనే విషయాన్ని నేను ఇంతకు ముందే తెలియజేశాను. మరి కొద్దిరోజుల్లో మిగితా పెండింగ్ బిల్లులకు కూడా పేమెంట్ చేసే అవకాశాలు తప్పనిసరిగా ప్రభుత్వం తీసుకుంటుందని, పనులు నిలిచిపోకుండా, పనులు నడిచే విధంగా ప్రభుత్వ చెల్లింపులు మరియు ప్రభుత్వ విధాన నిర్ణయాలుంటాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ప్రొద్దుటూరు నియోజక వర్గంలో రాజుపాలెం గ్రామానికి నీటి సరఫరా పథకం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 186-బి (1531-బి)

శ్రీ ఎం.లింగారెడ్డి – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారా;

అ) ప్రొద్దుటూరు సమీపాన గల రాజుపాలెం, రాజుపాలెం మండలంలోని ఇతర గ్రామాలకు సమగ్ర నీటి సరఫరా పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు వాగ్దానం చేసిన విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఆ) అయితే, ప్రభుత్వం ఎప్పటిలోగా నిధులను మంజూరు చేస్తుంది; ఎప్పటిలోగా పనిని ప్రారంభిస్తుంది;

ఇ) ఆ వివరాలేమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సమాధానం (శ్రీ పినిపే విశ్వరూప్):**

అ) అవునండి.

ఆ) నిధుల లభ్యత ఆధారంగా మంజూరు చేసే విషయాన్ని పరిశీలించడమవుతుంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మ.12.50

శ్రీ ఎం. లింగా రెడ్డిః అధ్యక్షా, నా నియోజక వర్గంలోని రాజుపాలెం మండలంలో సమగ్ర మంచినీటి సరఫరా పథకానికి తేదీ 24.01.2009 న అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు పబ్లిక్ మీటింగ్‌లో ఆ మండలంలోని ఒకటి, రెండు గ్రామాలు తప్ప అన్ని గ్రామాలకు కలిపి సమగ్ర మంచినీటి సరఫరా పథకాన్ని రూ. 9 కోట్లతో ప్రకటించడం జరిగింది. ఇప్పటికి సుమారుగా సంవత్సరం ఆరు నెలలు అయింది. ఆ నిధులు విడుదల చేస్తూ ఇంత వరకు జీఓ కూడా విడుదల చేయలేదు. ఫ్లోరైడ్ ఉంది, ఇక్కడ బోర్లు అన్ని కూడా ఎండిపోయాయి. కొత్త బోర్లు వేసిన కూడా ఆ బోర్లులలో నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ఆ మండలంలోని త్రాగునీటి స్కీమ్స్ అన్ని కూడా failure అయిపోయాయి. నీళ్లలో జౌకులు (నలకలు) ఉన్నాయి, నీళ్ల త్రాగడానికి పనికి రావు. ఇప్పటికే ఆ మండలంలోని కొర్రపాడు, చిన్న సెద్దిపల్లె, పొట్టిపాడు గ్రామాలకు ప్రొద్దుటూరు సమీపాన గల పెన్నానది నుంచి పైపులైన్ ద్వారా నీళ్లు అందించడం జరుగుతుంది. స్థానికంగా ఉన్నటువంటి సోర్స్ పనికి రాదు. కాబట్టి, పెన్నానది నుంచి రాజుపాలెం మండలానికి రూ. 9 కోట్లు ఎప్పుడు మంజూరు చేస్తారు? ఎప్పటిలోగా అది పూర్తి చేస్తారు? అంతేకాకుండా ఇప్పుడు పెన్నానది కూడా ఎండిపోయింది. మరి ఈ మండలానికి సంబంధించినటువంటి, ఇప్పటికే మూడు గ్రామాలకు ఉన్నటువంటి ఆ స్కీమ్స్‌తో పాటు ఇది మంజూరు చేస్తే మిగితా అన్ని గ్రామాలకు కూడా అక్కడి నుంచే నీళ్లు రావాలి. కాబట్టి, ప్రొద్దుటూరు మండలంలో ఇంకా చాలా గ్రామాలకు పెన్నానది లోనే సోర్స్ ఉంది. మైలవరం రిజర్వాయర్ కట్టినప్పటి నుంచి నీరు పారక, ఏరు అంతా ఎండిపోయి మొత్తం పట్టణంతో పాటు నా నియోజక వర్గానికి ఎక్కడా మంచినీళ్లు వచ్చే పరిస్థితి లేదు. గత నెలలో ముఖ్యమంత్రి గారి దగ్గర రెవ్యూ మీటింగ్ జరిగినప్పుడు కూడా 2 టి.ఎం.సి., నీటిని అవుకు రిజర్వాయర్ మైలవరానికి, గండికోటకు తెప్పించి 2 టి.ఎం.సి., నీటిని పెన్నానదికి వదలి, నా నియోజక వర్గంతో పాటు జమ్మలమడుగు మునిసిపాల్టీకి గాని, కమలాపురంలో కూడా కొన్ని గ్రామాలు ఉన్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీకు సంబంధించినటువంటి సోర్స్ అన్ని కూడా పెన్నానదిలో ఉన్నాయి, దానికి 2 టి.ఎం.సి., నీటిని వదలమని ముఖ్యమంత్రి గారిని కూడా రెవ్యూ మీటింగ్‌లో నేను అడిగాను.

MR. SPEAKER: Please conclude. Direct గా క్వశ్చన్స్ అడగండి.

శ్రీ ఎం. లింగా రెడ్డిః అధ్యక్షా, రెండు విషయాలు. మాకు రూ. 9 కోట్ల నిధులు ఎప్పుడు మంజూరు చేసి, ఎప్పుడులోగా అది పూర్తి చేస్తారు? అది చేసినా కూడా సోర్స్ అక్కడ లేదు. కాబట్టి పెన్నానదిలోకి 2 టి.ఎం.సి., ల నీరు ఎప్పుడు వదలుతారు? ఆ రెండు విషయాలపైన స్పష్టమైనటువంటి హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పినిపే విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు దివంగత నాయకులు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు హామీ ఇచ్చిన సంగతిని మేము వాస్తవంగా ఒప్పుకోవడం జరిగింది. రాజుపాలెం మండలంలో త్రాగు నీటి సరఫరా ఈ విధంగా ఉంది. రాజుపాలెం మండలంలో మొత్తం 25 జనవాసాలు కలవు. ఈ మండలంలో 105 చేతి పంపులు మరియు 22 PWS schemes ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం మండలంలో రూ.50,60,000 లతో 7 జనావాసాలలో చేపట్టినటువంటి 7 PWS schemes పనులలో 5 పనులు పూర్తి అయ్యాయి. మిగితా రెండు పనులు 2010 మార్చి నెలకు పూర్తి చేస్తాం. అదేవిధంగా ఈ ప్రొద్దుటూర్ నియోజక వర్గంలో రాజుపాలెం మండలంలో CPW schemes కోసం ప్రతిపాదన పరిశీలనలో ఉంది. పెన్నానది నందు ఊట బావి ద్వారా 22 జనావాసాలలో 25,852 జనాభాకు ప్రపంచ బ్యాంక్

నిధుల సహకారంతో రూ. 9 కోట్ల అంచనాతో పరిశీలనలో ఉంది. పెన్నానదిలో సోర్స్ ఎండిపోయిందని మీరే చెబుతున్నారు. పెన్నానదిలో నీళ్లు అన్నది ఇరిగేషన్ మంత్రి గారు చెప్పాలి. తప్పనిసరిగా మీరు చెప్పిన సోర్సెస్‌ను పరిశీలించి అది సోర్స్ కరెక్ట్ అయితే మాత్రం తప్పనిసరిగా ప్రపంచ బ్యాంక్ వచ్చిన నెలలో ఫైనల్ చేస్తుంది. కాబట్టి, తప్పనిసరిగా 9 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకులో సోర్స్ కరెక్ట్ అయితే మాత్రం తప్పనిసరిగా తీసుకొని గౌరవ దివంగత నాయకులు రాజశేఖర రెడ్డి గారు ఇచ్చినటువంటి మాటను తప్పనిసరిగా నిలబెట్టుతామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎం. లింగా రెడ్డిః అధ్యక్షా, పరిశీలించడమనేది రొటీన్‌గా చెప్పే మాట కాదు అది.

మిస్టర్ స్పీకర్ః మీరే నీళ్లు లేవు అని అన్నారు. మరల డబ్బులు శాంక్షన్ చేయమని అంటున్నారు.

శ్రీ ఎం. లింగా రెడ్డిః అధ్యక్షా, నేను అనేది అది తప్పదు సార్, ఎట్టి పరిస్థితుల్లో పెన్నానది నుంచి నీళ్లు రావాలి. దానికి 2 టి.ఎం.సి.,ల నీళ్లు కావాల్సిందే. రెండు జరగాల్సిందే సార్. ఎందుకంటే అక్కడ నీళ్లు లేవని చెప్పి వేరే చోట వేయడానికి కూడా లేదు. నా మనవి ఏమిటంటే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు కొన్ని వేల మంది పాల్గొనటువంటి బహిరంగ సభలో ఇచ్చినటువంటి హామీ సార్ అది. పరిశీలించడం కాదు సార్ అది, మీరు నిధులు ఎప్పుడు ఇస్తారు, జీఓ ఎప్పుడు ఇస్తారు అది స్పష్టంగా చెప్పమనండీ సార్.

శ్రీ పినిపే విశ్వరూప్ ః అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఇచ్చినటువంటి మాటను తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుంది. దానిలో ఏవిధమైన తేడా లేదు. కాని, అక్కడ సోర్స్ లేదు కాబట్టి వర్ల్డ్ బ్యాంక్ నార్మ్స్ ప్రకారం సోర్స్ లేకుండా అక్కడ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇస్తారో, లేదో ........

MR. SPEAKER: Please examine.

శ్రీ పినిపే విశ్వరూప్ ః అధ్యక్షా, తప్పనిసరిగా పరిశీలించి, వారి నియోజక వర్గానికి ఏదో విధంగా రూ. 9 కోట్లు శాంక్షన్ చేస్తాం.

ప్రత్యేక ప్రస్తావనలు

MR. SPEAKER: Ramulu Garu, you want to make special mention ?

శ్రీ పి. రాములుః అధ్యక్షా, ఈ స్పెషల్ మెన్షన్‌కు మంత్రి గారి నుంచి జవాబు వస్తుందా?

మిస్టర్ స్పీకర్ః రాదు.

శ్రీ పి. రాములుః అధ్యక్షా, రానప్పుడు ఎందుకు సార్ ?

MR. SPEAKER: Thank you for saving time. Yes, Ranga Reddy Garu……

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పటికే ఈ రబీ పంటకు సంబంధించి వరి ధాన్యం, 40 శాతం వరి పొలాలు అంతా కూడా కోసి ఆ ధాన్యం మొత్తం మార్కెట్ యార్డ్‌లోకి తీసుకొచ్చి పోసుకోవడానికి అమ్ముకోవడానికి రైతులంతా కూడా ప్రయత్నం చేస్తుంటే ధాన్యం కొనే దిక్కులేదు. ట్రేడర్స్ కొనడం లేదు. ఇప్పటి వరకు IKP Centers ఎక్కడా ఓపెన్ చేయలేదు. సివిల్ సప్లయ్స్ గాని, మార్క్‌ఫెడ్ గాని ఈ ప్రభుత్వ సంస్థలు ఇంతవరకు ధాన్యం ఖరీదు చేయడానికి రంగంలోకి దిగలేదు. రైతుల చాలా ఆందోళన, ఆవేదన చెందుతున్నారు. నిన్న మా మిర్యాల గూడ మార్కెట్ యార్డ్‌లోకి పోయి చూస్తే 30 వేల క్వింటాళ్ల ధాన్యం రాసులు పోసుకొని 4, 5 రోజుల నుంచి అక్కడనే కాపలా కాసుకొని వండుకొని తిని అక్కడనే ఉండవల్సిన పరిస్థితి వున్నది. కల్లాలలో రాసులు పోసుకొని రైతులు అక్కడ కాపల ఉంటున్నారు. ఈ రోజు ప్రభుత్వం ప్రకటించినటువంటి కనీస మద్దతు ధర A-Gradeకు రూ.1,030 లు ప్రకటించారు. అదేవిధంగా C-Grade కు రూ.1,000 ప్రకటించారు. కాని, ఈ రోజు మార్కెట్‌లో చూస్తే రూ.900 ల లోపే ధాన్యం purchase చేయడం అనేది జరుగుతున్నది. ప్రభుత్వం యొక్క ప్రొత్సహంతో, వ్యవసాయ శాఖాధికారుల ప్రొత్సహంతో NLR అనే కొత్త రకం ధాన్యాన్ని పెట్టడం జరిగింది. నెల్లూరు సోనా మసూరి అని చెప్పి, గుంటూర్ జిల్లాలో 70 వేల హెక్టార్లలో ఈ రోజు ఆ పంట ఉన్నది. నల్గొండ జిల్లాలో 30 వేల హెక్టార్లలో ఆ పంట వేశారు. దానిని కొనే దిక్కు లేదు. ఇప్పటికే అనేకసార్లు అధికారుల దృష్టికి, జిల్లా కలెక్టర్ గారి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అయినా కూడా ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థలు రంగంలోకి దిగి purchase చేయడం లేదు. ట్రేడర్స్ ఖరీదు చేయడం లేదు. ట్రేడర్స్ ఏమి అంటున్నారంటే మాకు కావాల్సినటువంటి లెవీలు ఇవ్వటం లేదని లారీల నుంచి తీసుకొని వెళ్లడానికి, తర్వాత FCI గోదాములు అన్ని fullగా నిండి ఉన్నాయి. FCI గోదాములు ఖాళీ కాకుండా, మాకు పర్మిట్లు ఇవ్వకుండా, తర్వాత ఏమిటంటే relation కూడా కొద్దిగా నల్ల మచ్చ అనేది ఆ ధాన్యం పైన ఎక్కువగా ఉన్నదని అంటున్నారు. దానికి సంబంధించినటువంటి relaxation కూడా ఇవ్వాలి. కాబట్టి రైతులు అనేక కష్టాలు పడి, కరెంట్ కోతతో నీళ్లు రాక, నానాబాధలు పడి పంట పండించిన తర్వాత ఆ పంట ఈ రోజు మద్దతు ధరకు కొనక పోతే రైతుల పరిస్థితి ఏమిటి? చాలా ఘోరమైన పరిస్థితి ఉంది. లక్షలాది మంది రైతులు అవస్థలు పడుతున్నారు. వెంటనే .............

MR. SPEAKER: Yes, Minister Garu.

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, ఈ మద్దతు ధరకు సంబంధించి గత రెండు రోజుల క్రితం కూడా group of Ministers తో చర్చ జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. ముఖ్యంగా FCI సంబంధించినటువంటి Chief General Manager ను పిలిచి మాట్లాడడం జరిగింది. సెంటర్స్ ఓపెన్ చేయడం జరిగింది. IKP ద్వారా కూడా కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. Rate movements కూడా speed up చేయడానికి కూడా చూస్తున్నాం. వీటికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మీ ద్వారా రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఏ రైతు కూడా distress చేసుకోవల్సిన అవసరం లేదు. తప్పనిసరిగా ఈ ప్రభుత్వం వారికి కనీస మద్దతు ధర వచ్చేటట్లుగా ఏర్పాట్లు చేస్తాం. సభ్యులు చెప్పిన దాని పైన అన్ని చర్యలు తీసుకుంటాం. ఏ రైతుకు అన్యాయం జరగనీయం.

MR. SPEAKER: Now break for ten minutes.

(The House then adjourned at12.59 P.M. for ten minutes)

మ.1.20

(The House Re-assembled at 1.20 p.m. with Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid.

# సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1 A copy in each of the 31st and 32nd Annual Reports of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the years 2005-2006 and 2006-2007, as required under Section 619-A of the Companies Act, 1956.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Information Commission for the year 2009, as required under Section 25(4) of the Right to Information Act, 2005.

# ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ విత్త బాధ్యత, బడ్జెట్ నిర్వహణ(సవరణ) బిల్లు

(ప్రవేశ పెట్టబడినది)

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION) (ON BEHALF OF CHIEF MINISTER) : Speaker Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

> "That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010"

MR.SPEAKER: Motion moved. The question is:

> "That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2010".

(PAUSE)

The motion was adopted and the bill was introduced.

# 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) డిమాండ్లకై అభ్యర్ధనలు

SRI D.SRIDHAR BABU: Speaker Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.60,92,65,000/- under Demand No.1 (1) – State Legislature".

SRI KOMATIREDDY VENKAT REDDY (ON BEHALF OF CHIEF MINISTER) (MINISTER FOR INFORMATION TECHNOLOGY) : Speaker Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 13,06,90,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers".

SRI M.V. RAMANA RAO (MINISTER FOR LAW) : Speaker Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 429,82,41,000/- under Demand No. III(3) – Administration of Justice".

SRI D.SRIDHAR BABU: Speaker Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 268,81,61,000/- under Demand No. IV(4) – General Administration and Elections".

SRI D.SRIDHAR BABU: Speaker Sir, on behalf of Hon'ble Chief Minister I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 12385,82,39,000/- under Demand No. IX (9) –Fiscal Administration, Planning, Surveys and Statistics".

DR.J. GEETA : Speaker Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 115,00,07,000/- under Demand No. XIX (19) – Information and Public Relations".

MR.SPEAKER: Now, we will go to Cut Motions. Cut Motions from 962-972 are deemed to have been moved. (అనుబంధం - 1)

Short Discussion on Price Rice. Smt. Anasuya Garu.

## లఘు చర్చ

## నిత్యావసర సరుకుల ధరలు పెరగడంపై లఘు చర్చ (అనుబంధం - 2)

శ్రీమతి డి . అనసూయ : థేంక్యూ సార్. నిత్యావసర వస్తువుల ధరల సమస్యపై చర్చించడానికి అవకాశం ఇచ్చిన మా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారికి, అదే విధంగా మా పార్టీ నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు.

ఈ రోజు బాధ్యతాయుతమైన స్థానాలలో ఉన్న వ్యక్తులు గాని, సంస్థలు గాని, ప్రభుత్వాలు గాని వాస్తవాలను, వాస్తవాలుగా అంగీకరించినపుడే ప్రజలకు పరిష్కార మార్గాలను సక్రమంగా చూపించగలిగే వీలుంటుంది. విమర్శలను సైతం ధైర్యంగా ఎదుర్కొన్నపుడే మెరుగైన ఫలితాలను ప్రజలకు అందించి, సుపరిపాలన అందించడానికి వీలుంటుంది. క్షేత్ర స్థాయిలో ఎన్ని లోపాలు జరిగినా ఫరవాలేదు, ఎలుగెత్తి చాటకూడదు అనే విధానం వారి అహానికి నిదర్శనం. మనం ఇక్కడ బాగానే వున్నాం, ప్రజలు కూడా మనలాగానే బ్రతుకుతున్నారు అని భ్రమలో జీవించే వారు, వాస్తవాలను గుర్తించకపోగా ప్రజలను బాధలకు గురిచేసే అవకాశం ఉంటుంది.

ఈ రోజు నిత్యావసర వస్తువులకు సంబంధించి ఇది ఏ ఒక్క వర్గానికో, ప్రాంతానికో, సెక్షనుకో సంబంధించింది కాదు. రాష్ట్రంలో ఉన్న 8 కోట్ల మంది ప్రజల సమస్య. చిన్న పసి గుడ్డు నుంచి ముసలి వారి వరకూ ఈ నిత్యావసరవస్తువుల వాడకం అనేది ఒక రోజువారీ సమస్య. ఈ రోజు ఈ నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందిస్తేనే వారికి పూట గడుస్తుంది. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల అనేది ఒక్కొక్క సెక్షను మీద ఒక్కొక్క రకంగా ఆర్థిక భారం మోపుతుంది. ఇది వారి వారి ఆర్థిక స్థాయిని బట్టి ఉంటుంది. కాని గత నాలుగైదు సంవత్సరాల నుంచి చూస్తే ఈ ధరలు ఎట్టి అదుపూ అడ్డూ లేకుండా విచ్చలవిడిగా పెరుగుతూ బీద, బడుగు, క్రింది వర్గాలు ఒక్క పూట కూడా తిండి తినలేని పరిస్థితి ఈ రోజు వచ్చింది. ఈ ధరల పెరుగు దలను నియంత్రించకపోగా, సమస్య పరిష్కారం చేయకపోగా మేము కిలో రెండు రూపాయలకు బియ్యం ఇచ్చాం, రూ.200 పింఛను ఇచ్చాం, కొనుగోలు శక్తి పెంచాం అని చెబుతూ, అసలు ధరల పెరుగుదలను కంట్రోల్ చేయకుండా, దళారులకు మద్దతు నిచ్చే విధంగా ప్రభుత్వ విధానం ఉండటం వలన ధరల అదుపు కనుచూపు మేరలో కనబడని పరిస్థితి ఉంది సార్. ప్రభుత్వ విధానం ఎలా వుందంటే, గొప్పలన్నీ మావి, తప్పు లన్నీ ఇతరులవి అనే విధంగా వుంది. అందువల్ల దళారులు, అక్రమ వ్యాపారులు విచ్చలవిడిగా ధరలను పెంచి, ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడం జరుగుతోంది. ఈ రోజు దొడ్డు బియ్యం ఇచ్చిన ఘనత మాది అని చెప్పుకుంటూ రూ.15కు ఇచ్చిన సన్న బియ్యాన్ని రూ.40కు పెంచిన ఘనత కూడా మాదే అని చెప్పుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. రూ.200 పింఛను ఇచ్చామని చెప్పిన చెప్పిన మీరు రూ.20 నుంచి కందిప ప్పును రూ.100కు ఎందుకు చేశారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అడ్డూ అదుపూ లేకుండా పెరి గిన ధరల మూలంగా ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించినపుడే ప్రజలకు జీవన ప్రమాణాలను పెంచి, మెరు గైన సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. ఈ ధరలను తగ్గించకపోగా పెంచుతూపోతే ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది.

ఖర్చులు తడిసిమోపెడై కనీసం రూ.20 లు కూడా ఖర్చు చేయలేని ప్రజలు 50 శాతం మంది ఉన్నా రని ప్రభుత్వ అంచనాలే చెబుతున్నాయి. కొనుగోలు శక్తి గురించి మాట్లాడేటప్పుడు వారు సంపాదించిన రూ.100 పప్పు, ఉప్పు, నూనె, ఉల్లిగడ్డలకే కాదు, ఈ రోజు ప్రభుత్వం ఏదైతే పెంచిందో, ఈ రోజు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాలయాలలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం మూలంగా వారు సంపాదించిన రూ.100లో నిత్యావసర వస్తువులకు 60 నుంచి 80 శాతం, మరియు ఇతరత్రా ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వ లెక్కలు ఈ రోజు తెలియజేస్తున్నాయి.

కాంగ్రెసు పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూనే వున్నాయి. దాని మూలంగా పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు మరింత దుర్భరంగా మారేయి. ఈ రోజు ధరలు చుక్కల్ని అంటుతూ వుంటే చక్కెర కొనలేక చేదెక్కే పరిస్థితి వచ్చింది సార్. ఉల్లిగడ్డ కట్ చేయక ముందే కొనలేక కన్నీళ్లు వస్తున్నాయి సార్. కందిపప్పు చారు తినలేక, సగం కడుపు మాడ్చుకుని, అర్థాకలితో బ్రతికే పరిస్థితి ఈ కాంగ్రెస్ పాలనలోనే వుంది సార్. ఈ విధంగా ఏం కొందామన్నా కొనలేని పరిస్థితి వుండటం మూలంగా ఒకప్పుడు చేతిలో పైసలు పట్టుకుని కొందామని వెళ్లినపుడు సంచి నిండా కూరగాయలు వచ్చేవి. కాని ఈనాడు సంచి నిండా డబ్బులు పట్టుకెళ్లినా చేతి నిండా కూరగాయలు రాని పరిస్థితి ఈ కాంగ్రెసు పాలన లోనే వుంది సార్. ధరల పెరుగుదల ఆందోళనకరంగా మారింది సార్. 75 శాతం ప్రజలు తమ ఆదాయంలో 60 నుంచి 80 శాతం ఆహార ఖర్చుల మీదనే వెచ్చిస్తున్నారని, దీని మూలంగా వారి జీవన ప్రమాణాల పెరుగు దల మారిపోయి, ఈ ధరల పెరుగుదల వల్ల పేదరికం 12 శాతం పెరుగుతుందని టెండూల్కర్ కమిటీ నివే

దించింది. గత 5 సంవత్సరాలుగా పెరిగిన ధరలను చూస్తే, 2004 మార్చిలో, అదే విధంగా 2010 మార్చిని చూస్తే ఆ రోజు బియ్యం రూ. 13 వుంటే ఈ రోజు రూ. 30 వుంది. ఆ రోజు కందిపప్పు రూ.20 వుంటే ఈ రోజు రూ. 72 వుంది. ఆ రోజు మినపప్పు రూ.22 వుంటే ఈ రోజు రూ. 70 వుంది. ఆ రోజు పెసరపప్పు రూ.24 వుంటే ఈ రోజు రూ. 86 వుంది. ఆ రోజు శనగపప్పు రూ.22 వుంటే ఈ రోజు రూ. 40 వుంది. ఆ రోజు చింతపండు రూ.20 వుంటే ఈ రోజు రూ.58 వుంది. ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు ఎండు మిర్చి రూ.24 వుంటే ఈ రోజు రూ.75 వుంది. ఆ రోజు ఉల్లిగడ్డ రూ.4 వుంటే ఈ రోజు రూ.12 వుంది.

మ.1.30

ఆరోజు పంచదార ధర రూ.13గా ఉంటే నేడు రూ. 33 అయింది. ఆ రోజు బెల్లం ధర రూ.11గా ఉంటే, నేడు రూ. 30 అయింది. ఈ రకంగా ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. ఒక దశలో బియ్యం రేటు రూ.48, చక్కెర రూ.40లు, కందిపప్పు ధర వంద రూపాయలకు చేరి ఈ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. పెరుగుతున్న ధరల వల్ల రైతులకు, కొనుగోలుదార్లకు ఏమాత్రం లాభం లేదు. లాభపడింది కేవలం దళారీలు, వారిని ప్రోత్సహించిన వారు. కమీషన్స్ తీసుకొని, ప్రభుత్వం కూడా ప్రోత్సహించిందనేది పెద్దఎత్తున ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఆరుగాలాలు రైతు పండించిన పంట నేరుగా మార్కెట్‌లోకి అమ్ముకోకుండా చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, పంటకు గిట్టుబాటు ధరతోబాటు, రైతులు నేరుగా తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి వీలుగా 'రైతు బజార్లు' ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, ఈ ప్రభుత్వం ఆ రైతు బజార్లను నిర్వీర్యం చేసింది. కొంత మంది వ్యక్తులు కబ్జాలుచేస్తూ, రైతులకు, వినియోగదారులకు మధ్య, మధ్య దళారులు ఎంటరై, రైతుల కడుపు కొడుతున్నారు. వినియోగదారుల యొక్క శ్రమను దోచుకొనే విధంగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వం ఈ వ్యవహారాల్ని కమనీయంగా చూస్తోందే గానీ, కంట్రోల్ చేసే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు.

పట్టణాల్లో చుట్టుప్రక్కల ఉన్న రైతుల భూములను ఈ ఎస్.ఇ.జడ్. ల పేరుతో తీసుకొంటున్నారు. అలాగే భూములను కబ్జా చేసి, పంట దిగుబడిని తగ్గించే విధంగా చేయడమే ఈ ధరల పెరుగుదలకు కారణమని తెలియజేస్తున్నాను. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. ప్రభుత్వం కూడా మద్దతు ధర పెట్టకపోవడం, ఉదాసీనతతో వ్యవహరించడం వల్ల గ్రేడ్ వన్ రకానికి రూ. వెయ్యి, గ్రేడ్ 'బి' కి రూ.800లు కేటాయించినట్లు మనం పేపర్‌లో చూశాము. దీని వల్ల ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాల్సింది పోయి, రైతులను నిర్లక్ష్యం చేస్తోంది. ఇది వాస్తవం. రైతులు కూరాగాయలను పండిస్తున్నారు. టమాట పంటను తీసుకొచ్చి రైతు అమ్ముతుంటే, దళారులు కిలోకి 50 పైసలు కూడా ధర పెట్టడం లేదు. మధ్యదళారులు అదే టమాటాలను ఇక్కడకు తెచ్చి కిలో రూ.20 లకు, 30 రూ.లకు అమ్ముతున్నా కూడా ప్రభుత్వం చూస్తు ఊరుకొంటోంది. ఈ ప్రభుత్వం ఇటువంటి వాటిని ఎందుకు నియంత్రించలేక పోతోందో ఆలోచించాల్సిన అవసరం ఉంది.

నిత్యవసర వస్తువుల విషయమ్పై, రోజువారీగా మానీటర్ చేయడానికి వేసిన కమిటీలు కూడా ధరలను నియంత్రించక పోగా, నిద్రపోయే పరిస్థితి కనిపిస్తోంది. అక్రమ నిల్వలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. 2009వ సంవత్సరంలో 23 జిల్లాల్లో దాదాపు 7897 దాడులు జరుపగా, రూ. 273 కోట్ల విలువైన నిత్యవసర

వస్తువులను సీజ్ చేయడం జరిగినట్లు ప్రభుత్వం చెప్పుకొంటోంది. 4303 మందిపై కేసులు పెట్టినట్లు చెప్పారు. కానీ వాస్తవంగా 47 మందిపైనే కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పటి వరకు ఒక్కరు కూడా విచారణ ఎదుర్కోలేదు. శిక్ష పడ లేదు. రాజకీయంగా లాబీయింగ్‌చేసి అక్రమ నిల్వలను పెట్టుకొంటున్నారు. వీరు యధేచ్ఛగా, విచ్చలవిడగా ఈ సరుకులను అమ్ముకొంటున్నారు. ఉప్పుడు బియ్యం ఎగుమతి పేరుతో, సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించాలని చూస్తున్నారు. గతంలో కూడా ఉప్పుడు బియ్యం పేరుతో సన్న బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించారు. ఆ సందర్భంలో రేట్లు విపరీతంగా పెరిగాయి. ఈ విధంగా జరగడానికి, ప్రభుత్వ బాధ్యత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న కొంత మంది పెద్దలు వర్తక వర్గాల నుండి పెద్దఎత్తున నిధులు తీసుకోవడం వల్లే, ఈ వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారన్న ఆరోపణలను వింటున్నాం. అది వాస్తవం. కాబట్టే ఈ స్థాయిలో రేట్లు పెరిగినా ప్రభుత్వం ఏమీ చేయడం లేదన్నది జగమెరిగిన సత్యం. మార్కెట్‌లో బియ్యం రేట్లు పెరుగుతున్నాయి. ధరలను ప్రభుత్వం అదుపుచేయలేక పోతోంది. బియ్యం బ్లాక్ మార్కెట్‌కు, ఇతర రాష్ట్రాలకు పెద్దఎత్తున అక్రమంగా తరలిపోతున్నా, ధరలు చుక్కలను అంటుతున్నా ప్రభుత్వం ఎందుకు ధరలను అదుపు చేయలేకపోతోందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు మార్కెట్‌లో కందిపప్పు నిల్వలు విపరీతంగా ఉన్నప్పటికీ, పేద వారి చేతికి వచ్చే సరికి వాటి ధరలను అందుకోలేని పరిస్థితి ఉంది. గోదాములపై దాడులు చేసిన సందర్భాల్లో కొన్ని టన్నుల ఆహార పదార్థాలు బయటకు వస్తున్నాయి. ఈ అక్రమ నిల్వ దారుల్లో ఒక్కరికైనా కఠినమైన పనిష్మెంట్ ఇస్తే, ఈ రోజు ఈ అక్రమ నిల్వలు పేరుకుపోయేవి కావు. ప్రజలపై ఆర్థిక భారం పడేది కాదు.

(అంతరాయం)

రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ రేట్లను ఇప్పటి వరకు 11 పర్యాయాలు పెంచడం వల్ల రవాణా ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. దీని వల్ల ఆహారధాన్యాల రేట్లు పెరిగి తడిసి మోపెడౌతున్నాయి. దీని వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

గ్యాస్‌ధర తగ్గిస్తామని, ముప్పై లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. కానీ రెండు లక్షల కనెక్షన్స్ మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్న ఘన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వందే అని తెలియజేస్తున్నాను. గ్యాస్ ధరలు కేంద్రం తగ్గించినప్పుడు, రాష్ట్రం తగ్గించకుండా, ఉన్న సిలెండర్స్‌ని బ్లాక్‌మార్కెట్‌కి తరలించింది. కొన్ని సంవత్సరాలుగా వాడుతున్నటువంటి ★★ * పెట్టుకొన్నారు తప్ప ....

(అంతరాయం)

MR.SPEAKER : That will not go on the record.

శ్రీమతి డి. అనసూయ: బడా వ్యాపారస్థులకే అది ఉపయోగపడింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 'వ్యాట్' ఛార్జీలను 12.5 శాతం నుండి 14.5 శాతానికి పెంచడం జరిగింది. ఆర్.టి.సి ఛార్జీలను పెంచింది. ఈ వ్యాట్‌ని పెంచడం వల్ల విపరీతమైన భారం పడుతోంది. ఈ వ్యాట్‌ని తీసేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ధరల అదుపులో ఫస్ట్ లేదు కానీ, 'మద్యాంధ్ర ప్రదేశ్' గా

* Expunged as ordered by the Chair

భారతదేశంలోనే  కీర్తి స్థాయిలో ముందుంది. మద్యం ధరల పెంపకంలో కూడా అదే స్థాయిలో ఉంది. వీటిని అదుపు చేయాలి. ధరలు పెరిగినప్పుడు 'మార్కెట్ ఇంట్రవెన్షన్ పథకం' ద్వారా పేద వారికి, అల్పాదాయ వర్గాల వారికి, ధరలు అందుబాటులో ఉండే విధంగా ఆహార ధాన్యాల సరఫరా చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీది.  ఈ ప్రభుత్వం ఈ రోజు ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వల్ల  ధరలు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో బియ్యం, పప్పు ధాన్యాలు, కిరోసిన్ వంటి వాటిపై నాలుగు శాతం 'వ్యాట్' ని  వెంటనే తీసివేయాలని కోరుతున్నాను. అదేవిధంగా పెట్రోలు, ఇతర ఉత్పత్తులపైన వ్యాట్‌ని తొలగించి, సరళమైన రీతిలో  ప్రజలకు వాటిని అందించి అందరి ఆర్థిక వ్యవస్థను మెరుగు పరిచేవిధంగా చర్యలు తీసుకోవాలి.  ప్రజలు  పౌష్టికాహారాన్ని తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.  అదే విధంగా అక్రమ నిల్వలు వెలికి తీసి, బ్లాక్ మార్కెట్‌కి తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి.

మిస్టర్ స్పీకర్ : ధన్యవాదాలు తెలిపారు. దయచేసి కూర్చోండి.

శ్రీమతి డి. అనసూయ : మీరు తొందరగా ముగించమంటే, నేను రైలు కంటే వేగంగా మాట్లాడుకొంటూ వెళ్లాను.  థ్యాంక్యూసార్.

మ. 1.40

శ్రీ ద్రోణంరాజు  శ్రీనివాస రావు :  అధ్యక్షా, ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో వున్నటువంటి అశేష ప్రజానీకం ముఖ్యంగా దారిద్ర్యపు దిగువ రేఖన వున్నటువంటి ప్రజలకు, ప్రొద్దుటే ఉద్యోగాలకూ పోయే వారికీ, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవించే మధ్య తరగతి కుటుంబీకులకు, ఉదయం లేచినప్పటి నుంచీ పడుకునే వరకూ కూడా ఎదురవుతున్నటువంటి ప్రధానమైన సమస్యలు చాలా వున్నాయి.    ముఖ్యంగా మనం ఈ రోజు యిక్కడ  ధరల పెరుగుదల గురించిన  చర్చ సాగిస్తున్నాం అధ్యక్షా.

ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి  డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు యిలాంటి సమస్యలు భవిష్య త్తులో ఉత్పన్నమవుతాయని , ఈ రాష్ట్రంలో దారిద్ర్యపు రేఖకు దిగువున వున్న ప్రజలు యిబ్బందులు పడకూడ దని, వారు పస్తులుండ కూడదు అని, కడుపు చేతపట్టుకుని నడి రోడ్డు మీద  తిరగ కూడదు అన్న  ఒక దూరా లోచన చేశారు.     1983 వ సంవత్సరంలో  ' ధర్మ సంస్థాపనార్థం సంభవామి యుగే యుగే  ' అని ఆ రోజు పార్టీ పెట్టి  అధికారంలోకి వచ్చినటువంటి  నందమూరి తారక రామారావు గారు చేపట్టినటువంటి కిలో రెండు రూపాయల బియ్యం పథకం , యింకా అనేకమైనటువంటి   ప్రజలకు సంబంధించిన  మరి కొన్ని పథకాలను కూడా 1995-96 నుండి 2004 సంవత్సరంలోపు  బుట్ట దాఖలు చేసిన, ఒక  పెద్ద మనిషి  శ్రీ నారా చంద్ర బాబు నాయుడు.   ఆయన ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి వచ్చిన  నాయకుడు, ప్రజలచేత గెలిపించబడిన నాయకుడు ఐన నందమూరి రామారావు పెట్టిన పథకాన్ని  రద్దు చేయడం జరిగింది.   నారా చంద్రబాబు నాయుడు గారు  ఆ పథకాన్ని  రద్దు చేసినా సరే, తాను పున: ప్రవేశ పెట్టాలని రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని  దివంగత  ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారు తిరిగి ప్రవేశ పెట్టారు.  ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నా సరే, ఆ ధరలను అదుపు చేయడమే ఈ రాష్ట్ర ప్రభుత్వం  తీసుకుంటున్న ప్రధానమైన చర్యలలో ఒక భాగం .  ఇప్పటి మన  ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖలో పరి

పూర్ణతను సాధించిన ఆర్థిక శాఖా మాంత్రికుడు. శ్రీ కొణిజేటి రోశయ్య గారు రూ. లక్షకోట్ల బడ్జెటును ప్రవేశపె ట్టారు.

ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో మన మాజీ దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, కాంగ్రెసు పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు , సంక్షేమ కార్యక్రమాలకు, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభు త్వం కట్టుబడి వుంటుందని , ఒక నిర్దిష్ట విధానాలతో, ప్రణాళికా బద్ధంగా రాష్ట్ర ప్రజలకు కావలసినటువంటి కొన్ని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రభుత్వంకట్టుబడి వుంటుందని నేటి మన ముఖ్యమంత్రి గారు శ్రీ కొణిజేటి రోశయ్య గారు అన్నారు.

వారి బడ్జెట్ పాలన, ప్రభుత్వ పాలన గురించి మనం ఈ రోజు ఆలోచన చేయాలి. దివంగత ముఖ్య మంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి అకాల మరణం తర్వాత ఈ రాష్ట్రంలో జరిగిన సంఘటనలు,ఈ రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలు, ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులు ఎన్నో వున్నాయి. ఒక బలమైన ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి 5 సంవత్సరాల కాలం సుస్థిరమైన పాలనను ఆయన అందించారు.

వారి మరణానంతరం రాష్ట్రంలో ఒక ప్రక్క వరదలు వచ్చాయి. ఇవి డా. రాజశేఖర రెడ్డి గారి మర ణానంతరం వచ్చిన పరిణామం . అందువల్ల కొన్ని జిల్లాలలో అపారమైన ఆస్తి నష్టం వచ్చింది. అలా ఆస్తి నష్టం వస్తే, ఈ వరదలలో ఎవరూ కూడా చనిపోకూడదని, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడుకునేందుకు చాలా కష్టపడింది. ఈ వరదలు అటు ఉద్యోగస్తులను, అధికారులను,ప్రజా ప్రతినిధులను చైతన్య పరచింది. సెక్రటేరియట్‌లో ఈ నాటి మన ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య గారు స్వయంగా వుండి, అక్కడే పడుకుని అధికారులకు ఒక స్ఫూర్తిని కూడా యివ్వడం జరిగింది.

ఈ ప్రభుత్వం ప్రజలకు అండగా వుండాలి, అక్కడ వరదలు వస్తున్నాయి అని , నీరు ఉప్పొంగుతుంది అని సమయానుకూలంగా , ప్రజలందరికీ మనం బాసటగా నిలవాలని , కేంద్ర ప్రభుత్వాన్ని కూడా వారు ఆ నాడు తట్టిలేపారు. అఖిల భారత జాతీయ కాంగ్రెసు పార్టీ అధ్యక్షురాలు, ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారిని ఆంధ్ర ప్రదేశ్‌కు రప్పించారు. అలాగే ,కేంద్ర ప్రభుత్వంలో కూడా ఒక కదలిక తీసుకు వచ్చారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంపై మీరు ఎక్కువ శ్రద్ధ చూపించాలని,యిక్కడి ప్రజలు అల్లాడి పోతున్నారని, వరదల మూలంగా అనేకమైన యిబ్బందులు పడుతున్నారని వారికి తెలియజేయడం జరిగింది. అపారమైన ఆస్తి నష్టం జరిగింది, మాకు చేదోడుగా వుండాలని , అండగా వుండాలని, ఆత్మ స్థైర్యాన్ని యివ్వాలని వారికి తెలియజేయడం జరి గింది. ఆ విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య గారు తన అపారమైన అనుభవాన్ని రంగ రించి కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించారు.

మన్మోహన్ సింగ్ గారిని కూడా వారు ఈ రాష్ట్రానికి తీసుకు వచ్చి, ఈ రాష్ట్రంలో నష్టపోయిన ప్రాంతాల న్నింటికీ చూపారు. అక్కడి వారికి ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా అండగా వుంటుందని చెప్పిన ఘనత ఈనాడు ఈ ప్రభుత్వానికి దక్కింది. ( ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి) దానిని కూడా రాజకీయం చేయాలని ప్రయత్నం చేసిన నేతలు మీరు కాదా అని నేను అడుగుతున్నాను.

ఈ రోజు ప్రధానమైనటువంటి సమస్య ధరలు. ఏదో నడి బజారులో ఈ సమస్యను పరిష్కరించా లనుకుంటే , ఈ సమస్యకు పరిష్కారం దొరకదు. శాంతియుతంగా ఒక ప్రశాంత వాతావరణంలో మనమంద రం కూర్చుని మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలి. మీ ప్రభుత్వ హయాములో, మీ ప్రభుత్వ పాల నలో ఆ నాడు వున్నటువంటి ధరల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా అని నేను అడుగుతున్నాను. నిజానికి మేం తప్పు చేశాం కదా, మీరు అలాంటి తప్పు ఎందుకు చేయాలనే ఒక భావన మీలో కలగవచ్చు. మా ప్రభుత్వానికి అలాంటి తప్పు చేయాలనే ఆలోచన ఎప్పుడూ లేదు.

ఈ రోజు సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌ను, ప్రజా పంపిణీ వ్యవస్థను ముఖ్యమంత్రి రోశయ్య గారు పటిష్ఠ వంతంగా, శక్తివంతంగా చేసేందుకు ఎప్పటికప్పుడు సంబంధిత మంత్రి గారిని ,ఇతర సహచర మంత్రులనూ కూడా కూర్చోబెట్టి , ఈ విషయంలో ప్రభుత్వం తగు విధంగా స్పందించి, తగు చర్యలు తీసుకోవాలి,ప్రజలలో ఎక్కడా, ఎవరికీ కూడా న్యూనతా భావం కలుగకూడదని ఆదేశించారు. ఎక్కడ అక్రమాలు జరిగినా,ఎక్కడ బ్లాక్ మార్కెట్ జరిగినా కూడా అక్కడ వెంటనే చర్యలు చేపట్టే కార్యక్రమాలు చేపట్టారు. ఎక్కడయితే దొంగ సరుకు వుందో, దానిని విజిలెన్సు ద్వారా, టాస్క్‌ఫోర్సు ద్వారా తీసుకుని , అందుకు సంబంధించిన వారిపై కేసులు పెట్టి ,మరలా ఆ వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థకు , పౌర సరఫరాల కమీషనరుకు అప్పగించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆ విధంగా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నారు.

ఈ రోజు మన రాష్ట్రంలో రాజకీయ అస్థిరత పరిస్థితులను కూడా మనం ఎదుర్కొంటున్నాం . ముఖ్య మంత్రి గారు శాసన సభా సమావేశాలకు నోటిఫి కేషన్ యిస్తే, అసలు శాసన సభా సమావేశాలు జరుగుతాయా అని అందరూ ఆశ్చర్యపోయారు. అసలు బడ్జెటు సమావేశాలు జరుగుతాయా, ముఖ్యమంత్రి రోశయ్య గారు బడ్జెట్ ప్రవేశపెడతారా, బడ్జెటు పెడితే బడ్జెటు ఆమోదం పొందుతుందా, దానికి ముందు అసలు గవర్నరు గారి ప్రసంగం జరుగుతుందా, అనేటువంటి సవాలక్ష ప్రశ్నలకు సమాధానమే, ఈ రోజు ముఖ్యమంత్రి రోశయ్య గారు 40 రోజుల శాసన సభా సమావేశాలను ప్రజాస్వామ్య బద్ధంగా, ఒక పద్ధతిగా ఈ రోజు తీసుకుపోతూండ టము. అది వారి అనుభవమే, ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి, ఎదు ర్కొంటున్న అధిక ధరల సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారు ప్రయత్నించారు.

మీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఆ రోజు కూడా కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో వుంది. ఆ నాడు మీకు ఆ ప్రభుత్వం ఎన్ని కోట్లు కావాలంటే, అన్ని కోట్లు పంపించగలిగే ప్రక్రియ వుంది. ఇక్కడి మీరు చిటికె వేస్తే అక్కడ నుంచి కోట్లాది రూపాయల నిధులు వస్తాయని, కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించే శక్తి నా దగ్గర వుందని చెప్పారు. ఆ రోజు ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవనంకు మొత్తం ఎన్‌డిఏలోని ప్రధాన కార్యద ర్శులతోబాటు ,కేంద్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగం అంతా కదలి వచ్చిన సంఘటనలను మీరు మరిచిపోయారా? కానీ మీరు ఈ రాష్ట్రానికి ఒక్క రూపాయి నిధులను కూడా ఆ నాడు తీసుకు రాలేకపో యారు.

అందుచేతనే ఆనాడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత నాయకుడు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చాలా దూరదృష్టితో ఆలోచన చేశారు కాబట్టే ఈ జలయజ్ఞాన్ని చేపట్టడం జరిగింది. ఈ రోజు మనం కోటానుకోట్ల రూపాయలతో ఈ జలయజ్ఞం కార్యక్రమాలుచేసుకుంటున్నాము.

కొంత మంది కవులు రాసిన మాటలను మనం గుర్తు పెట్టుకోవాలి. 'ఉప్పొంగే నదులు జీవజలాలూ, ఉప్పు సముద్రం పాలూ ' అన్న మరియు ' శిశువుకు స్థన్యంలా, స్రుజల ఫలాలు' అని శ్రీశ్రీ చెప్పిన మాటలను మనం గుర్తు పెట్టుకోవాలి. ఇన్ని వేల క్యూసెక్కు నీరు సముద్రం పాలవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఏం చేయాలి అంటే భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఆ నాడు మీ నాయకుడు ఈ మాటను మరచి పోయారు. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు వారు తప్పు చేశారు కదా, ఆ తప్పును మనం మళ్లా చేయకూడ దని, సరి దిద్దుకోవాలని, జలయజ్ఞాన్ని ప్రారంభించారు. ప్రతిష్ఠాత్మకమైన పోలవరం ప్రాజెక్టును ,చేవెళ్ల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకు రావాలని తీసుకు రావడం జరిగింది. భవిష్యత్తులో ధరలు పెరిగిపోతాయి, ప్రజలు అల్లాడిపోతారు, రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా, కమ్మరి,కుమ్మరి, వడ్రంగి, చేనేత, పని కార్మికులు పనులు లేకుండా ఏ రకంగా రోడ్ల మీద తిరిగ వలసి వస్తుందేమోనని భావించి అలాంటివి లేకుండా వుండేందుకు ఆ నాటి మన దివంగత ముఖ్యమంత్రి గారు భావించారు. మీ హయాంలో సబ్సిడీలు లేక, ఋణాలు లేక , బ్యాంకుల చుట్టూ తిరుగుతూ, తెల్ల కార్డులు లేక, కిరోసిన్ రాక, ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం అయిపోతే, ఆ నిర్వీర్యమైన వ్యవస్థకు ఈ రోజు జవసత్వాలు తీసుకువచ్చిన ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వం కాదాని నేను వారిని అడుగుతున్నాను.

మ.1.50

గతాన్ని మీరు గుర్తుచేసుకోవాలి. నిజమే, మీకు కూడా ఒక చరిత్ర ఉన్నది. 1983 నుండి కొంతకాలంవరకు మీకు చరిత్ర ఉన్నది. ఆ చరిత్ర జోలికి నేను వెళ్లను. మీ చరిత్రను ప్రస్తావించి మిమ్మల్ని విమర్శించాలని, అందుకు ఈ శాసనసభను వేదికగా తీసుకోవాలని నేను అనుకోవటంలేదు. ఇది వేదిక కాదు. ఈరోజు ఏ సమస్యమీద మనం మాట్లాడుకుంటున్నాము? ప్రభుత్వాన్ని విమర్శించటమే ఒక పెద్ద విషయంగా, ప్రధాన అంశంగా మీరు తీసుకుంటున్నారు. నిర్మాణాత్మకమైన సూచనలనుచేసి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి, ధరలను అదుపుచేసే కార్యక్రమాలను చేయాలనే ఆలోచనకే మీరు ప్రాధాన్యం ఇవ్వటంలేదు. మీకెంతసేపు వేలెత్తి చూపించే కార్యక్రమమే కావాలి. ప్రజాస్వామ్యబద్ధంగా స్పీకర్‌గారు శాసనసభ సమావేశాలను ప్రొద్దుటనుండి మధ్యాహ్నం రెండు గంటలవరకు ప్రతి అంశం కూలంకషంగా చర్చించాలి, సంబంధిత మంత్రులు జవాబుచెప్పాలనే ఒక మంచి సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ధరల అంశంమీద సివిల్ సప్లైస్ మంత్రిగారిని ఈరోజు 30 లేక 40 సప్లిమెంటరీస్ అడిగి ఉంటారు. అన్నింటికీ జవాబు చెప్పారు. ఏరకమైన చర్యలు చేపట్టాలనేది కూడా మనం ఈరోజు ఆలోచన చేయాలి. ఈనాడు ధరల పెరుగుదలకు కారణం కొన్ని ఆహారపంటల ఉత్పత్తిలో తగ్గుదల, కనీస మద్దతు ధర పెరుగుదల, పెట్రోలియం ఉత్పత్తుల పెరుగుదల, రవాణా ఛార్జీల పెరుగుదలవంటి అనేక ఇతర అంశాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్యగారి అధ్యక్షతన ఈ ప్రభుత్వం ఒక లక్ష్యంతో, లక్ష్య శుద్ధితో ధరలను అదుపుచేసేందుకు, అందుబాటులో ఉంచేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ధరలను అదుపుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మీలాగ వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను ప్రక్కనపెట్టే విధానంలోకాకుండా వాగ్దానాలను నిలబెట్టుకునే విధంగా పారదర్శకతతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని చెబుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) : అధ్యక్షా, ఈనాడు ధరల ప్రభావం దేశంలో, రాష్ట్రంలో ఏవిధంగా ఉన్నదో చెప్పటానికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. కేంద్ర బడ్జెట్ ప్రెజెంట్ చేసేప్పుడు సాక్షాత్తు దేశ ఫైనాన్స్

మినిస్టర్ ప్రణవ్ ముఖర్జీగారి కూతురు తన తండ్రికి ఒక లెటర్ రాశారు. ధరల పెరుగుదల సామాన్యులు భరించలేనంత విపరీతంగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని కోరారు. ప్రధానమంత్రి సతీమణి ధరల ప్రభావంగురించి ప్రధానమంత్రికి విన్నవించిందంటే ఇక సామాన్యుని పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థంచేసుకోవాలి. ధరల ప్రభావంవల్ల తీవ్ర ఒత్తిడికి లోనయ్యేది ముఖ్యంగా మహిళలే. దీని ప్రభావం వారిమీద ఎంత పడుతుందంటే ఒక ప్రక్క వచ్చే సంపాదనను కుటుంబానికి ఎడ్జస్ట్ చేసుకోలేక, సరైన తిండికూడా పెట్టలేక మానసిక ఒత్తిడికి సగటు మహిళ గురవుతుంది. దేశంలో పౌష్టికాహార లోపంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందంటే దానికి మనందరం సిగ్గుతో తలదించుకోవాలి. ఆ పరిస్థితి ఈ రోజు మనం ప్రజలకు కల్పిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 100% ధరల పెరగుదల జరిగింది. గత మార్చ్‌లో ఇదే హౌస్‌లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు చెప్పటం జరిగింది, బియ్యం ధర రూ.20 కంటే పెంచటానికి లేదు, అంతకు మించి పెంచమని చెప్పారు. సన్నబియ్యం వాడకం విపరీతంగా పెరగటంవలన ధరలు పెరిగాయని, అందరూ దొడ్డు బియ్యం తినాలని ప్రభుత్వం ప్రజలకు సలహా ఇవ్వటం జరిగింది. కందిపప్పు రేటు పెరిగింది, కందిపప్పు అందుబాటులో లేదు కాబట్టి కందిపప్పు బదులు బఠాణి తినమని సలహా ఇచ్చారు. మంత్రుల కొంతమందైతే దొడ్డుబియ్యంతో విందులు కూడా ఇచ్చారు. ఎంతమంది మంత్రులు ఈరోజు దొడ్డు బియ్యం తింటున్నారని నేను అడుగుతున్నాను. ఒక వారం రోజులు తినడం కాదు.

సహజంగా సప్లై పెరిగితే డిమాండ్ తగ్గాలి. గత రెండు సంవత్సరాలుగా చూస్తే, మన వ్యవసాయశాఖామంత్రిగారు చాలా గట్టిగా చెప్పారు. 2008-09లో దాదాపు 204.74 లక్షల మెట్రిక్ టన్నులు, అంతకుముందు సంవత్సరం 200 లక్షల మెట్రిక్ టన్నులకంటే ఎక్కువ ఆహారధాన్యాలు ఉత్పత్తిచేశామని చెప్పిన మీరు అంత ఎక్కువ స్థాయిలో ఆహారధాన్యాలు ఉత్పత్తి చేసినప్పుడు సామాన్య మానవునికి ధరలు ఎందుకు అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. సప్లై పెరిగినప్పుడు సహజంగా డిమాండ్ తగ్గాలి. ఆ పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. దీనివల్ల ఎవరు లబ్దిపొందుతున్నారు? ఒకప్రక్క రైతులకు గిట్టుబాటు ధర అందటంలేదు. మరోప్రక్క సామాన్యునికి ధరలు అందుబాటులో లేవు. అంటే ఈ వ్యవస్థ పూర్తిగా దళారుల చేతుల్లోకి పోతున్న మాట వాస్తవమా, కాదా చెప్పాలి. ఈరోజు చెక్కర, చింతపప్పు, మినపప్పు ధరలు విపరీతంగా పెరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకంవల్ల చెక్కర ధరలు పెరిగి సామాన్యులు కనీసం టీ నీరు కూడా తాగలేని పరిస్థితి ఉంది. చెరకు పంటకు మద్దతు ధర పెంచకపోవటంవలన ఈ రాష్ట్రంలో చెరకు పంట సాగు తగ్గిపోతోంది. దాని ప్రభావంవల్ల చెక్కర ధర విపరీతంగా పెరుగుతోంది. కేంద్ర వ్యవసాయశాఖామంత్రి శరద్‌పవార్‌గారు ఏమంటున్నారంటే చెక్కర నిత్యావసర వస్తువుల జాబితాలోకి రాదని అంటున్నారు. ధరలు ఎప్పుడు పెరుగుతాయంటే నేనేమైనా జ్యోతిష్యం చెబుతానా, ఎప్పుడు ధరలు పెరుగుతాయో అని చెబుతున్నారు. ప్రజలు మీకు ఓటు వేసింది మీరు జ్యోతిష్యం చెబుతారని కాదు, సామాన్య ప్రజలకు మేలు చేస్తారని మీకు ఓటువేసి ప్రజలు అధికారం ఇచ్చిన వాస్తవాన్ని మీరు దృష్టిలో పెట్టుకోవాలి. చెరుకుకు మద్దతు ధర పెంచవలసిన అవసరం ఉన్నది. సామాన్యుని ఇంటికి ఒక అతిథి వస్తే కనీసం టీ నీరు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. రేషన్ షాప్‌లలో కిలో చెక్కర తక్కువ ధరకు ఇస్తామన్నాము. ఈరోజు కిలో తగ్గించి అరకిలో ఇస్తున్నాము.

హైదరాబాద్‌లో ఇరానీ చాయ్ చాలా ఫేమస్. ఆటో నడిపేవారు, సామాన్యులు ఈ ఇరానీ చాయ్ తాగుతుంటారు. అటువంటి ఇరానీ చాయ్ కూడా ఈనాడు 6 నుండి 8 రూపాయలకు పెరిగింది. టీ నీరు కూడా తాగలేని పరిస్థితి ఈనాడు మనం కల్పిస్తున్నాము. వైట్ రేషన్ కార్డులపైన 20 కిలోలనుండి 30 కిలోలు

పెంచుతామని ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చింది. రెండు, మూడు హామీలకంటే ఎక్కువ హామీలు ఇవ్వటంలేదని చెప్పారు. 20 కిలోలనుండి 30 కిలోల బియ్యం పెంచుతామని, 9 గంటలపాటు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పారు. ఇచ్చిన రెండు హామీలలో దేనిని ప్రభుత్వం ఇప్పటివరకు నిలబెట్టుకోలేదు. ప్రభుత్వానికి 30 కిలోల బియ్యం పెంచి ఇచ్చే ఆలోచన ఉందా, లేదా అని అడుగుతున్నాను. ధరలు విపరీతంగా పెరిగిపోవటానికి ముఖ్య కారణం పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోవటం. 5 సంవత్సరాల్లో దాదాపు 10సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. పెంచారని ఉద్యమాలు చేయడం మొదలుపెట్టి ఉద్యమం ఆగగానే మరల పెంచతూపోతున్నారు. ఈవిధంగా డీజిల్, పెట్రోల్ రేట్లు పెంచటంవలన రవాణా ఛార్జీలు పెరిగి సామాన్య ప్రజలపైన విపరీతమైన ప్రభావం పడుతుంది. ఈమధ్యనే పేపర్లో చూశాము. వీటిమీద ఉన్న సబ్సిడీలన్నీ పూర్తిగా తగ్గిస్తూ వస్తే తప్ప మనం నిలబడటం కష్టమని ఫైనాన్షియల్ కమిటి అడ్వైజర్ ప్రధానమంత్రిగారికి చెప్పటం జరిగింది. అదే పరిస్థితి కొనసాగితే, రాబోయే రోజుల్లో అన్నింటిమీద సబ్సిడీలు ఎత్తేస్తే గతంలో రాష్ట్రంలో జరిగిన రైతుల ఆత్మహత్యల మాదిరిగానే ప్రజల ఆకలి చావులను మనం చూడాల్సి వస్తుంది. ప్రభుత్వం దయచేసి వీటి మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

మ.2.00

MR. SPEAKER: Sobha Nagi Reddy garu, one minute. We have to close the Demands for Grants at 2.00 PM today. After that you can continue.

## 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) (కొనసాగింపు) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై ఆఖరి రోజు ఓటింగు

MR. SPEAKER: Under Sub-Rule (3) of Rule 154 of the Rules of Procedure at the expiry of the time allotted, on the last day of the days allotted for the voting of Demands for Grants, every question necessary to dispose of all the outstanding matters in connection with the Demands for Grants including the motion for reduction of Grants shall be put to Vote.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 60,92,65,000/- under Demand No. (I) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.13,06,90,000/- under Demand No. (II) – Governor And Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 429,82,41,000/- under Demand No. (III) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 268,81,61,000/- under Demand No. (IV) – General Administration and Elections."

“That the Government be granted a sum not exceeding Rs. 1,660,46,66,000/- under Demand No. (V) – Revenue, Registration and Relief.”

“That the Government be granted a sum not exceeding Rs.288,38,91,000/- under Demand No. (VI) – Excise Administration.”

“That the Government be granted a sum not exceeding Rs. 338,47,51,000/- under Demand No. (VII) – Commercial Taxes Administration.”

“That the Government be granted a sum not exceeding Rs. 93,76,14,000/- under Demand No. (VIII) – Transport Administration.”

“That the Government be granted a sum not exceeding Rs. 12,385,82,39,000/- under Demand No. (IX) – Fiscal Administration, Planning, Surveys and Statistics.”

“That the Government be granted a sum not exceeding Rs. 3,434,41,50,000/- under Demand No. (X) – Home Administration.”

“That the Government be granted a sum not exceeding Rs. 3,349,26,42,000/- under Demand No. (XI) – Roads, Buildings and Ports.”

“That the Government be granted a sum not exceeding Rs. 9,824,38,52,000/- under Demand No. (XII) – School Education.”

“That the Government be granted a sum not exceeding Rs.2,079,30,28,000/- under Demand No. (XIII) – Higher Education.”

“That the Government be granted a sum not exceeding Rs.751,16,50,000/- under Demand No. (XIV) – Technical Education.”

“That the Government be granted a sum not exceeding Rs.97,04,63,000/- under Demand No. (XV) – Sports and Youth Services.”

“That the Government be granted a sum not exceeding Rs.4,294,97,73,000/- under Demand No. (XVI) – Medical And Health.”

“That the Government be granted a sum not exceeding Rs.4,313,19,61,000/- under Demand No. (XVII) – Municipal Administration and Urban Development.”

“That the Government be granted a sum not exceeding Rs.1,801,61,28,000/- under Demand No. (XVIII) – Housing.”

“That the Government be granted a sum not exceeding Rs. 115,00,07,000/- under Demand No. (XIX) – Information And Public Relations.”

“That the Government be granted a sum not exceeding Rs.435,47,92,000/- under Demand No. (XX) – Labour And Employment.”

“That the Government be granted a sum not exceeding Rs.1,913,88,98,000/- under Demand No. (XXI) – Social Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.901,58,98,000/- under Demand No. (XXII) – Tribal Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.1,721,27,90,000/- under Demand No. (XXIII) – Backward Classes Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.237,46,56,000/- under Demand No. (XXIV) – Minority Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.1,846,41,44,000/- under Demand No. (XXV) – Women, Child and Disabled Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.33,88,32,000/- under Demand No. (XXVI) – Administration of Religious Endowments.”

“That the Government be grated a sum not exceeding Rs.1,901,18,89,000/- under Demand No. (XXVII) – Agriculture.”

“That the Government be granted a sum not exceeding Rs.652,55,62,000/- under Demand No. (XXVIII) – Animal Husbandry and Fisheries.”

“That the Government be granted a sum not exceeding Rs.348,45,53,000/- under Demand No. (XXIX) – Forest, Science, Technology and Environment.”

“That the Government be granted a sum not exceeding Rs.219,42,59,000/- under Demand No. (XXX) – Co-operation.”

“That the Government be granted a sum not exceeding Rs.3,347,65,40,000/- under Demand No. (XXXI) – Panchayat Raj.”

“That the Government be granted a sum not exceeding Rs.3,544,27,80,000/- under Demand No. (XXXII) – Rural Development.”

“That the Government be granted a sum not exceeding Rs.20,177,59,29,000/- under Demand No. (XXXIII) – Major and Medium Irrigation.”

“That the Government be granted a sum not exceeding Rs.2,061,03,15,000/- under Demand No. (XXXIV) – Minor Irrigation.”

“That the Government be granted a sum not exceeding Rs.5,007,91,62,000/- under Demand No. (XXXV) – Energy.”

“That the Government be granted a sum not exceeding Rs.850,48,07,000/- under Demand No. (XXXVI) – Industries and Commerce.”

“That the Government be granted a sum not exceeding Rs.55,03,77,000/- under Demand No. (XXXVII) – Tourism, Art and Culture.”

“That the Government be granted a sum not exceeding Rs.3,260,98,07,000/- under Demand No. (XXXVIII) – Civil Supplies Administration.”

“That the Government be granted a sum not exceeding Rs.68,17,44,000/- under Demand No. (XXXIX) – Information Technology and Communications.”

“That the Government be granted a sum not exceeding Rs.2,46,81,000/- under Demand No. (XL) – Public Enterprises.”

(Pause)

The motion was adopted and the Demands were granted. (అనుబంధం - 3)

## 2009-2010 సంవత్సరానికి అనుబంధ వ్యయ అంచనాలు

SRI GADE VENKATA REDDY (ON BEHALF OF CHIEF MINISTER) (MINISTER FOR ENDOWMENTS) :

Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs. 7485,24,60,000/- for further expenditure in the year 2009-2010 as per the Heads of Demands shown in the Notice dated 23rd March, 2010.”

MR. SPEAKER: Motion moved. The question is:

“That the Government be granted a sum not exceeding Rs. 7485,24,60,000/- for further expenditure in the year 2009-2010 as per the Heads of Demands shown in the

Notice dated 23rd March, 2010."

(Pause)

The motion was adopted and the Supplementary Estimates for 2009-10 were granted.

మ 2.10

## లఘు చర్చ

## నిత్యావసర సరుకుల ధరలు పెరగడంపై లఘు చర్చ (కొనసాగింపు)

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, గత రెండు సంవత్సరాలలో మనకు ప్రకృతి సహకరించి వర్షాలు బాగా పడినప్పటికీ, ఉత్పత్తి బాగా పెరిగినప్పటికీ కూడా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఈ సంవత్సరం మనకు ఒక పక్క కరువు, మరొక పక్క వరదలు. ఉత్పత్తిలో కూడా చూస్తే గత సంవత్సరం 214 లక్షల టన్నులు ఉత్పత్తి అయితే ఈ సంవత్సరం 29 లక్షల మెట్రిక్ టన్నులుగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని ఆర్థిక గణాంక శాఖ అంచనా వెయ్యడం జరిగింది. వేరుశెనగలో కూడా దాదాపు 8.48 లక్షల టన్నుల షార్టేజ్ వున్నప్పుడు ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఏ విధమైన ప్రణాళిక చేస్తుంది, తిరిగి మళ్లీ ధరలు పెంచే ఆలోచనలో వున్నారా, ఏమిటనేది ప్రభుత్వం దగ్గర వున్న ప్రణాళికను చెప్పమని మీద్వారా కోరుతున్నాను. ఈ రోజున ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నారు. దాదాపు 50 లక్షల ఎకరాలను సాగులోనికి తీసుకువచ్చామని చెబుతు న్నారు. 50 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోనికి తీసుకువచ్చినపుడు ఉత్పత్తి బాగా పెరిగి వుంటుంది. ఉత్పత్తి బాగా పెరిగినప్పుడు ఆహార ధాన్యాల ధరలు తగ్గాలి. మరి ఇవేవీ జరగడం లేదు. నిజంగా 50 లక్షల ఎకరాలు సాగులోనికి వచ్చిందా, లేకపోతే వచ్చినటువంటి ఉత్పత్తి అంతా కూడా దళారుల చేతులలోకి పోతుందా, అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈరోజు రైతులకు వున్న ధరలు గానీ, సామాన్యుడికి అందుతున్న ధరలు గానీ చూస్తే చాలా వ్యత్యాసం వుంది. మీకు బాగా తెలుసు. మీ జిల్లాలోని మదనపల్లిలోని మార్కెట్‌లో టమోటో కిలో పావలాకి అమ్మితే అది హైదరాబాదుకు వచ్చేసరికి 15 రూపాయలకు దొరుకుతుంది. ఇంతటి వ్యత్యాసం వున్న ప్పుడు ఈ రోజు రైతు బజార్లు కూడా పూర్తిగా దళారుల చేతులలోకి పోయినటువంటి పరిస్థితి వుంది. 2009-10లో ఒక్క రెండు నెలలు విజిలెన్స్ దాడులు జరిగితే దాదాపుగా 273 కోట్ల రూపాయల ఆహార ధాన్యా లను విజిలెన్స్ దాడులలో బయటకు తీశారంటే ఎంత పెద్దయెత్తున దళారీ వ్యవస్థ ఈ రాష్ట్రంలో నడుస్తుందో గమనించవలసిన అవసరం కూడా వుందని చెప్పి నేను మీద్వారా కోరుతున్నాను. ఒక ప్రక్క నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే మీరు వ్యాట్‌ను రెండు శాతం పెంచారు. 12.5 శాతం నుండి 14.5 శాతంకు వ్యాట్‌ను పెంచడం వల్ల మళ్లీ దీని ప్రభావం అన్ని వస్తువుల మీద పడుతుంది. దీని వల్ల అందరికంటే కూడా మధ్య తరగతి కుటుంబాల వాళ్లు ఎక్కువగా ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను మీరు ధరల స్థిరీకరణ కోసం నిధిని పెట్టండి. దీనికి ఆ కమిటీకి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి గారే వున్నారు కాబట్టి మీరు తప్పకుండా ధరల స్థిరీకరణ కోసం నిధిని పెంచాలని, అదే విధంగా వ్యాట్ ఏదైతే రెండు శాతం పెంచారో దానిని తగ్గించాలని చెప్పి కోరుతున్నాను. మీరు విజిలెన్స్ కమిటీని స్ట్రెంతెన్ చేయవలసిన అవసరం వుంది. ఏదో సమస్య వున్నప్పుడు, షార్టేజ్ వున్నప్పుడు మీరు విజిలెన్స్ దాడులు చేయి స్తున్నారు. అది నిరంతరం జరిగే విధంగా విజిలెన్స్ కమిటీని, డిపార్టుమెంట్‌ను స్ట్రెంతెన్ చేయాలని కూడా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైట్ రేషన్ కార్డు వున్నవారికి బియ్యం 20 కేజీల నుండి 30 కేజీలకు

పెంచి ఇస్తామని చెప్పి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిని వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి. తెల్ల రేషన్ కార్డుదారుల కు కందిపప్పు గానీ, చక్కెర గానీ కిలో నుండి అర కిలోకు తగ్గించారు. తిరిగి దీనిని కిలోకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేడు ప్రధానంగా సామాన్య ప్రజలు, మధ్యతరగతి ప్రజలు ఈ ధరాఘాతాల గాయాల పడి క్షతగాత్రులవుతున్నారు. భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో ఉమ్మడి జాబితాలో ధరల నియంత్రణ అంశం పొందుపరచి వుంది. ధరల నియంత్రణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యతగా గుర్తించాలని పేర్కొనడం జరిగింది. కానీ ఈరోజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఈ ధరల నియంత్రణలో చేతులు ఎత్తివేసే వ్యవహారం చేస్తున్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, ప్రజలు అప్పులలో కూరుకొని పోతున్నారు. ఆకాశం అందుకోలేనటువంటి ధరలు ఒక వైపు వుంటే, అదుపులేని నిరుద్యోగం ఈ దేశంలో పెరిగిపోతుంది. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు అలుముకున్నటువంటి ఈ నేపథ్యంలో ప్రజలు బ్రతకడం చాలా కష్టంగా వుంది. యన్‌డిఏ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన ఐదున్నర, ఆరు సంవత్సరాలలో 11 సార్లు పెట్రోలు, డీజిలు ధరలు పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడెప్పుడు పెట్రోలు, డీజిలు పైన ధరలు పెంచుతారా అని చెప్పి మన ఆర్థిక శాఖా మంత్రులు ఎదురుచూస్తుంటారు. ఎందుకంటే ఎంత పెరిగితే అంత లాభం రాష్ట్ర ప్రభుత్వానికి ట్యాక్స్ కారణంగా అదనపు లాభం వస్తుంది. సుమారు పెట్రోలు, డీజిలు మీద 8 వేల కోట్ల రూపాయలు మన రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఇళ్లు కాలి ఒకరు ఏడుస్తుంటే పేలాలు ఏరుకొని తిన్నట్లుగా మన ఆర్థిక శాఖ పనితీరు మనకు కనిపి స్తుంది. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి ప్రజలు నానా అవస్థలు పడుతూ వుంటే పుండు మీద కారం చల్లిన ట్లుగా పెట్రోలు, డీజిలు ఛార్జీలు పెంచడం, వ్యాట్‌ను 12.5 నుండి 14.5 శాతానికి పెంచడం జరిగింది. హైదరా బాదులో నీటి ఛార్జీలు పెంచారు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారు, అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ఈరో జున సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి. ఇంటి అద్దెలు పెరిగాయి, స్కూలు ఫీజులు పెరిగాయి, బస్సుల ఛార్జీలు పెరిగాయి. పండుగలు వస్తే, సంక్రాంతి పండుగకు వాళ్లు బస్సుల మీద రెండింతలు ఛార్జీలు పెంచి చేస్తున్నటువంటి పరిస్థితి కూడా ఈరోజు ప్రభుత్వమే కల్పిస్తుంది. హోటల్ మెస్ ఛార్జీలు పెరిగాయి. పాల ధరలు గానీ, కూరగాయల ధరలు గానీ లేకపోతే అన్ని వస్తువుల ధరలు పెరిగాయి. అసలు ఈ దేశంలో ఇప్పుడే కాదు, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడెప్పుడు అధికారంలో వుంటే ప్రతిసారీ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఈరోజు అధిక ధరలకు, కాంగ్రెస్ పార్టీకి ఏదో సంబంధం వుంది. కాంగ్రెస్ పార్టీకి, బ్లాక్ మార్కెటింగ్‌కు ఏదో సంబంధం వుంది. కాంగ్రెస్ పార్టీకి, దళారి వ్యవస్థకు ఏదో సంబంధం వుంది. కాంగ్రెస్ పార్టీకి, నో స్టాక్ బోర్డుకు ఏదో సంబంధం వుంది. క్యూలకు, షార్టేజీలకు, కాంగ్రెస్ పార్టీకి సంబంధం వుంది. అవినీతికి, అక్రమాలకు, కాంగ్రెస్ పార్టీకి సంబంధం వుంది. పెరిగిన ధరల నేపథ్యంలో ఈరోజు వసతి గృహాలలో వున్న విద్యార్థులకు నిత్యా వసర వస్తువులు దొరకని పరిస్థితి వుంది.

శ్రీ జూపల్లి కృష్ణారావు(ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సబబు కాదు, సభ్యత కాదు. అర్థం, పర్థం లేకుండా మీరు మాట్లాడకూడదు. శతాబ్దాల నుండి కూడా ఆర్థిక నిపుణులు చెప్పేది prices depends on the demand and supply అని. మీరు దాని గురించి చెప్పే కార్యక్రమం చెప్పాలి తప్ప అసలు సంగతి పక్కన పెట్టి బురదచల్లే కార్యక్రమం మంచిది కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః నేను ఒక చిన్న విషయం చెబుతాను. కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి పొరపాటు కారణంగా ఈ రోజు ధరలు ఎలా పెరిగాయో రెండు చెబుతాను. చాలా చెప్పడానికి మీరు నాకు టైం ఇవ్వలేదు. ఈరోజు అనాలోచిత విధానాల కారణంగా ప్రజలపైన భారం పడి ఆకలి మిగిల్చేటటువంటి ఆహార భద్రతకు ధరలు ప్రధాన అంశాలుగా వున్నాయి. ఎంతో శ్రమించి ఉత్పత్తి చేస్తున్నటువంటి రైతులకు మీరు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పేదలైనటువంటి మధ్య తరగతి వినియోగదారులకు మీరు తక్కువ ధరకు వస్తువులు సరఫరా చేయడం లేదు. గోధుమల గురించి చెబుతాను అధ్యక్షా. రైతులకు క్వింటాలు గోధుమలకు 800 రూపాయలు చెల్లించడానికి వెనకా,ముందు ఆడుతున్నటువంటి ప్రభుత్వం మన దేశంలో పండించే గోధుమ లను రైతుల దగ్గర నుండి 800 రూపాయలకు కొంటున్నారు. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్నటు వంటి గోధుమలకు 1600 రూపాయలు ఇస్తున్నారు. అది మీ తప్పు కాదా అని నేను మంత్రిగారిని అడుగుతు న్నాను. ఈరోజున దేశంలో చక్కెర ధర విపరీతంగా పెరిగిపోయింది. చక్కెర ఎందుకు తింటారు, చక్కెర తింటే షుగర్ వస్తుంది, చక్కెర తినకపోతే చస్తారా అని కేంద్ర మంత్రులు అంటున్నారు. నేను అడుగుతున్నాను 48 లక్షల టన్నుల చక్కెరను కేజీకి 12 రూపాయల చొప్పున ఇతర దేశాలకు ఎగుమతి చేశారు. ఇప్పుడు ఎక్స్‌పోర్ట్ 12 రూపాయలకు చేశాము. 13 రూపాయలకు మళ్లీ షుగర్‌ను మనం ఇంపోర్ట్ చేసుకుంటున్నాము. ఇది మీ తప్పు కాదా, మీ పొరపాటు కాదా, ధరలు పెరగలేదా? నోటికి వచ్చినట్లుగా నేను మాట్లాడుతున్నానా? ఈ అవినీతి కారణంగా మీ ప్రభుత్వం తప్పు చేసిందా లేదా అనేది మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. ఈరోజు ధరలకు సంబంధించి స్థిరీకరణ విషయంలో ఈ ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదు. నేను ఒక్కటే ఛాలెంజ్ చేస్తున్నాను. మీరు ప్రతిసారి కూడా 2004 బెంచ్ మార్క్ క్రింద తీసుకుని చెబుతారు.

మ.2.20

2004 లో ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా అధిక ధరలో విషయంలో ఏ రకమైన చర్యలు తీసుకున్నారో చూడండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మీరు చర్చకు సిద్ధంగా ఉన్నారా?

MR. SPEAKER: No challenges in the Assembly.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, చర్చకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న ప్రజలకు అవసరమైన వస్తువులను సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. ఆహారధాన్యాలతో వ్యాపారం చేస్తున్నారు. లక్షలాది టన్నుల ఆహారధాన్యాలను ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ చేస్తున్నామని చెబుతున్నాను. కాని, దీని వల్ల మన దేశానికి వచ్చేదేమి లేదు. ఈ బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టే విషయంలో, రైతులకు గిట్టుబాటు ధరను కల్పించే విషయంలో, నిత్యావసర వస్తువుల సరఫరా విషయంలో ప్రభుత్వం అవినీతి లేకుండా పరిపాలించి, పేద ప్రజలను ఆదుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్లానింగ్ కమీషన్ చెప్పింది. గత నాలుగైదు సంవత్సరాలుగా నిత్యావసర వస్తువుల ధరలు

హద్దూపద్దూ లేకుండా పెరిగిపోతున్నాయి.  పప్పులు, బియ్యం, నూనె, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.  ఇవి పండించే రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు.  గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లేక  ఇవ్వాళ రైతులంతా అల్లల్లాడుతున్నారు.  ధాన్యం, కూరగాయలు, పండ్లు పండించే రైతులకు ఏమాత్రం గిట్టుబాటు ధర రావడం లేదు.  ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు నిత్యావసర వస్తువులను కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడింది.  ధరలను  అదుపు చేసే విషయంలో  ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందనే విషయం వాస్తవం.  ప్రజల ఆదాయం పడిపోయింది. ధరలు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయి.  పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల యొక్క ఆదాయం మాత్రం పెరగడం లేదు.  కార్మికుల, ఉద్యోగుల ఆదాయం పెరగకపోవడం వల్ల  అధిక ధరలతో ఇబ్బంది పడుతున్నారు.  అవి రెండు రెట్లు పెరిగితే  వీరి ఆదాయం మాత్రం ఒక వంతు పెరుగుతుంది. ఆదాయం పెరగక, ప్రజల యొక్క కొనుగోలు శక్తి పడిపోయి,  ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. అందుకే పంటలు పండించే రైతులకు గిట్టుబాటుధర కల్పించే పద్ధతులలో తగిన చర్యలు తీసుకోవాలి.  అదే విధంగా ధరలు పెరగకుండా, వినియోగదారులకు సరైన పద్ధతులలో నిత్యావసర వస్తువులను అందించవలసిన అవసరం ఉంది.  ఆ విధంగా చెయ్యలేకపోతున్నారు.

అధ్యక్షా, గోదాములలో స్టాక్స్ విపరీతంగా ఉంటున్నాయి.  పప్పుల ధరలు విపరీతంగా పెరిగాయి.  మన రాష్ట్రం నుండి కందిపప్పును తమిళనాడుకు పంపిస్తున్నారు.  అక్కడ నుండి ఎక్స్‌పోర్ట్ జరుగుతున్న మాట వాస్తవమా కాదా? మన రాష్ట్రంలోని ప్రజలకు సరిపడా కందిపప్పు పండింది.  ఆ పంటను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అక్కడ స్టాక్స్ పెట్టి అక్కడ నుండి  ఇతర దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారు.  దాని వల్ల పప్పు ధర బాగా పెరిగింది.  దీనిని ఎందుకు అరికట్టలేకపోతున్నారు, ఏ రకంగా వాళ్లు తరలించుకుపోతున్నారు,  ఏ రకంగా నిల్వలను పెట్టుకోగలుగుతున్నారు అనే విషయాల పై మనం  సీరియస్‌గా ఆలోచించాలి.  అలాగే గోదాములలో బియ్యం స్టాక్ విపరీతంగా ఉంటుంది.  మన అవసరానికి మించి స్టాక్ ఉంది.  లక్షల టన్నుల బియ్యం ఎఫ్.సి.ఐ,  మార్క్‌ఫెడ్ గోదాములలో ఉంటుంది.  ప్రైవేట్ గోదాములలో కూడా స్టాక్ ఉంటుంది.  ఆ బియ్యాన్ని బయటకు తియ్యడం లేదు.  ఈ మధ్య బియ్యం ధర తగ్గింది.  ఆ స్టాక్‌ని బయటకి తీసి సామాన్య, పేద ప్రజలకు అందించడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.  ఇప్పుడున్న పరిస్థితులలో వ్యాట్‌ను మరింత పెంచడం వల్ల అనేక  రకాల వస్తువుల ధరలు పెరుగుతాయి.  మన రాష్ట్రంలో  వరదలు వచ్చి ప్రజలు కష్టాలలో ఉంటే ఈ వ్యాట్‌ను పెంచుతున్నారు. దీని వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి  ప్రజల మీద భారం పడుతుంది. ప్రభుత్వం ధరలను పెంచే విధంగా ముందుకు వెళ్తుంది.  పెట్రోల్, డీజిల్ ధరలు అనేక సార్లు పెంచారు.  ఇవి పెరిగినప్పుడు దీని ఎఫెక్ట్  నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దోహదపడుతుంది.  తద్వారా ప్రజల పై విపరీతమైన భారం పడుతుంది.  పెట్రోల్, డీజిల్ ధరలను

అదుపు చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ధరలు పెరిగినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ తప్పనిసరిగా ఉండాలి. ఇక్కడ ప్రేక్షక పాత్ర వహించినట్లు కనబడుతుంది. ధరలు పెరిగినప్పుడల్లా ప్రభుత్వం తగినటువంటి చొరవ తీసుకొని, జోక్యం చేసుకొని వాటిని అదుపు చేయడానికి ప్రయత్నించాలి. ఇవాళ నిత్యావసర వస్తువుల ధరలు హద్దు లేకుండా పెరిగిపోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ముప్పై కేజీల బియ్యం అందిస్తామని ఎన్నికల ముందు చెప్పారు. కాని, ఇప్పటివరకూ అందించలేదు. అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి కేంద్రం నుండి రావలసిన కోటాను రాబట్టే విషయంలో రాష్ట్రప్రభుత్వం విఫలమయ్యింది. కేంద్రం నుండి మనకు రావలసిన వాటాను రాబట్టకుంటే, మన రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం కలిగించవలసిన పద్ధతులలో సహాయం చెయ్యడానికి అవకాశం ఉండేది. ఆ రకంగా ప్రయత్నాలు జరగడం లేదు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ ఫుడ్ కమిటీ సమావేశాలు రెగ్యులర్‌గా జరగడం లేదు. ఆ సమావేశాలు రెగ్యులర్‌గా జరిగితే ప్రజా పంపిణీ వ్యవస్థ ఏ విధంగా జరుగుతుంది, ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుతున్నాయా లేదా అనేది తెలుస్తుంది. ఫుడ్ కమిటీ సమావేశాలు జిల్లా స్థాయిలో మొక్కుబడిగా ఆరు నెలలకు ఒకసారి జరుగుతున్నాయి. గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ఫుడ్ కమిటీ సమావేశాలు జరగడం లేదు. ఈ సమావేశాలు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, దీపం పథకం కింద కొత్త గ్యాస్ కనెక్షన్స్ ఇస్తామని అన్నారు. కాని, ఇంతవరకూ ఇవ్వడానికి ప్రయత్నం చెయ్యలేదు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రభుత్వం ముఖ్యమైన సమస్యగా పరిగణించాలి. మన జీవనం గడవాలంటే ఈ నిత్యావసర వస్తువులు తప్పనిసరి. మార్కెట్‌లో వీటి ధర న్యాయంగా ఉండాలి. ప్రజల ఆదాయం పడి పోతుంది, వస్తువుల ధరలు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి ఒక ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు ఈ ధరలను నియంత్రించడానికి చర్యలు చేపట్టాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వినియోగదారుల పైన భారం పడుతుంది. దీనిని సరైన పద్ధతులలో అదుపు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, ధరలను నియంత్రించడానికి కావలసిన పద్ధతులను అవలంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.2.30

శ్రీ గుండ మల్లేశ్ (బెల్లంపల్లి) : అధ్యక్షా, ధరల పెరుగుదలకు సంబంధించిన సమస్యను మన రాష్ట్ర ప్రజలు చాలా తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా అభ్యుదయ పార్టీలైన సీపీఐ, సీపీఐ(యం)ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ధరలు పెరగడానికి వరదలు, కరవు ఒక కారణం. అదే రకంగా ద్రవ్యోల్బణం పెరుగుదల కూడా మరొక కారణం. కానీ అన్నింటి కంటె ప్రధానమైన కారణం దొంగ వర్తకులు, బ్లాక్ మార్కెటీర్లు, రైస్ మిల్లర్లు. మనం పండించిన పంటలను వీరు గోదాముల్లో దాచుకొని కృత్రిమమైన కొరతను సృష్టించి ధరల పెరుగుదలకు కారణం కావడం జరుగుతున్నది. తమరి దృష్టికి ఒక విషయం తీసుకరాదలచాను. మన రాష్ట్రంలోని గోదాముల్లో రికార్డు లేకుండా అన్అకౌంటెడ్‌గా ఏవైతే నిత్యావసర వస్తువులను దాచిపెట్టారో, వాటిపైన మా పార్టీ కార్యకర్తలు వెళ్లి దాడులుచేసి ఆ నిల్వలను ప్రభుత్వానికి పట్టించారు. ప్రభుత్వం గోదాముల్లో అక్రమంగా నిల్వచేసిన వ్యాపారులమీద చర్యలు తీసుకోవాల్సింది పోయి, నిల్వలను బయటపెట్టిన మా పార్టీ కార్యకర్తలమీద కేసులు పెట్టారు. ఈ ప్రభుత్వం దొంగలకు మద్దతుగా ఉంది తప్ప సామాన్య ప్రజలకు మద్దతుగా లేదని ఈ సాక్ష్యాలు తెలియజేస్తున్నాయి. నేనేమీ కోపంగా చెప్పడంలేదు, అన్నీ రికార్డెడ్‌గా ఉన్నాయని మీ అందరికీ మనవి చేస్తున్నాను.

ఇవాళ ఒకపక్క ధరల పెరుగుదల వలన సామాన్య ప్రజలు అల్లాడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల మీద పన్నులు వేస్తున్నాయి. వ్యాట్‌తోబాటు రకాల రకాల పన్నులు వేశారు. పెట్రోలు, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. పర్యవసానంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఇవాళ మన ప్రభుత్వం చెబుతోంది, ఒక్కొక్క రేషన్ కార్డుకు 30 కిలోల రేషన్ ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. మీరు ఇస్తున్నారా చెప్పండి? ఎక్కడ కూడా ఇవ్వడంలేదు? అదే రకంగా రేషన్ కార్డు కావాలని అడిగిన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు. నిజంగా ఇచ్చారా? ఇచ్చిన కార్డులకు ఎక్కడా కూడా రేషన్ అందించడంలేదు. రేషన్ కార్డులు పట్టుకొని రేషన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికలకు ముందు ఒక చేతితో రేషన్ కార్డులు ఇచ్చారు, ఇపుడు మరో చేతితో గుంజుకుంటున్నారు. వేసిన విస్తరి గుంజుకొనే విధానాన్ని మీరు అవలంబిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.

మన రాష్ట్రంలో రేషన్ దుకాణాలద్వారా కేవలం ఐదారు వస్తువులను మాత్రమే ఇస్తున్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రలలో 18 నుంచి 22 వస్తువులను చౌకధరల దుకాణాలద్వారా ప్రజలకు అందిస్తున్నారు. మా ప్రభుత్వం చాలా మంచి ప్రభుత్వమని చెప్పుకుంటున్నా, మీరు ఎందుకు అలా చేయడంలేదని అడుగుతున్నాను. ఇవాళ ద్రవ్యోల్బణం పెరిగిపోవడంవలన, ధరలు పెరగడంవలన సామాన్య ప్రజలు, దారిద్ర్య రేఖకు దిగువనున్నవారి సంఖ్య మన రాష్ట్రంలో ఇంకా పెరిగిపోతున్నది. ధరల పెరుగుదలకు కారణం బ్లాక్‌మార్కెటీర్లు తప్ప మరొకరు కారణం కాదు. వారిమీద ప్రభుత్వం కఠినమైన చర్యలు

తీసుకోవడంలేదు. బ్లాక్‌మార్కెటీర్ల మీద, దొంగ వర్తకులమీద కొరడా ఝుళిపించవలసిన అవసరమున్నది. పేదలనుంచి విస్తరి గుంజుకుంటున్నట్లుగా బ్లాక్‌మార్కెటీర్లపై చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

నేను దీనికి ఒక పరిష్కారం కూడా చెబుతాను. దేశప్రజల ఆదాయం పెరగకుండా, ప్రజలు జీవనోపాధి పెరగకుండా, పేద ప్రజలు అభివృద్ధి సాధించకుండా మనం అభివృద్ధి చెందామనడం, దేశం అభివృద్ధి చెందింది అనడం వట్టి బూటకం మాత్రమే. వ్యవసాయ కార్మికులు సుమారు అయిదు వేల మంది రేషన్ కార్డులు కావాలని అడుగుతున్నారు. పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సంవత్సరంలో వంద రోజులు పని కల్పిస్తున్నారు. సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజుకు 200 రూపాయలు వేతనంగా ఇవ్వండి. దానివలన వారి ఆర్థిక పరిస్థితి బాగుపడే అవకాశం ఉంది. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఫుడ్ కమిటీల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సరైన నిర్ణయాలు తీసుకొనేట్లు చూడవలసిన అవసరముంది.

ఇవాళ పెట్రోలు, డీజిల్ ధరలు ప్రపంచ వ్యాప్తంగా తగ్గిపోయాయి. కానీ మన దేశంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌లపై పన్నుల మీద పన్నులు వేసి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తుంది. మన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ప్రయాణం చేస్తున్నది. ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి అయినా సరే పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఏప్రిల్ 8వ తేదీ దేశవ్యాప్తంగా ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్వహించి ప్రజావాణిని వినిపించబోతున్నాయి. మొన్ననే పార్లమెంటుకు ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది. ఈ విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకరావడం జరిగింది. ఎవరి దృష్టికి తీసుకొచ్చినా కూడా దున్నపోతు మీద నీళ్లు పడ్డట్లు ఉంది తప్ప ధరలను తగ్గించే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవు. ధరలు తగ్గించండి, బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారిమీద చర్యలు తీసుకోండి, సామాన్యప్రజలకు అండగా నిలవండి. ఇవన్నీ చేయడంద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందండి. పేదవారి జోలికి వెళ్లకండి, వారి కార్డులను తొలగించకండి. వారి కార్డులను మీరు తొలగిస్తే మీ ప్రభుత్వాన్ని వారు వచ్చే ఎన్నికలో తొలగిస్తారు. అలాంటి పాపం మూట కట్టుకోవద్దని మంత్రి గీతారెడ్డిగారితోబాటు మీ అందరికి చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి) ః అధ్యక్షా, ఆరు నెలల కాలంలో రెండోసారి అధిక ధరల మీద ఈ సభలో చర్చ జరగడం. చర్విత చరణమే గానీ మన ఆలోచనా ధోరణిలో మౌలికమైన మార్పు కనిపించడంలేదు. ఒక ద్వైదీభావం కనిపిస్తున్నది. ఒకపక్క రైతుకు గిట్టుబాటు ధర రావడంలేదు. మరొకపక్క వినియోగదారులకు ధరలు తగ్గలేదు. రెండూ ఒకే కాలంలో చేయాలి. ఎక్కడో ఒక చోట లోతైన పరిశీలన కావాలి. ఉదాహరణకు చెరకు సంగతి చూడండి. చెరకు ధర తగ్గిపోయింది రైతులు గగ్గోలు పెడుతున్నారు. అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో పంచదార ధర పెరగకూడదని మనం అనుకొంటున్నాం. అలాగే ఒక పక్కన వరికి మద్దతు ధరకోసం అన్ని పార్టీలు ఉద్యమాలు చేశాయి. ప్రధానమంత్రిగారికి నేను కూడా లేఖ రాశాను. కానీ బియ్యం ధర పెరగకూడదని అనుకొంటున్నాము. ఎంత కాలం ఈ ద్వైదీ భావంతో పాలన చేస్తున్నాం. Conflicting objectives తో విభిన్నమైన లక్ష్యాలు పెట్టుకొని, కాసేపు ఆ లక్ష్యం, కాసేపు ఈ లక్ష్యం అంటే రెండూ నెరవేరవు. ఇవాళ దేశంలో జరుగుతున్నది అదే.

లైసెన్సింగ్, పర్మిట్ రాజ్యం వల్ల, కోటా రాజ్యం వల్ల ధరలు అదుపులోకి వస్తాయనే భావం సభ్యులలో చాలా మంది వద్ద నేను చూశాను. చాలా కష్టపడి ప్రభుత్వం నోట్ తయారుచేసింది కానీ అందులోని మౌలికమైన లోపం ఏమిటంటే ధరలను బలవంతంగా బెత్తం పెట్టి నియంత్రిస్తే తగ్గుతాయనే భావం ఈ నోట్‌లో ఉంది. పౌరసరఫరాల శాఖ కేవలం ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్, అధికారులు, విజిలెన్స్ వల్ల అయిపోతుందనే భావన దీనిలో కనిపిస్తుంది. ఇంతకంటె పొరపాటు భావన మరొకటి లేదు. ఈ నిత్యావసర వస్తువుల చట్టాన్ని ఎక్కడ అమలుచేస్తే అక్కడ అవినీతి చాలా విశృంఖలంగా పెరిగిపోతుంది. ఇవాళ మన రాష్ట్రంలో సివిల్ సప్లైస్‌లో విజిలెన్స్ విభాగం లేదు. నేను ఇపుడే మరలా కనుక్కున్నాను. ఆ శాఖ ఉన్నప్పుడు ఆ శాఖలోని ఒక్కొక్క కానిస్టేబుల్ పోస్టుకోసం నలుగురు ఎమ్మెల్యేలు పట్టుబట్టి రికమెండ్ చేసేవారు. ఈ సభలోని చాలా మందికి ఆ సంగతి తెలుసు. వీరందరూ దేశ సేవ కోసం ఇక్కడ కూర్చున్నారా? అందుకోసం సిఫార్సులు చేస్తున్నారా? ఎంత ఎక్కువ నియంత్రిస్తే అంత ఎక్కువ అవినీతి పెరుగుతుంది తప్ప న్యాయం జరగదు.

రాష్ట్రంలో రెండు కోట్ల ఇరవై లక్షల తెల్ల రేషన్ కార్డులున్నాయని అంటున్నారు. కొన్ని చోట్ల రెండు కోట్ల నాలుగు లక్షల తెల్ల రేషన్ కార్డులున్నాయని అంటున్నారు. మన రాష్ట్రంలో కోటీ పదమూడు లక్షల జాబ్ కార్డులున్నాయి. నిజంగా పేద కుటుంబాలలో, కుటుంబానికి ఒకటి ఇస్తే కోటీ పదిహేడు లక్షలు అవుతాయి. మన రాష్ట్రంలో రెండు కోట్ల నాలుగు లక్షల తెల్ల కార్డులు ఉన్నా, రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలలో కొన్ని లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు లేవు. నాకు తెలిసిన వందల కుటుంబాలు వీటిలో ఉన్నాయి. నిజంగా నిరుపేద కుటుంబాలకు తెల్ల కార్డులు లేవు. ఎక్కడికి వెళుతోంది ఈ డబ్బు? నిజంగా ఏమి జరుగుతోంది? దీనిని సరిచేయకపోతే, అర్హులకు తెల్లకార్డులు అందించకపోయినట్లయితే వేల కోట్ల రూపాయలు ఖజానానుంచి పోతాయి గానీ నిజమైన పేదలకు మాత్రం న్యాయం జరగదు. ఇక తాత్కాలిక నియంత్రణ చేయక తప్పదు. ఇపుడు ఒక్కసారిగా దీర్ఘకాలిక చర్యలు చేపట్టలేం. దానిలో భాగంగా దిగుమతి చేసుకోక తప్పదు. ఇంతకు ముందు మిత్రులు చెప్పారు. బియ్యం విషయంలో గానీ, గోధుమల విషయంలో గానీ, పంచదార విషయంలో గానీ ధర తక్కువగా ఉన్నప్పుడు విదేశాలకు అమ్మడం, ధర ఎక్కువగా ఉన్నప్పుడు దిగుమతి చేసుకోవడం. దానిలో అవినీతి ఉందో,లేదో నేను చెప్పలేను గానీ కచ్చితంగా దూరదృష్టిలేని విధానం కనిపిస్తుంది. రెండోది, నందన్ నీలేకని కమిటీ వల్ల వచ్చే ఏడాది చివరికల్లా భారతదేశంలో యూనిక్ ఐ.డి. విధానం వస్తుంది.

మ.2.40

ఈ విధానం మొట్టమొదట వచ్చేది ఆంధ్ర ప్రదేశ్‌లోనే అని నేను విన్నాను. ఈ యూనిక్ ఐడీ నెంబర్, ఐరిస్ కార్డ్ నెంబర్ మరియు జాబ్ కార్డ్స్‌ని రికన్సైల్ చేసి నిజంగా పేదలకు వచ్చే ఏర్పాటు చేయండి. పేదలు కాని వారిని ఇందులో నుంచి తీసేయండి. నేను గత సమావేశంలో కూడా చెప్పాను. రష్యాలో స్టాలిన్ గ్రాడ్‌లో మార్షల్ జుకో ఒక కుటుంబం వారు చచ్చిపోయిన మనిషి పేరుతో అదనంగా రేషన్లు పొందారని వాళ్లని కాల్చి పారేశారు. అంత కాఠిన్యముంటే తప్ప నియంత్రణలు అమలుచేయటంసాధ్యం కాదు. ధరలు అదుపులోకి రావు. కాని అవి తాత్కాలిక ప్రయోజనాల గురించి చెబుతాయి. దీర్ఘకాలిక విషయాల గురించి ఆలోచించుకోవాలి. తాత్వికంగా ఆర్థిక విధానాల్లో రెండు మౌలిక సిద్ధాంతాలున్నాయి. ఒకటి లైసన్స్, పర్మిట్, కోటాలతో మొత్తం పరిమితులు విధించి వాటిని నియంత్రించుకోగ లమన్న నమ్మకం. రెండు పక్కనే ఉత్పత్తిని, పోటీని పెంచి స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంచుతూ ధరలు అదుపులోకి తీసుకురావాలన్న నమ్మకం. చరిత్ర ఏం చెప్పిందంటే – ఉత్పత్తిని పెంచాలి, పోటీని పెంచాలి, స్వేచ్ఛా వాణిజ్యం రావాలే తప్ప గవర్నమెంట్ బెత్తం

పట్టుకుంటే లంచాలు పెరుగుతాయి గాని సరఫరాలు పెరగవు దీర్ఘకాలంలో. పారిశ్రామిక ఉత్పత్తులను మీరు చూసినట్లైతే ఇవాళ ధరలు నిజానికి తగ్గుతున్నాయి.ఎందుకంటే పోటీ పెరిగింది. ఉత్పత్తి పెరిగింది. అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం వున్నది. ధరలు పెరుగుతున్నది వ్యవసాయోత్పత్తుల్లో లేదా ముడిచమురు విషయంలో. ముడి చమురు విషయం గురించి మనం ఏం చెప్పినా కూడా అంతర్జాతీయ మార్కెట్ మీద ఆధారపడి వుంటుంది కాబట్టి దాని మీద మనం ఏం మాట్లాడలేము. వ్యవసాయోత్పత్తుల ధరలు పెరగడానికి కారణం డిమాండ్–సప్లై గ్యాప్. కాని మన దగ్గర పెరుగుతున్న జనాభా అవసరాల మేరకు సప్లై పెరగడం లేదు. దురదృష్టవశాత్తూ కొన్ని రంగాల్లో ముఖ్యంగా పప్పుదినుసులు, నూనె పదార్థాల్లో నిజానికి సప్లై మరియు ఉత్పత్తి తగ్గుతూ వుంది. దానిని మనం పెంచుకుంటూ పోవాలి. దాన్ని పెంచడానికి ఆలోచించడంతోబాటు, తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఆహారాల గురించి కూడా ఆలోచించాలి. హిందీలో జిద్ అనే మాట ఉపయోగిస్తారు. ఇక్కడ జిద్ చేస్తే లాభం లేదు. ఇవ్వాళ ముతక బియ్యం అంటే ఎర్రబియ్యం అంటేనే ప్రతిఘటన వస్తున్నది. అలాగే రాగి, జొన్న అంటే కూడా ప్రతిఘటన వస్తున్నది.

అధ్యక్షా, నేను భోజనంలో నూటికి తొంభై అయిదు పాళ్లు తినేది ఇవ్వాళ ఎర్రబియ్యం లేదా ముతకబియ్యమే. అలాగే నేను భోజనంలో తినేది రాగి, జొన్న. ఇది తప్పేం కాదు. చిరుధాన్యాలకు ఇవాళ మనం డిమాండ్ తగ్గించేసి పనికిరాని వాటి కోసం..... పనికిరాని అనే మాట నేను ఈ సభలో కావాలనే అంటున్నాను. పనికిరాని, పౌష్టికాహారం లేనటువంటి బాగా పాలిష్ చేసినటువంటి తెల్ల బియ్యానికి డిమాండ్ పెంచి మనుషుల్లో వున్న ఆలోచనను చెడగొట్టేసి ఇవాళ అదే నాగరికత అని చెప్పుకుంటున్నాము. ఈ సభ నుంచి స్పష్టంగా ఈ సంకేతం వెళ్లాలి. మనకు ఇవాళ చిరుధాన్యాలు అని, తక్కువ ధాన్యాలు అని లేవు. రాగి, జొన్న మంచిది. అలాగే ముతక బియ్యం చాలా మంచి ఆహారం. వీటిని వదిలేసి నాగరికత పేరుతో వాటికి డిమాండ్ పెంచవద్దు, ధరలు పెంచవద్దు. అలాగే మంచినూనె గురించి చెప్పాల్సి వస్తే మంచినూనె రేటు పెరుగుతోంది. అదే పామాయిల్ ధర అంతగా పెరగటం లేదు. కాని మనకు మంచినూనే కావాలి. అంటే వేరుశెనగ నూనెనే కావాలి. వేరు శెనగ నూనె వల్ల గుండె జబ్బులు రావటం తప్ప వేరే ప్రయోజనం లేదు. నేను ఒక డాక్టర్‌గా చెబుతున్నాను. మూడవది పప్పులు. కందిపప్పు ధర పెరిగిపోతూ వున్నది.కానీ ఉత్పత్తి పెరుగుతున్నప్పటికి కూడా సోయా పప్పుకు రాష్ట్రంలో డిమాండ్ లేదు. నేను ఇచ్చిన వివరం కరెక్టా, కాదా అని అడగడం కోసం వెళ్లాను. శెనగపప్పు ధర చాలా తక్కువగా వుంది. శెనగపప్పు ఏం పాపం చేసింది? ఎందుకు దానిపై ప్రత్యామ్నాయ ఆహారంగా దృష్టి సారించడం లేదు. కందిపప్పే ఎందుకు వాడాలి? ఆర్థిక వేత్తలు చెప్పేది సబ్‌స్టిట్యూట్ డిమాండ్ అంటారు. అంటే లింక్ డిమాండ్. ఒకదానికి డిమాండ్ పెరిగితే ఇంకొక దానికి డిమాండు తగ్గుతుంది. ఆ రకంగా ఎక్కువ డిమాండ్ వున్నదానికి డిమాండ్ పెంచేసి గందరగోళం చేస్తే లాభం లేదు. ఈ విషయాలపై దీర్ఘకాలికంగా ఆలోచించి వ్యవసాయోత్పత్తుల్ని పెంచాలి. ఈ విషయంలో రాష్ట్రం వైఫల్యం చెందింది. ధరల పెరుగుదల విషయంలో ఎన్ని చర్యలు తీసుకున్నా అవి అదుపులోకి రావడం లేదు. కారణం ఉత్పత్తి పెరగడం లేదు. అట్లాగే ఉత్పాదకత పెరగడం లేదు. ఇది కఠోరమైన వాస్తవం. ఎందుకంటే రైతులకు ఏ పంట వేస్తే గిట్టుబాటో తెలియదు. ప్రతి సంవత్సరం చూస్తున్నాము. టమోటా గాని, ఉల్లిగడ్డ గాని, కొన్ని పళ్లు, కూరగాయలు చూడండి. ఒక్కొక్కసారి ధరలు పెరిగిపోతాయి. మూడు నెలల తరువాత తీసుకుంటే ధరలు పూర్తిగా తగ్గిపోయి రైతులకు నష్టం వస్తుంది. రైతులు కుంగిపోతారు. ఆ తరువాత రైతులను ఎవరూ పట్టించుకోరు. ఇలా కాకుండా రైతు పంట వేసే ముందు మార్కెట్‌లో ఎవరు ఏ పంట వేస్తున్నారో తెలియటం కోసం దయచేసి ప్రతి మూడు నాలుగు గ్రామాలకు కంప్యూటరైజ్డ్ డయాగ్రమ్స్ పెట్టినట్లైతే రాష్ట్రంలో ఎక్కడ ఏ పంట ఎంత విస్తీర్ణంలో వేసింది అన్న వివరాలు రైతులకు అర్థమవుతాయి. రేటు ఉన్నట్లయితే రైతుకు రేటు

వస్తుంది. మార్కెట్ డిమాండును బట్టి సప్లై కూడా జరుగుతుంది. ధరలు అదుపులోకి వస్తాయి. ఈ చిన్న పనికి అయ్యే ఖర్చు సంవత్సరానికి రూ. 50 నుంచి 60 కోట్లు మాత్రమే. ఇది మనం చేయము. కాని కొన్ని వేల కోట్ల రూపాయలు వేరే వాటి కోసం పెట్టటానికి సిద్ధంగా ఉంటాయి ప్రభుత్వాలు. రైతులకు లాభాన్ని చేకూర్చే పనిని మనం చెయ్యము. రైతుల ఉత్పత్తికి సంబంధించి ప్రధానంగా కావాల్సింది ట్రాన్స్‌పోర్ట్, స్టోరేజ్, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్. వీటికి ఏ రకమైన ఏర్పాట్లు చేయడం లేదు ఇవ్వాళ. టమోటాలకు ప్రాసెసింగ్ గనుక వున్నట్లయితే కిలోకి ఒకసారి రూ. 30/- ఆ తరువాత ఒక రూపాయి నుంచి పావలాకు తగ్గిపోయే పరిస్థితి వుండదు. అలాంటి ఏర్పాటు మనం చెయ్యాలి.

అట్లాగే కిరోసిన్ విషయానికి వస్తే మన రాష్ట్రంలో దాదాపు ఐదున్నర కోట్ల లీటర్ల కిరసనాయిలు అవసరమౌతుంది. దాన్లో నూటికి ఎనభై, ఎనభై అయిదు పాళ్లు ఖచ్చితంగా నల్లబజార్లో డీజిల్ అడల్టరేషన్ కోసం వెళుతున్న మాట కఠోర వాస్తవం. దేశంలో దాదాపు రూ. 20 వేల కోట్ల సబ్సిడీ కిరోసిన్ మీద వెళుతోంది. ఇవాళ 2010 లో మనం వున్నాం. ఇవాళ లైటింగ్, వెలుతురు కోసం సోలార్ పవర్ ఎల్ఇడి ని ఉపయోగించినట్లైతే ఎంతో బాగుంటుంది. మన మొబైల్ ఫోన్స్‌లో కూడా ఈ సోలార్ పవర్ ఉపయోగిస్తున్నారు. ఆ పద్ధతిలో ప్రతి ఇంటికి పేదలకు సరఫరా చేసినట్లైతే దేశంలో రూ. 10 వేల కోట్ల సబ్సిడీని ప్రతి సంవత్సరం తగ్గించవచ్చు. సోలార్ పవర్ లైటింగ్ ఉత్పత్తిని ప్రోత్సహించి ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఏర్పాట్లు చేస్తే వేలాదిమందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. అదేవిధంగా ఇవాళ కుకింగ్ కోసం ప్రత్యామ్నాయంగా గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాల్సిన అవసరముంది. గ్యాస్ కనెక్షన్స్‌కు రూ. 1200/- అవసరమౌతాయి. కానీ ఇవ్వాళ జంటనగరాల్లో గ్యాస్ కనెక్షన్ల కోసం ఆమ్యామ్యాలు కలుపుకుని రూ. 6, 7 వేలు అవుతుంది. జంటనగరాల్లోనే ఇలాంటి పరిస్థితి వుంటే గ్రామాల్లో ఎలా వుంటుందో అలోచించవచ్చు. అందుకని వాళ్లకు రూ. 1200/- కి గ్యాస్ కనెక్షన్ ఇచ్చి గ్యాస్ సరఫరా చేయండి. దాని వల్ల కిరోసిన్ సబ్సిడీ తగ్గుతుంది. ప్రజల అవస్థలు కూడా తగ్గుతాయి. దీనికి తప్పనిసరిగా మీరు చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. వీటి కోసం ఉత్పాదకతను ఉత్పత్తిని పెంచి లైసెన్స్, పర్మిటు, కోటా రాజ్యానికి స్వస్తి పలికితేనే ఈ నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోకి వస్తాయి. మేమేదో రెండు రూపాయలకు కిలో బియ్యమిస్తున్నామని అటున్న వారు లేదా ఇటున్న వారు అంటే మేం ఉచితంగా ఇస్తామని మరొకరు అంటే లేదా రెండు కోట్ల కార్డులిచ్చామని చెప్పేవారు ఒకరయితే ..... ఇవన్నీ కూడా ఖజానా నుంచి ఇస్తూ ఏదో పేదలకు ఉచితంగా ఇస్తున్నట్లు నటించి దాన్లో 70, 80 శాతం మధ్యదళారులు తినేస్తుంటే మౌనంగా కూర్చుని ఓట్ల రూపకంగా మార్చుకుంటున్నారు. కాబట్టి ఇది దీర్ఘకాలికంగా నష్టాన్ని చేకూర్చే విషయంగా గుర్తించండి. ఇప్పటికైనా పేదవాళ్లని వాళ్ల కాళ్ల మీద వాళ్లని నిలబెట్టండి. అంతేగాని మేము ఉచితంగా ఇస్తామని ఒకరంటే మేము కూడా ఉచితంగా ఇస్తామని మరొకరు అనడం వల్ల అడల్టరేషన్ జరుగుతుంది.

సివిల్ సప్లై ఆఫీసర్ కావాలంటే పోస్టింగ్ కోసం గాని, ట్రాన్స్‌ఫర్ కోసం గాని లక్షల రూపాయల అవినీతి జరుగుతుంది. ఈ అవినీతిని మార్చే ఏర్పాటు చేసి ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచే విధంగా పేదరికాన్ని తొలగించే విధంగా ఏర్పాటు చేయండి. ఈ రకమైన పేదరికాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తూ, ప్రజలకు తాత్కాలిక అవసరాలకంటే దీర్ఘకాలిక చర్యల కోసం మిగతా శాఖల సమన్వయం కావాలి కాబట్టి వారి సమన్వయంతో రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో కూర్చుని కృషి చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు నమస్కారాన్ని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ(రామగుండం) : అధ్యక్షా, నిత్యావసరాల ధరలు పెరగడానికి ముఖ్యమైన కారణం డిమాండు-సప్లైల మధ్య వ్యత్యాసం. మనం ప్రతిసారి చూస్తున్నాము. ఎప్పుడైతే డిమాండు పెరిగి సప్లై తక్కువ అవుతుందో అప్పుడు ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ప్రభుత్వమే కాదు ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ఇది జరుగుతూనే వస్తున్నది. దీనిని రాజకీయం చేయడం కాదు. మొదటి నుంచి జరుగుతూనే వున్నది. కానీ మనం ఎప్పుడు కూడా డిమాండ్ పెంచడానికి మద్దతు ధర ప్రకటిస్తూ వస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలావరకు మద్దతు ధర ప్రకటిస్తూ వచ్చింది. ముఖ్యంగా రైస్ విషయంలో చూసుకుంటే ఎక్కడైతే మనం మద్దతుధర బాగా ఇచ్చామో కోర్స్ రైస్ చాలా పెరిగింది. కాకుంటే మనం ఫైన్ రైస్‌కి, కోర్స్ రైస్‌కి ఒకటే ధర పెట్టాము. కానీ కోర్స్ రైస్ ప్రొడక్షన్ కాస్ట్ తక్కువ గనుక కోర్స్ రైస్ ప్రొడక్షన్ ఎక్కువ వచ్చింది. ఫైన్ రైసు ఉత్పత్తి పూర్తిగా తగ్గి మళ్లీ ఫైన్ రైస్ ధరలు చాలా పెరిగాయి.

మ.2.50

అప్పుడు మార్కెట్ అబ్జర్వేషన్స్‌తో కూడా రైతులు మారుతుంటారు. ఈ సంవత్సరం ఏం జరిగిందంటే – మంచి రేటు వచ్చిన దానికి చాలామందికి ఫైన్ రైస్ ఇవ్వడం జరిగింది. దానితో, ఈ రోజు ఫైన్ రైస్ రేటు కంట్రోల్ దానంతటదే జరిగిపోయింది. అందుకని, ఎప్పటికప్పుడు మార్కెట్‌ను అబ్జర్వ్ చేస్తూ, డిమాండ్ –సప్లైని మేనేజ్ చేయడం గవర్నమెంట్ బాధ్యతగా వుంటుంది. మనం ఈ విషయంలోకి వస్తే, ఈ నిత్యావసర వస్తువుల్లో ఎక్కువగా కూరగాయలు పెంచేందుకు ఈ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకిల్ ఇరిగేషన్, తరువాత పందిళ్లు వేయడానికి గాని రకరకాల ప్రోత్సాహకాలిస్తూ, వెజిటబుల్స్ వాటి ధరలు పెరగకుండా నియంత్రణ చేయడానికి ప్రభుత్వం చాలా పనిచేస్తోంది. ఇందాకొక మిత్రులు చెప్పారు. వ్యాట్ పెంచడం వల్లనే ధరలు పెరుగుతున్నాయి అని చెప్పారు. వ్యాట్‌కు, ఈ నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు చాలావరకు సంబంధం లేదని నేను ఖచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే, చాలా వస్తువులు ఈ వ్యాట్‌లో జీరో వ్యాట్ క్రిందకు వస్తాయి. ఎందుకంటే, ఇది సైంటిఫిక్‌గా డిసైడ్ చేసింది. కొన్ని మటుకు 1% లో వస్తాయి, కొన్ని 4% లో వస్తాయి. ఒక్క సిమెంట్ తప్ప, మిగతా వాటికి ఏదీ కూడా ఈ వ్యాట్‌లో అంతగా ఎఫెక్ట్ లేదు. పోతే, మనం ఇక్కడ చాలా అబ్జర్వ్ చేయాల్సిందేమంటే – చాలావరకు ఏం జరుగుతుందంటే, ఎప్పుడైతే డిమాండ్ ఎక్కువగా వుండి, సప్లై తగ్గుతుందో అప్పుడు బ్లాక్ మార్కెట్ ఎక్కువయ్యే అవకాశం వుంటుంది. దీన్ని నియంత్రించాల్సిన బాధ్యత కూడా గవర్నమెంట్ మీద ఎక్కువగా వుంటుంది. అది కూడా చాలా ఎఫెక్టివ్‌గా జరుగుతుంది. చాలావరకు ఎంతోమంది బ్లాక్ మార్కెట్ చేసే వాళ్లను ఈ మధ్యకాలంలో పనిష్ చేయడం జరిగింది. నేను ముఖ్యంగా చెప్పేదేమంటే – దీన్ని రాజకీయం చేయకుండా, అందరం కలిసి దీన్ని ఏరకంగా నియంత్రించాలి, ఏ రకంగా బ్లాక్ మార్కెట్‌ను మనం తగ్గించాలి, ఏ రకంగా రైతులను టైంలో గైడ్ చేసి ప్రోత్సహించాలనే దాని మీద మనం శ్రద్ధ వహిస్తే, తప్పకుండా ఈ ధరల నియంత్రణ జరుగుతుంది.

ఇందాక మనం చెప్పినాము. రైతుకు గిట్టుబాటు ధర దొరకాలి. అదేవిధంగా, యూజర్‌కు తక్కువ ధరకు దొరకాలి. అంటే, definitely, there is a relation. ఇప్పుడు మనం పప్పు విషయం చూస్తే, గిట్టుబాటు ధర క్వింటాలుకు రూ.900, 1000 ఫిక్స్ చేసి, అదే మార్కెట్‌లోకి వచ్చి రూ. 50 ధర తగ్గితే డెఫినెట్‌గా అక్కడ తప్పు జరుగుతుంది. అందుకనే మనం గిట్టుబాటు ధర నుంచి ప్రాసెస్ అయిన తరువాత ఫినిష్డ్ ప్రోడక్టు ధర ఎంత వుంటుంది, ప్రాఫిట్ ఎంత వుందనే దాని మీద ఒక నియంత్రణ జరిపితే, ఆ నియంత్రణకు మించి జరిగిందంటే, షార్టేజి అన్నా వుండాలి లేకపోతే బ్లాక్ మార్కెట్ వుండాలి గనుక దానిమీద నియంత్రణ చేస్తారు. ఫైనల్‌గా నేను ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే, మనం సపోర్టు ప్రైస్‌ను సైంటిఫిక్‌గా డిసైడ్

చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, దాని ప్రొడక్షన్ కాస్ట్ తీసుకుని, సపోర్టు ప్రైస్ ఫిక్స్ చేయాల్సిన అవసరముంది. అదేవిధంగా create sufficient fund to subsidize transport cost. మనం చూస్తున్నాం అధ్యక్షా. ఒక ప్రాంతంలో టమాటాలు కిలో రూ. 1/- వుంటే, ఇంకొక రోజున కిలో రూ. 30/- వుంటుంది. అందుకని, ఇక్కడ ట్రేడర్స్‌కు మనం సపోర్టు చేయాల్సిందేమంటే, ట్రాన్స్‌పోర్టు కాస్ట్ సబ్సైడ్ చేయగలిగితే మనం ఈ ధరలను బాగా నియంత్రణ చేయగలుగుతాం. అధ్యక్షా, అలాగే ఫార్మర్స్‌కు కూడా సైంటిఫిక్ గైడెన్స్ ఇవ్వాలి. నేను చిన్నవాడిగా వున్నప్పుడు, పంచాంగ శ్రవణం రోజు రైతులందరూ వచ్చే వాళ్లు. ఈ సంవత్సరం దేనికి ధరలు బాగా వస్తాయనంటే ఆ పంటను వేసే వాళ్లు. కానీ, అప్పటికీ, ఇప్పటికీ బాగా మార్పు వచ్చింది. బాగా సైంటిఫిక్‌గా నెక్స్ట్ ఫ్యూచర్ డిమాండును గమనించి, డిమాండ్ అండ్ సప్లైకి తగ్గట్టుగా గైడ్ చేయాల్సిన అవసరముంది. అదేకాకుండా, ఇందాకొక మిత్రులు చెబుతున్నారు. చాలా ధరకు ఇంపోర్టు చేస్తున్నారని. అవసరంపడితే ఎక్కువ ధరకైనా ఇంపోర్ట్ చేసి, ఇంటర్ స్టేట్ గాని, ఇంటర్నేషనల్‌గాని మనం ఇంపోర్టు చేసి, ప్రైస్ రైజ్‌ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద వుంటుంది. ఇంకొకటి చాలా ముఖ్యమైనదేమంటే – కొన్ని ఇండస్ట్రీలు కాక్‌టెయిల్ అవుతాయి. మనం చూస్తున్నాం సిమెంట్ ప్రైసెస్ గాని, స్టీల్ ప్రైసెస్ గాని సీజన్‌వచ్చేటప్పటికి అబ్‌నార్మల్‌గా ఫోర్ టైమ్స్, ఫైవ్ టైమ్స్ పెరిగిపోతున్నాయి. అందుకని, వీటిని కూడా సైంటిఫిక్‌గా సీజన్‌కు, నాన్ సీజన్‌కు వుండే వ్యత్యాసం తగ్గేట్టుగా తప్పకుండా దీన్ని కూడా అవసరమైతే ఇంపోర్ట్ చేసి ధర నియంత్రించే విధంగా కూడా ప్రభుత్వం వెన్నంటి వుండాలి. దీనికొక విజిలెంట్‌గా ఒక సిస్టం డెవలప్ చేసి, ఎప్పుడు ధరలు పెరిగితే, అప్పుడు నియంత్రణ కోసం స్టడీ చేయడానికి కూడా ప్రభుత్వంలో ఒక సిస్టం ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను.

డా. ఎస్. శైలజానాథ్(శింగనమల) : అధ్యక్షా, పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ, ఫ్రీ మార్కెట్స్ గురించి మాట్లాడారు. నేను ప్రైసెస్ గురించి మాట్లాడటం లేదు. ఒక సిద్ధాంతం, చర్చ జయప్రకాశ్ నారాయణ్ గారు అట్లా విసిరేసి వెళ్లిపోయారు. కాకపోతే, ఆ సిద్దాంతం గురించి మాట్లాడేటప్పుడు, ఆయా దేశాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పరిశీలించవలసిన బాధ్యత గౌరవ సభ్యులకు వుంటుంది. ఈ రోజున ఫ్రీ మార్కెట్ అనేది ఎంత ప్రమాదభరితమో చాలా విషయాలు వినిపించబడ్డాయి. ఉదాహరణకు ఒక ప్రొడక్టుని ఫ్రీ మార్కెట్‌లో మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తే, అల్టిమేట్‌గా అది మోనోపొలికి దారితీస్తుంది. ఉదాహరణకి ఈ దేశంలోనే ఒక పది సంవత్సరాల కాలంలోనే రిలయన్స్ అనే సంస్థ ఎంత మోనోపొలిక్ పవర్‌గా మారిందనే విషయం మనకందరకి తెలుసు. చివరికి గడ్డం గీసుకునే షాపులు కూడా పక్కకు పోతున్న విషయం గమనిస్తున్నాం. కాబట్టి, మిక్స్‌డ్ ఎకానమీ వున్న మనలాంటి దేశాల్లో కేవలం మార్కెట్ శక్తుల యొక్క అంచనాలకు, వాటి యొక్క పరిధులకు అనుకూలంగా పోలేము సార్. కాబట్టి, దయచేసి జయప్రకాశ్ నారాయణ్ గారు ఆ విషయం పట్ల ఆలోచించాలి. ఈ దేశ ఎకానమీ మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనే విషయం దయచేసి గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. ఇంకొక్క మాట సార్.. ఈ దేశంలో గవర్నమెంట్ కంట్రోల్ వుండాల్సిందే, మార్కెట్ ఇంటర్వెన్షన్స్ కూడా వుండాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాను.

(ఈ సందర్భంలో తె.దే.పా. సభ్యురాలు శ్రీమతి ఏ.అన్నపూర్ణ గారు తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం) : అధ్యక్షా, ఒకే ఒక్క విషయం చెబుతాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీకు అవకాశం ఇస్తే, మళ్లీ అన్నపూర్ణమ్మ గారికివ్వాలి. ఎస్.. అన్నపూర్ణమ్మ గారూ.. రెండు నిమిషాల్లో ముగించండి.

శ్రీమతి ఏ.అన్నపూర్ణ(ఆర్మూరు) : థాంక్యూ సార్. సార్, అప్పటి నుంచి మాట్లాడాలని నేను చేతులెత్తుతూనే వున్నాను. స్పీకర్ సార్ థాంక్యూ. సార్, ఇప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమన్నది చాలా ఆందోళనకరంగా వుంది. ముఖ్యంగా పేదవాళ్ల బ్రతుకు ఎంత భయంకరంగా వుందంటే, చాలా భయపడే పరిస్థితిలో వున్నారు. దీన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరమున్నది. ప్రతిపక్షాల వాళ్లు విమర్శిస్తున్నారు, కానీ మేము చేసేది చేస్తాం అనంటే కరెక్టు కాదు. అన్నింటికంటే ముఖ్యమైనదేమంటే – 2004 నుంచి ఇప్పటివరకు 200 సార్లు మనకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. 200 శాతం పెరిగాయి. అయితే, ఎన్నికలప్పుడు తీసుకుంటే, ధరల స్థిరీకరణ కోసం రూ. 500 కోట్లు కేటాయిస్తామని అప్పుడు మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. దానితోబాటు, కుటుంబానికి 20 కిలోలు కాకుండా, 30 కిలోల రైస్ ఇస్తామని చెప్పారు. సబ్సిడీ మీద రూ. 100 ఒక్కొక్క గ్యాస్ సిలిండర్‌కు తగ్గిస్తామని చెప్పి, అనాడు అధికారంలోకి వచ్చేముందు ఎన్నికలప్పుడు మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. మరి మొన్న బడ్జెట్ ప్రసంగంలో గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు, ముఖ్యమంత్రి గారు ఒక మాట మాట్లాడారు. ఎందుకంటే, మ్యానిఫెస్టోలో పెట్టింది, 5 నెలల కోసం కాదు, 5 సంవత్సరాల్లో ఎప్పుడైనా పెడతాము అని వారు చెప్పడం జరిగింది. ఫ్రీ కరెంటు కూడా 9 గంటలిస్తామని ఆ రోజు చెప్పారు. ఫ్రీ కరెంటు మీద గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు ఆ మాట గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. మరి ఎన్నికలప్పుడే, 5 సంవత్సరాల్లో ఎప్పుడైనా మేము పెడతామని చెప్పి, ఎన్నికలకి పోతే ప్రజల ముందుకుపోతే బాగుండేదని నేను ఈ సందర్భంగా అనుకుంటున్నాను.

అదేవిధంగా, ఈ రోజు ఇంకొకటేమంటే.. ఎందుకంటే మీరు మ్యానిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు పోయినప్పుడు జరిగినటువంటి వాస్తవాలను చెబుతున్నాను. మరొకటి అధ్యక్షా. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి గౌరవ మంత్రి గారు చాలా పెద్ద ఎత్తున చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : దానికి, దీనికి సంబంధం లేదండీ.

SMT. A. ANNAPURNA: This is also point అధ్యక్షా. అయితే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పెట్టడానికి కారణమేమని చెప్పారంటే – పేదలకి కడుపు నిండాలి, పేదలు ఎక్కడా కూడా ఉపవాసం లేకుండా వుండాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం పెట్టామని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో మనం ఒక్కొక్క కూలీకి ఎంతిస్తున్నాము అధ్యక్షా? రూ. 84 నుంచి 86/– మాత్రమే ఇస్తున్నాము. మరి ఈ రోజు ధరలు తీసుకుంటే, నూనె తీసుకుంటే రూ. 74/–., బియ్యం తీసుకుంటే రూ. 35/–, కందిపప్పు తీసుకుంటే రూ. 72/–, పెసరపప్పు తీసుకుంటే రూ. 86/– వుంది. మరి కూలేమో రూ. 84 నుంచి 86 వరకు మాత్రమే ఇస్తున్నాము. అధ్యక్షా, ధరలు ఇంత పెంచినప్పుడు పేదవాళ్లను ఆదుకున్నవాళ్లు ఎట్లా అవుతారని ఒక్కసారి మీరు ఆలోచించవలసిన అవసరముంది అధ్యక్షా. అదేవిధంగా, రైతు బజార్లు అధ్యక్షా. మా గౌరవ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రైతు బజార్లను పెట్టినాము. రైతు బజార్లు ఎందుకు పెట్టినామంటే, రైతులకి వారు పండించిన పంటలకి వారే స్వతంత్రులుగా, వారే రాజులుగా వారి ఉత్పత్తులు వారే అమ్ముకోవాలి, వారికి వారే లాభపడాలని అక్కడున్నటువంటి దళారుల వ్యవస్థను మేము అరికట్టాము. దళారుల వ్యవస్థ మీద ఉక్కుపాదం మోపినారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. మరి ఈ రోజు రైతు

బజార్లు నిర్వీర్యమైపోయాయి. రైతు బజార్లకు పోవాలంటే బాధనిపిస్తుంది. దళారులు ఎక్కడికక్కడ విర్రవీగుతున్నారు. ప్రతి ఒక్క రైతు ఈ రోజు బాధపడుతున్నాడు. దురదృష్టమేమంటే, ఆ రోజు కరువు రాకపోతే ఈ రోజు ఈ ప్రభుత్వం అధికారంలో వుండేది కాదని చెబుతున్నాను.

మ.3.00

ఎందుకంటే, ఆరోజు కూడా నేను మాట్లాడాను. కరెంట్ విషయంలో ఫ్రీ కరెంట్ ఇస్తామని చెప్పారు.

MR.SPEAKER: Please conclude. We are not going to supply of free power and all that.

శ్రీమతి ఏ. అన్నపూర్ణ : అయితే అధ్యక్షా, కరెంట్ అంశం మీద ఇందాక పెద్దలు మాట్లాడారు. అయిదు గంటలు కూడా కరెంటు రాని పరిస్థితి ఉంది.

MR.SPEAKER: We will leave it there. You confine yourself to only prices. Do not discuss other subjects.

శ్రీమతి ఏ.అన్నపూర్ణ : అధ్యక్షా, ఒకటేమిటంటే ధరలు పెరిగాయి, అక్రమ నిల్వలను అరికట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. విజిలెన్స్ దాడులు ఇప్పటి వరకు ఎన్ని చేశారు, ఎన్ని కేసులు పెట్టారు, మిల్లర్ల మీద ఎన్ని కేసులు పెట్టారు, ఎంత సరుకుని సీజ్ చేశారు, అనేది ప్రభుత్వం చెప్పాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ : అన్నపూర్ణమ్మగారు ప్లీజ్ కంక్లూడ్.

శ్రీమతి ఏ. అన్నపూర్ణ : ఒక్కటి అధ్యక్షా, ప్రభుత్వం మాత్రం చాలా సీరియస్‌గా తీసుకోవాలి. చేస్తున్నాం, ప్రతిపక్షమేదో విమర్శిస్తున్నదనేది కాకుండా, మనం ప్రజలలోకి వెళితే ప్రతి ఒక్కరూ అడుగుతున్నారు, పేద వాళ్లు బ్రతికే పరిస్థితుల్లో లేరు, మహిళలందరూ...(ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది)

శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్: అధ్యక్షా, నాకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ఈ ధరల పెరుగుదల గురించి గౌరవ సభ్యులందరు చాలా విషయాలు చెప్పడం జరిగింది. అయితే పరిస్థితి చూసినట్లయితే, రైతుకు గిట్టుబాటు ధర, వినియోగదారులకు అందుబాటు ధర లేని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి, విమర్శలు ఏమి చేసినా కూడా ప్రక్కన పెట్టినా పర్వాలేదుగాని, పేదవారికి అందుబాటు ధరలలో ఇస్తే బాగుంటుందనేది నేను కోరుతున్నాను. నేను రెండే రెండు విషయాలను ప్రస్తావించదలచుకున్నాను. ఒకటి కిరోసిన్ గురించి చాలా కన్‌ఫ్యూజన్ ఉంది. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా ఆర్డర్లు జారీచేస్తున్నారు. రేషన్‌కార్డుకు కొన్ని చోట్ల, కొన్ని షాపుల్లో సరఫరా లేవని అంటున్నారు, కొన్ని షాపులలో ఇస్తామని అంటున్నారు. ఈ కన్‌ఫ్యూజన్ మాత్రం చాలా ఉంది. కాబట్టి, మంత్రిగారిని కోరుతున్నాను. అసలు మీరు ఎంత కిరోసిన్ ఇవ్వదలచుకున్నారు? ఎవరైతే దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారో, వారికి కిరోసిన్ ఒక లీటర్ ఇస్తామంటున్నారు. దీపం పథకం వర్తించని వారికి కిరోసిన్ ఇవ్వండం లేదు. కాబట్టి, అది కూడా మీరు దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను.

ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి రెండు విషయాలను ప్రస్తావించదలచాను. ఇతర విషయాలకు పోదలచుకోలేదు. ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి, సరుకుల డిస్ట్రిబ్యూషన్ చేసేటప్పుడు గోడౌన్ నుంచి సరుకు పంపించేటప్పుడు, వంద శాతం సరుకును ఇవ్వకపోవడం వల్ల చాలా ఫ్రాడ్ జరుగుతుంది. అంటే ఉదాహరణకు ఒక జిల్లాకు ఇచ్చే సరుకు మొత్తం ఒక్కసారే ఇవ్వకుండా, కేవలం 60 పర్సెంటే ఇచ్చినప్పుడు, ఆ 60 పర్సెంట్ రేషియాలోనే అన్ని షాపులకు ఇస్తున్నారు. మిగిలిన 40 శాతాన్ని పది, పదిహేను రోజుల తరువాత మీరు విడుదల చేసినప్పుడు, షాపుల వాళ్లు మాత్రం ఆ 40 శాతాన్ని ఖచ్చితంగా డిస్ట్రిబ్యూట్ చేయడం లేదు. ఆ విషయాలను నేను రుజువులతోసహా మీకు సబ్మిట్ చేస్తాను. సరుకు లేదని చెబుతున్నారు. అందువల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. అంతేకాకుండా, పేద ప్రజలు నష్టపోయే పరిస్థితి కూడా ఉంది.

రెండవది, ఎప్పుడైతే జిల్లాలో గోడౌన్ నుంచి ఎఫ్‌పి షాప్స్‌కి సరుకులు పంపిస్తారో, అప్పుడు ఒక రూట్ మ్యాప్ వేస్తారు. ఆ రూట్ మ్యాప్‌కి ఖచ్చితంగా ఆ సరుకులతోబాటు, ఒక ఇన్‌ఛార్జ్ రూట్ ఆఫీసర్‌ని పంపించాలి. ఎక్కడా కూడా రూట్ ఆఫీసర్‌ని పంపించడానికి ఎమ్మార్వో ఆఫీసులో సిబ్బంది లేని పరిస్థితి ఉంది. కాబట్టి, ఏ విలేజ్ సర్వెంట్‌నో, విలేజ్ పోలీసునో రూట్ ఆఫీసర్‌గా ఇవ్వడం వల్ల అక్కడ చాలా మిస్ యూజ్ జరిగే పరిస్థితి ఉంది. కాబట్టి, ఆ రూట్ ఆఫీసర్లను ఖచ్చితంగా పంపించే విధంగా చూడాలని కోరుతున్నాను. మూడవది, ఎఫ్‌పి షాపులకు ప్రభుత్వం ఇచ్చే కమీషన్ సరిపోకపోవడం వల్ల కూడా మిస్ యూజ్ జరుగుతుంది. వాళ్లు సర్వీసు చేస్తున్నారు కాబట్టి, వాళ్ల సర్వీసుకు తగిన కమీషన్ ఇచ్చినట్లయితే, మిస్ యూజ్ జరగకుండా గట్టిగా ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ మూడు అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ధరల పెరుగుదలపై గౌరవ సభ్యులు శ్రీమతి డి. అనసూయగారు, శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ గారు, శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డిగారు, శ్రీ జి.కిషన్ రెడ్డిగారు, శ్రీ జూలకంటి రంగారెడ్డిగారు, శ్రీ జి.మల్లేష్‌గారు, డా. జయప్రకాష్ నారాయణ్‌గారు, శ్రీ ఎస్. సత్యనారాయణగారు, శ్రీమతి ఏ. అన్నపూర్ణగారు, శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్‌గారు మాట్లాడారు.

ఈ ధరలకు సంబంధించి అందరూ ఒకే అభిప్రాయంలో ఉన్నారు. ప్రధానంగా సప్లై అండ్ డిమాండ్ పైనే ధరలు ఆధారపడి ఉంటాయి. ఈనాడు ఈ విషయం నేను చెప్పేది కాదు. ఆర్థిక శాస్త్రవేత్తలు దశాబ్దాల నుంచి శతాబ్దాల నుంచి చెబుతున్నారో ఈనాటికి కూడా అదే ప్రిన్సిపుల్ అప్లై అవుతుంది. ముఖ్యంగా డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణం – గ్రామీణ స్థాయిలో కొనుగోలు శక్తి పెరగడం, అట్లాగే జీతాలు, ఈజీఎస్ కారణంగా ఇతర వెల్ఫేర్ స్కీమ్స్ కారణంగా, జనాభా కారణంగా వీటన్నింటి కారణంగా, డిమాండ్ అనేది పెరగడం జరిగింది. దానితోబాటు సప్లైకి సంబంధించి, గతంలోకంటే కాంగ్రెస్ ప్రభుత్వ కారణంగా ఈనాడు ధరలు పెరిగాయని ఒక గౌరవ సభ్యురాలు మాట్లాడారు. ఒకటి ధరలు పెరగడం, రెండవది, వస్తువులు అందుబాటులో ఉండటం. గౌరవ సభ్యులకు, ప్రజానీకానికి కూడా తెలియడం కొరకు తమరి ద్వారా ఒక విషయం ప్రస్తావిస్తాను. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కారణంగానే ఈనాడు మనకు 115 కోట్ల జనాభా ఉన్నా కూడా, మనకు ధాన్యానికి సంబంధించి బఫర్ స్టాక్స్ ఉన్నాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో 35 కోట్ల జనాభా ఉన్నప్పుడు, ఆ 35 కోట్ల జనాభా గురించి, ఆనాడు అమెరికా నుంచి గోదుమలు, గోదుమ పిండి, పాల పొడి దిగుమతి చేసుకున్నాము. ఈనాడు 115 కోట్లు జనాభా ఉన్నా కూడా, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కారణంగా, తీసుకున్న నిర్ణయాల కారణంగా, గ్రీన్ రెవల్యూషన్ కారణంగా, ఈనాడు ఇంత జనాభా పెరిగినా

కూడా, మనం వస్తువులను అందించగలుగుతున్నాం. ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు. ఈనాడు బియ్యానికి సంబంధించి మనకు బఫర్ స్టాక్స్ ఉన్నాయి. నిన్ననే న్యూస్ పేపర్లో రాశారు. గోదాముల నిండా ఉప్పుడు బియ్యం మూలుగుతున్నాయి, గోదాములు ఖాళీ కావడం లేదు. దాని కారణంగా ఎఫ్‌సిఐ కొనుగోలు చేయలేని పరిస్థితి, ప్లేస్ లేని పరిస్థితి, దాని ద్వారా రైతుకు మద్ధతు ధర రావడం లేదు అనేది పత్రికలో నిన్న వచ్చింది. ఈరోజున ఆ పరిస్థితి మారాలంటే, సభ్యులను ఒకటి కోరుతున్నాను. భారతదేశ ఆహార పాలసీ ప్రకారం రైతు పండించుకున్న ధాన్యాన్ని ఎక్కడైనా భారతదేశంలో అమ్ముకునే వెసులుబాటు ఉన్నది. అయినా కూడా మన రాష్ట్రానికి సంబంధించి ఎప్పుడైతే ఈ సూపర్ ఫైన్ రైస్ అనే దానికి ధర పెరుగుతున్న సందర్భంలో, వారు అమ్ముకునే అవకాశం ఉన్నా కూడా, అది కూడా లెవీ ఫ్రీ రైస్, 75 శాతం లెవీ ఫ్రీ రైస్ ఎఫ్‌సిఐకి ఇస్తే, మిగతా 25 శాతాన్ని వారు అమ్ముకోవడానికి అవకాశం ఉన్నా కూడా బై రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా అవకాశం ఇస్తే, దాని పేరు మీదుగా సూపర్ ఫైన్ రైస్ బయటకెళ్లుతుందేమో, ధరలు పెరుగుతాయేమో అనేటువంటి ఆలోచనతోటి ఆ అవకాశం కల్పించలేదు.

ఈనాడు స్టాక్సు విపరీతంగా పెరిగిపోయాయి. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో కూడా సమీక్ష చేసి, వారితో కూడా సంప్రదించి, ఙటౌఞ ాౙ ఞషేజేట్టటట తో డిస్కస్ చేసి, ఫైల్ కూడా ముఖ్యమంత్రిగారికి పంపడం జరిగింది. ఈ స్టాక్స్‌ను అంటే వాళ్లకు హక్కు ఉన్నటువంటిది, ఈ బాయిల్డ్ రైస్‌ను మనం బయటకు పంపడానికి పర్మిషన్ ఇచ్చేటువంటి కార్యక్రమం చేస్తే, మనకు గోదాముల్లో ఖాళీ ఏర్పడి, ఈనాడు రైతాంగం పండించిన పంటను కొనుగోలు చేయడానికి మనకు అవకాశం ఏర్పడుతుంది. ఆ కార్యక్రమం చేస్తున్నాం. అట్లాగే, ఇంకొకటి సభ్యులకు నేను మనవిచేసేదేమిటంటే ముఖ్యంగా ఒక వస్తువుకు సంబంధించి అంటే ప్రిఫర్డ్ వెరైటీస్‌కి సంబంధించి, సూపర్ ఫైన్ రైస్‌కు సంబంధించి మాత్రమే ధరలు పెరిగాయి. అదే ఇతర రకాల ధాన్యాలకు సంబంధించి ఈనాటికి కూడా కిలో రూ.16, రూ.17లకు అందుబాటులో ఉన్నాయి. లక్షల టన్నుల నిల్వలున్నాయి.

మ.3.10

గౌరవ సభ్యులు జయ ప్రకాష్ నారాయణ్ గార్కి నేను కృతజ్ఞతలు చెబుతున్నాను. వారు సూపర్‌ఫైన్ రైస్ వెరైటీకి సంబంధించిన పాలిష్ అధికంగా చేయడం మూలంగా అవి తిన్నవారికి న్యూట్రియెంట్ వ్యాల్యూస్ గాని ప్రోటీన్స్ గాని తగ్గుతున్నాయని చెప్పారు.......................

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(మైకు లేకుండా) అందుకే బలం తగ్గుతున్నదా? అంతే కాకుండా పేదవారంతా దొడ్డు బియ్యం తినాలా?

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, నేను సూపర్ ఫైన్ రైస్ పాలిష్‌కు సంబంధించి ప్రస్తావిస్తే దానికి మసిపూసి మారేడు కాయచేసి రకరకాలుగా ఇంటర్‌ప్రిట్ చేసుకుంటున్నారు దానికి నేనేం చేయలేను. అందుకే జయ ప్రకాష్‌నారాయణ్ గారు రాగుల గురించి, ఇతరత్రా వాటి గురించి చాలా స్పష్టంగా చెప్పారు.

ఇక ఉత్పత్తికి సంబంధించి ఈనాడు ఇంత జనాభా ఉన్నప్పటికీ ప్రొడక్షన్‌ను పెంచడం జరిగింది. ప్రొడక్షన్ పెంచినా 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రాష్ట్రంలో పండించడం జరిగింది. అయినా కూడా సూపర్ ఫైన్ రైస్ వెరైటీ తప్ప మిగతా వాటికి ఎటువంటి ఇబ్బంది లేదు.

ముఖ్యంగా, రాష్ట్రంలో ఉన్న ఎనిమిది కోట్ల పైచిలుకు జనాభాకు రెండు కోట్ల నాలుగు లక్షల రేషన్ కార్డుల ద్వారా ఒక్కొక్క రేషన్ కార్డుకు యావరేజ్‌గా 4.5 నంబర్ చొప్పున ఎనిమిది కోట్ల ప్రజానీకానికి సుమారు ముప్పై అయిదు, ముప్పై ఆరు లక్షల మెట్రిక్ టన్నులు అంటే పేదవారికి అవసరమైన ఆహార ధాన్యాలను నలభై శాతం రేషన్ షాపుల ద్వారా రెండు రూపాయలకే కిలో బియ్యం చొప్పున అందించే కార్యక్రమం చేస్తున్నాం. అట్లాగే రైతాంగానికి సంబంధించి కూడా వ్యవసాయం దండుగ కాదు, వ్యవసాయం పండుగ అనే పరిస్థితులలో వ్యవసాయం పండగలాంటి పరిస్థితి తీసుకొస్తేనే ఉత్పత్తి పెరుగుతుంది. ఉత్పత్తి పెంచడం కోసం 2001 సంవత్సరంలో రూ.540/- మద్దతు ధర ఉంటే ఈనాడు రూ.1030/- మద్దతు ధరనిస్తున్నాం. 2001 సంవత్సరంలో కూడా రూ.540/- మద్దతు ధర ఉన్నప్పుడు ఆనాడు కూడా బజార్లో కిలో బియ్యం రూ.16.20 ఉండేది. మరి ఈనాడు మద్దతు ధర రూ.1030/- ఉన్నప్పుడు కూడా మామూలు రకం బియ్యం కిలో ధర రూ.17/-, రూ.18/- మాత్రమే ఉన్నది. ఫైన్ రైస్‌కు సంబంధించి కొన్ని వాస్తవాలను గమనించాలని మీ ద్వారా చెబుతున్నాను.

అధ్యక్షా, గతంలో కూడా నేను సభలో చెప్పినప్పుడు నార్మల్ వెరైటీకి మద్దతు ధర రూ.1030/- వస్తే ప్రిఫర్డ్ వెరైటీకి సంబంధించి రూ.1500/-, రూ.1600/- పలికిందంటే ఎక్కడ మద్దతు ధర వచ్చినట్లు? ఈరోజు పత్రికలలో వచ్చిందేమిటంటే గత ఏడాది డిసెంబర్‌లో క్వింటాల్ సన్నరకం ధాన్యానికి రూ.1500/- నుంచి రూ.1772/- వరకు ధర పలికింది. దీని కారణంగానే ఈ రకానికి సంబంధించి ధరలు పెరిగాయని చెబుతున్నాం. రైతుకు ఈ యొక్క ధర వచ్చిన కారణంగానే మేలు జరిగిందని చెబుతున్నాం, సభ్యులు దీన్ని గమనించాలని కోరుతున్నాను. గత సంవత్సరం ఆ ధర ఉండింది కాబట్టే రైతాంగం ఈ సంవత్సరం ఆ వెరైటీకి సంబంధించి అదనంగా ధాన్యం పండించిన కారణంగా మళ్లీ దానికి సంబంధించి గత సంవత్సరం కిలో బియ్యం రూ.35/-ఉంటే అదే బియ్యం ఈనాడు కిలో రూ.25/- , రూ.30/- కి వచ్చింది. కందిపప్పు కిలో రూ.80/-, రూ.90/- ఉన్నటువంటిది ఈ ప్రభుత్వం రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి లాభసాటి ధరను ఇస్తామని చెప్పినందుకు రూ.1300/- ఉన్నటువంటి మద్దతు ధరకు బదులు రూ.3,500/- లకు పెంచిన కారణంగా, ఈనాడు రైతాంగం కొంత ఉత్పత్తిని పెంచిన కారణంగా కిలో కందిపప్పు రూ.90/- ఉన్నటువంటిది ఈనాడు మళ్లీ రూ.50/- , రూ.55/- కే వచ్చింది. దయచేసి సభ్యులు దీనిని గమనించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, వాళ్లు ఒకటిన్నర గంటసేపు మాట్లాడారు. నాకు కనీసం అరగంట సమయాన్నైనా సమాధానం చెప్పడానికి ఇవ్వండి. దీని మీద పది మంది సభ్యులు మాట్లాడారు. ధరలు అనేవి డిమాండ్, ఉత్పత్తికి సంబంధించినది కాబట్టి ఉత్పత్తిని పెంచడం కొరకే రైతుకు సపోర్టు చేయడం కొరకే మద్దతు ధరతోపాటుగా రైతాంగానికి ఉచిత కరెంటునిస్తూ, అలాగే స్ప్రింక్లర్స్, డ్రిప్స్, ఇంకా రకరకాల సీడ్ సపోర్టు గాని, సబ్సిడీ వంటివి చేసిన కారణంగానే ఈనాడు రైతాంగం ఏ ధాన్యానికైతే గిట్టుబాటు ధర ఉన్నదో దానికే ఆ ధాన్యాన్ని పండించే కార్యక్రమం చేస్తున్నారు. ఈనాడు రూ.1030/- MSP Price ఇచ్చి FCI కొంటున్నది. ఇదే FCI నుంచి ఈ మధ్యన వచ్చిన వరదలకు మన రాష్ట్రం ఇదే ఫుడ్ కార్పొరేషన్ దగ్గర ఎకనామిక్ రేటుకు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని FCI ద్వారా కొన్నాము. ఆ విధంగా కొన్నటువంటి FCI ధరలు కిలోకు సుమారుగా రూ.22.40 పైసలు. అంటే రూ.1030/- కి కొన్నటువంటి మద్దతు ధర అదే FCI ద్వారా మన రాష్ట్రం కొంటే

ఎకానమీ రేటు ప్రభుత్వ సంస్థ ద్వారా కొనడానికి రూ.22/- ధర చెల్లించి ఈనాడు మనమే FCI ద్వారా కొన్నాము. అందువల్ల సభ్యులు వాస్తవాన్ని గమనించాలని కోరుతున్నాను.

FCI కి సంబంధించి కూడా పండించిన ధాన్యం పైన మిల్లింగ్ చేస్తే మనకు వచ్చేది కేవలం 60, 70 శాతం మాత్రమే. దీనిపైన మార్కెట్ సెస్సు, ఆర్.డి సెస్సు, మండీ లేబరు, మిల్లింగ్ చార్జెస్, అలాగే గన్నీ బ్యాగ్స్, ఇన్‌సెంటివ్ బోనస్, మార్కెట్ ఫీజు ఒకటి శాతం ఇవన్నీ రేటు లెక్కించినప్పుడు కలుపుతాం. ఇది నేను చెప్పేది కాదు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించేది కాదు. FCI మాత్రమే నిర్ణయిస్తుంది.

ఇక సభ్యులు రైతు బజార్లలోని ధరల గురించి మాట్లాడారు. గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి రేట్లు కంపేర్ చేసినపప్పుడు బియ్యానికి, కందిపప్పుకు రేటు తగ్గింది. కూరగాయల ధరలు గత సంవత్సరంతో పోల్చుకుంటే గత సంవత్సరం కిలో టమాట రూ.10/- ఉంటే ఈనాడు టమాట ధర ఇంకా తగ్గింది. అలాగే ఉల్లిగడ్డలు గత సంవత్సరం కిలో రూ.16/- ఉంటే ఈ సంవత్సరం కూడా రూ.16/- ఉంది. అదే రైతు బజార్లలో అయితే రూ.10/- కే లభిస్తున్నది. గత సంవత్సరం వంకాయలు కిలో రూ.12/- ఉంటే ఈ సంవత్సరం కూడా అదే రేంజిలో ఉంది. ఇంకా ఇతర కూరగాయల రేట్లు కూడా more or less గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే ఈ సంవత్సరం కూడా ఎక్కువ తేడా లేకుండా ఉన్నాయి.

ఒకటి ఉత్పత్తిని పెంచే కార్యక్రమంతో పాటుగా నిత్యావసర వస్తువులన్నింటిని లైసెన్సింగ్ సిస్టమ్ కింద తీసుకురావడం జరిగింది. అదే విధంగా స్టాక్ లిమిట్స్‌ను కూడా పరిధిలోనికి తీసుకురావడం జరిగింది. గత సంవత్సరం అయిదు శాతం ఉన్న స్టాక్ లిమిట్‌ను ఈ సంవత్సరం పది శాతానికి పెంచడం జరిగింది. అట్లాగే, సూపర్ ఫైన్ వెరైటీ మూమెంట్‌ను కూడా రెస్ట్రిక్ట్ చేయడం జరిగింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ద్వారా యంత్రాంగాన్ని ఉపయోగించి సుమారుగా నాలుగు వేల కేసులు రిజిష్టర్ చేయడం జరిగింది. అట్లాగే నలభై ఏడు మందిని అరెస్టు కూడా చేయడం జరిగింది. సుమారుగా 274 కోట్ల రూపాయల విలువైన సరుకులను కూడా సీజ్ చేయడం జరిగింది. అవసరమైతే, ఎస్సెన్షియల్ కమోడిటీలో ఉన్న చట్టాన్ని ఉపయోగించి ఇంకా ఇంతకంటే సీరియస్ యాక్షన్ కూడా తీసుకునే కార్యక్రమం చేపడతామని మీ ద్వారా సవినయంగా తెలియజేస్తున్నాను.

మ.3.20

అట్లాగే, నేను ఇంతకు ముందు చెప్పినట్టుగా వ్యవసాయదారునియొక్క పెట్టుబడి విషయంలో 2000వ సంవత్సరంలో రైతుకు హెక్టారుకు పదిహేడు వేల రూపాయలు ఖర్చు అయితే, ఈనాడు అతనికి ఎకరానికి హెక్టారుకు ముప్పై ఐదు వేల రూపాయలు ఖర్చు అవుతోంది. రైతు పంటను పండించిన తరువాత, పంటను కోయడానికి, కోసిన తరువాత నూర్పిడి చేయడానికి ఎకరానికి మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయల ఖర్చు అతనికి వస్తోంది. రైతాంగం యొక్క శ్రేయస్సును కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకుని ఆ విధంగా చేయడమౌతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒకసారి ఈ యొక్క ఎం.ఎస్.పి. ప్రైస్ కంపారిజన్‌ను మనం చూసినట్లైతే, ప్యాడికి సంబంధించి 1994-95వ సంవత్సరంలో రూ. 340/- లు వుంటే, ఈనాడు రూ. 1030/- లు వుంది. అలాగే

రెడ్‌గ్రామ్, కందిపప్పుకు సంబంధించి గతంలో రూ.760/- లు వుంటే, ఈనాడు సుమారుగా రూ. 3,500/-ల దాక ఎం.ఎస్.పి. నిపెంచడం జరిగింది. ఈ ప్రపోర్షన్‌గానే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినాయి తప్ప ఇంకొకటికాదు.

అట్లాగే గౌరవ సభ్యులు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం గురించి మాట్లాడారు. ఈనాడు రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం గానీ, ఏ ముఖ్యమంత్రిగానీ అమలు చేయనటువంటి విధంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఏది ఏమైనప్పటికి ఈనాడు ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మూడు లక్షల తెల్ల రంగు రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని అందిస్తోంది.

అధ్యక్షా, ఒకసారి గతానికి ఈనాటి కి గల వ్యత్యాసాన్ని గమనించినట్లైతే, 1995వ సంవత్సరం వరకు స్వర్గీయ గౌరవ ముఖ్యమంత్రిగారైన శ్రీ ఎన్.టి.రామారావు గారు పేదవారికి పట్టెడన్నం పెట్టాలని, రెండు రూపాయలకు కిలో బియ్యం పంపిణిచేసే కార్యక్రమాన్ని చేస్తే, దాన్ని ఆ తరువాత అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం ఆ రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని మూడున్నర రూపాయలకు ఆ తరువాత ఐదు రూపాయలకు పెంచే కార్యక్రమాన్ని చేసింది. గౌరవ ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలోని అధికారంలోకి వచ్చిన తరువాత మా ప్రభుత్వం, పేదవాళ్లకు న్యాయం చేయాలనే ఆలోచనతో, ఆనాడు బజార్లో, మార్కెట్‌లో కిలో బియ్యం ఆరు, ఏడు రూపాయల ధర వున్నప్పుడు, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వలేమని ప్రభుత్వం చేతులెత్తేసింది. కానీ, ఈనాడు మార్కెట్లో కిలో బియ్యం ఇరవై రూపాయలకు కొనుగోలు చేసి ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని పేద ప్రజలకు పంపిణి చేస్తోంది.

గౌరవ సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, పెట్రోల్, డీజల్ గురించి ప్రస్తావించారు. గతంలో ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఇదే పెట్రోల్, డీజల్‌పైన, లీటర్ డీజల్ ఎనిమిది రూపాయలుంటే, పెట్రోల్, డీజల్‌ను ఇరవై నాలుగు రూపాయలకు ధరను పెంచింది. అంటే సుమారుగా మూడు వందల శాతం మేరకు పెంచింది. ఆనాడు తెలుగుదేశంపార్టీ సపోర్ట్‌తో కేంద్రంలో అధికారంలో వున్నటువంటి ఎన్.డి.ఎ. ప్రభుత్వం మూడు వందల శాతం మేర పెట్రోల్, డీజల్ ధరలను పెంచింది. వారు ఒక ఆరోపణ చేశారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నారు. ఆనాడు మీరు సుమారుగా ఇరవై ఐదు, ముప్పై సార్లు పెట్రోల్, డీజల్ ధరలను పెంచారంటే, మీరు కూడా వ్యాపారులతో కొల్యూడ్ అయ్యారా అని మేము ప్రశ్నిస్తున్నాం.

అధ్యక్షా, ఈనాడు సభ్యులు మాట్లాడుతూ, గ్యాస్ సిలెండర్ విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ముప్పై లక్షల గ్యాస్ కనెక్షన్లను ఇస్తుందని ప్రకటన చేసింది, రెండు లక్షల కనెక్షన్లను మాత్రమే ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిందనే విధంగా మాట్లాడుతున్నారు. కానీ, అది వాస్తవం కాదు. గ్యాస్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పది లక్షల గ్యాస్ కనెక్షన్లను దీపం పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసింది. ఇరవై ఐదు లక్షల గ్యాస్ కనెక్షన్లను నార్మల్ క్యాటగిరిలో ఎవరైతే ఆర్థిక స్థోమత వుండి డబ్బులు కట్టారో, వాళ్లకు డైరెక్టుగా ఇవ్వడం జరిగింది. ఆ విధంగా మొత్తం ముప్పై ఐదు లక్షల గ్యాస్ కనెక్షన్లను గత ఐదు సంవత్సరాల కాలంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా నేను మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఇంకో విషయాన్ని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఏమిటంటే మార్కెట్ ఇంట్రవెన్షన్ గురించి. మార్కెట్ ఇంట్రవెన్షన్ విషయంలో ప్రభుత్వాన్ని యాభై కోట్లు, వంద కోట్ల రూపాయల ఫండ్‌ను పెట్టమని కోరుతున్నారు. మార్కెట్ ఇంట్రవెన్షన్ అంటే ప్రధానంగా మొదటిది రైతాంగం వాళ్లు పండించినటువంటి పంటకు గిట్టుబాటుధర లభించనప్పుడు, ప్రభుత్వం ఇంట్రవీన్ అయి, రైతుకు న్యాయం చేసే కార్యక్రమాన్ని చేయాల్సి వుంటుంది. ఆ విధంగా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ, గిట్టుబాటు ధర విషయంలో ఇంట్రవీన్ అయ్యే, బియ్యం విషయంలో నాలుగు వందల యాభై రూపాయలుండే సపోర్ట్ ధరను రూ.1,030/- లకు పెంచి, ఆ విధంగా రైతులకు మద్ధతు ధరను ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడం జరిగింది. అట్లాగే వినియోగదారుల విషయంలో కూడా ఆ యొక్క బరువు, భారం కూడా ప్రభుత్వం మీద పడకుండా వుండేందుకే, ఈనాడు ఇన్ని కోట్ల రేషన్ కార్డులను అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చి, ఆ కార్డుల ద్వారా కోట్లాది మంది పేదవారికి ఈరోజున బియ్యంగానీ, కందిపప్పుగానీ, చక్కెరగానీ, పామోలిన్ ఆయిల్‌గానీ, ఇవ్వన్నీ కూడా ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోంది.

అట్లాగే, గౌరవ సభ్యురాలు, శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారు మాట్లాడుతూ, ఇరవై కేజీల నుంచి ముప్పై కేజీలకు బియ్యం కోటాను పెంచుతారా అని ప్రభుత్వాన్ని అడిగారు. ఆమె గారు చెప్పింది వాస్తవమే. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చింది కేవలం ఎనిమిది మాసాలే అయింది. ఇంకా నాలుగు సంవత్సరాల కాలానికి పైగా ప్రభుత్వం అధికారంలో వుంటుంది, తప్పకుండా ప్రభుత్వం బియ్యం కోటాను పెంచే ఆలోచన చేస్తుంది. ఒకవైపున వరదలు మరోవైపున కరువు పరిస్థితులు రాష్ట్ర స్థాయిలోనే గాకుండా దేశ స్థాయిలో కూడా నెలకొని వున్నాయి ఈనాడు. వాటి కారణంగా ఉత్పత్తి తగ్గి, దిగుబడి లేని కారణంగా ఆ ఆలోచనను ప్రస్తుతం ప్రభుత్వం చేయడం లేదు. తప్పకుండా భవిష్యత్తులో ఉత్పత్తి పెరిగి, దిగుబడి పెరిగినట్లైతే, ఇంకా సమయం వుంది కాబట్టి వచ్చేటటువంటి భవిష్యత్తు కాలంలో గౌరవ స్వర్గీయ ముఖ్యమంత్రి గారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రజలకు ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం, ప్రస్తుత ముఖ్యమంత్రిగారైన డా.కె.రోశయ్య గారి నాయకత్వంలో ప్రజలకు గతంలో ఏ కార్యక్రమాలను చేస్తామని ప్రభుత్వం చెప్పిందో, ఆ మాట ప్రకారం బియ్యం కోటాను పెంచే ఆలోచనను ప్రభుత్వం చేస్తుందని, అలాగే మిగతా నిత్యావసర వస్తువులైన కందిపప్పు, అట్లాగే పామోలిన్ ఆయిల్ వంటి వాటిని ప్రజలకు అందిస్తుందని నేను మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.గతంలో ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం విస్మరించదు. గౌరవ స్వర్గీయ ముఖ్యమంత్రిగారు చేపట్టినటువంటి ఏ కార్యక్రమాన్ని కూడా రద్దు చేయడం గానీ, ధర పెంచలేదు. గతంలో వాళ్లు అధికారంలో వున్నప్పుడు చేసినట్టుగా రెండు రూపాయలకు కిలో బియ్యం వుంటే, దాన్ని ఐదు రూపాయలకు పెంచలేదు.

అధ్యక్షా, వాళ్లు మాట్లాడితే ఎలక్షన్ల ముందు రేషన్ కార్డులను ప్రజలకు ప్రభుత్వం ఇచ్చింది, ఎలక్షన్లు అయ్యాక రేషన్ కార్డులను ఏరివేశారని మాట్లాడుతున్నారు. కానీ అది వాస్తవం కాదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరంలో, 2006వ సంవత్సరంలో సుమారుగా ముప్పై లక్షలకు పైబడి రేషన్ కార్డులు క్రొత్తవి అరులైన వారందరికీ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. 2007వ సంవత్సరంలో కూడా సుమారుగా పది నుంచి పదహేను లక్షలకు పైగా క్రొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం అర్హులైన వారందరికి ఇవ్వడం జరిగింది. ఎలక్షన్ల ముందు ఇచ్చిన రేషన్ కార్డులు కేవలం పన్నెండు లక్షలు. పన్నెండు లక్షల రేషన్ కార్డుల్లో ఎనిమిది లక్షల రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేసింది. ఈ వాస్తవాన్ని గౌరవ సభ్యులు గమనించాలి.

అలాగాకుండా మీలాగ ఎలక్షన్లకు ముందు ఒక మాట చెప్పి ఎలక్షన్లు అయ్యాక మరోమాట చెబుతూ, ఆ విధంగా రకరకాలుగా ప్రజలకు మాటలు చెప్పారు. ధరలు పెంచారు. రేషన్ కార్డులను తగ్గించారు. రకరకాలుగా ప్రజలను మోసం చేశారు. ప్రజలకు కోటి వరాలని అన్నారు. చెప్పినట్టుగా ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా ఆనాటి మీ ప్రభుత్వం అమలు చేయలేదు. ఈ ప్రభుత్వం ప్రజలకు చెప్పిన ప్రతి మాటను కూడా నిలబెట్టుకునే కార్యక్రమాన్ని చేస్తుంది.

అధ్యక్షా, అట్లాగే, గౌరవ సభ్యులు, శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు చెప్పిన మాట ఒకటి వాస్తవం ఏమిటంటే, రైతాంగం ఈనాడు పండించిన ధాన్యానికి సంబంధించి, మీ ద్వారా సభకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, సివిల్ సప్లైస్ శాఖ ద్వారా కౌంటర్లను ప్రభుత్వం ఓపెన్ చేస్తుంది. ఎఫ్.సి.ఐ. ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టబోతున్నాం. బఫర్ స్టాక్స్ ఏమైతే ఈనాడు గోడౌన్‌లలో వున్నాయో, ఆ బఫర్ స్టాక్సంతటిని చట్ట ప్రకారం 75% లెవీ ఎఫ్.సి.ఐ.కి ఇచ్చి, మిగిలినటువంటి 25% అమ్ముకోవడానికి మనం అవకాశం ఇవ్వాలి కాబట్టి ఈ యొక్క బై రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌కు అవకాశం ఇస్తే, తద్వారా ఇతర రకాలైన బియ్యం ధరలు పెరుగుతాయనే ఆలోచనతో గత సంవత్సరం పర్మిషన్‌ను ప్రభుత్వం ఇవ్వలేదు. ఈనాడు ప్రభుత్వం రైతాంగానికి మేలు చేయాలి కాబట్టి వాళ్లకు ఆ 25% లెవీ అనేది, ఆ వెసలుబాటును కల్గించి, గోడౌన్లు ఖాళీ చేయించి, ఇంకా అవసరమైతే ఓపెన్ యార్డ్స్‌లో కూడా సరుకును పెట్టి సేల్ చేయించేందుకు ఎఫ్.సి.ఐ.తో మాట్లాడి ఆ ప్రయత్నం కూడా ప్రభుత్వం చేస్తుంది. రైతాంగానికి మీద్వారా నేను ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను. ఏమిటంటే, ఎవరు కూడా, ఎక్కడ కూడా డిస్ట్రెస్ సేల్ చేసుకోవాల్సినటువంటి అవసరం లేదని తెలియజేస్తున్నాను. అదే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు రేషన్ కార్డుల గురించి ప్రస్తావించారు. రేషన్ కార్డుల విషయంలో ఈరోజున మనం ఎన్ని మాట్లాడినా, ఎన్ని చేసినా ప్రభుత్వం రెండు కోట్ల మూడు లక్షల రేషన్ కార్డులను సర్వే చేస్తే, ఈనాటికి ఇంకా మూడవ విడత, నాలుగవ విడత గ్రామ సభలు పూర్తికాలేదు. ఈనాటికి ఎవరైతే చనిపోయిన వాళ్లు వున్నారో, ఎవరైతే పెళ్లి అయిన తరువాత ఇతర గ్రామాలకు వెళ్లిన వాళ్లు వున్నారో, ఎవ రైతే ప్రభుత్వ ఉద్యోగులున్నారో, ఎవరికైతే మారుతీ లాంటి కార్లు వున్నాయో, ఇటువంటి వాటిని రిడ్యూస్ చేసేందుకే ఈనాడు వచ్చింది.

మ.3.30

కొన్ని జిల్లాలలో 5 శాతం, 6 శాతం మాత్రమే అనర్హలకు కార్డులు ఇచ్చారు. కొన్ని జిల్లాలలో 10 శాతం, 12 శాతం దాక ఉంది. కార్డులు తీసివేయాలి, కార్డులు తగ్గించాలనేది ప్రభుత్వ ఉద్దేశం, ప్రభుత్వ లక్ష్యం కానే కాదు. ఎందుకంటే పేద వాళ్లకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఉంది. కాబట్టి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఉంచుతూ, అదేవిధంగా కార్డు లేని వారికి కార్డు ఇచ్చే కార్యక్రమం చేస్తాం. కాని, అర్హత లేనటువంటి వాళ్లకు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉండదు. కాబట్టి తప్పకుండా అటువంటి వాళ్లని తీసివేస్తే కార్యక్రమం చేస్తామని మీతో సవ్వినియంగా మనవి చేస్తున్నాము.

అట్లానే మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, మనం ఎన్ని చట్టాలు చేసినా, ఏమి చేసినా, ఈనాడు మనకు ఉన్నటువంటి చట్టాలు కాని, రూల్స్ కాని, జీఓలు గాని అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తున్నది. మండల స్థాయిలో Food Advisory Committee లు ఉన్నాయి. జిల్లా స్థాయిలో Food Advisory Committee లు ఉన్నాయి. ప్రజాప్రతినిధులందరికీ కూడా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం. గ్రామ స్థాయి సర్పంచ్ నుంచి శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ప్రతి ఒకరు కూడా దీనిలో

interest తీసుకొని ఈ మీటింగ్స్ conduct చేయించి, రెవ్యూ చేస్తే తప్పకుండా ప్రయోజనం. ఎన్ని చేసిన కూడా ఇంకా ఎటువంటి పొరపాట్లు జరుగుతున్నాయో వాటిని కూడా సరిచేసే పరిస్థితి వస్తుంది. కాబట్టి వాళ్లు active role play చేయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే గౌరవ సభ్యులు జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ కిరోసిన్‌కు సబంధించి చాలా లొసుగులు ఉన్నాయని అంటున్నారు. దానికి సంబంధించి రెగ్యులర్‌గా ఈ మధ్య కాలంలో ఆ పెట్రోల్ కంపెనీ వాళ్లను పిలిచి రెవ్యూ చేయడం జరిగింది. ఈ నిత్యావసర సరుకులన్నింటిని బియ్యం గాని, పప్పులు గాని, కిరోసిన్ గాని ఖచ్చితంగా 1వ తారీఖుకే గ్రామాలలో ఉంచే ఏర్పాట్లు చేసి, పేద వారికి అందించడం కొరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇవి ఎన్ని చేసినా కూడా దీనితో పాటుగా ఏ విధంగానైతే మన Iris technology ద్వారా మనం సర్వే చేసి గుర్తించినామో దీనికి తోడుగా biometric system కూడా అంటే finger prints ద్వారా రేషన్ కోసం వచ్చినప్పుడు ఈ finger prints ద్వారా identify చేసి ఆ షాప్‌కు ఆ కుటుంబ సభ్యులలో ఎవరైనా వస్తే తప్ప, వారి పేరుపై ఇతరులకు రేషన్ అందకుండా ఆ కార్యక్రమం biometric system కూడా introduce చేయడానికి ప్రయత్నం చేస్తాం. దానికై డెమో కోసం టెండర్ పిలవడం జరిగింది. తద్వారా కూడా ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా , పేద వారికి అన్యాయం జరగకుండా చేయడం కోసం జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినట్లు GID standards లో ఏదైతే నందన్ నీలేకని project ఉందో దానికి మ్యాచ్ చేస్తూ అమలు చేసే కార్యక్రమం చేస్తున్నాము.

గౌరవ సభ్యులు అన్నపూర్ణ మాట్లాడుతూ కరువు రాకపోయి ఉంటే అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రాకపోయేది అనే మాట మనవి చేశారు. పొరపాటున వారే గనుక అధికారంలోకి వచ్చి ఉంటే గత అయిదు సంవత్సరాలలో కరవు తాండవం చేసి అసలు తినడానికి తిండి లేక మొత్తం వలసపోయే పరిస్థితి వచ్చేది.

MR. SPEAKER: Please leave it there.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, మీ ద్వారా ఒకే విషయం ప్రస్తావన చేస్తున్నాను. ఈనాడు ఈ ప్రభుత్వంపైన గానీ, గౌరవ రాజశేఖర రెడ్డి గారు చేపట్టిన పథకాల పైన గాని, గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు అమలు చేసిన ఈ అన్ని పథకాల మీద గాని, ఈ యొక్క ఏ ఒక దాని పైన కూడా ఆరోపణలు చేసే నైతిక హక్కు మీకు లేదని చెప్పుతాం. ఎందుకంటే బియ్యం గురించి గాని, రైతాంగం గురించి గాని, పేదల గురించి గాని మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని చెబుతున్నాము. లక్ష మంది రైతుల పైన కేసులు పెట్టారు. దానిలో నేను కూడా ఒకణ్ని, వీళ్లకు ప్రజల గురించి గాని, పేద వాళ్ల గురించి గాని, రైతాంగం గురించి గాని మాట్లాడే నైతిక అర్హత లేదు. మళ్లీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించే పరిస్థితి కూడా రాదు.

## ప్రకటనలు

### i) **30.03.2010** న జీరో అవర్ లేని విషయం గురించి

MR. SPEAKER: I am to announce to the House that the Question Hour on 30th March, 2010 is dispensed with to enable the Members to participate in detail discussion on Appropriation Bill,

I request the Whips also to prepare list of people who could not participate so that Zero Hour will be the first hour of the Business.

## ii) ఆంధ్రప్రదేశ్‌లోని హెచ్ఐవి పరిస్థితి పై పాత అసెంబ్లీ హాలులో సా.4.00 గం.లకు నిర్వహించే సమావేశం గురించి

I am to announce to the House that the A.P. Legislators Forum on HIV AIDS, is organizing a sensitization meeting on "HIV situation in Andhra Pradesh" at 4.00 P.M. in the old Assembly Hall. All the Members are requested to participate in the programme.

(INTERRUPTIONS FROM SRI RAVULA CHANDRASEKHAR REDDY, TDP)

You want an opportunity to protest. Yes, Chandrasekhar Reddy garu…..

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నిర్దిష్టంగా protest కే పరిమితం అవుతాం. ఈ రోజు పేదల సంక్షేమం గురించి ఆలోచన చేసిన తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సం సార్. ఈ చర్చ రావడం మాకు ఒకరకంగా సంతోషంగా ఉన్నా మంత్రి reply మాత్రం చాలా నిరుత్సాహ పరిచింది. నిత్యావసర వస్తువుల ధరలను ఆరికట్టడంలో ప్రభుత్వం సంపూర్ణంగా విఫలం చెందినందుకు నిరసనగా – అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టో ఇప్పుడు మీ దగ్గర ఉండి ఉండదు. ఇంటికి పోయిన తర్వాత పేజీ నెంబర్ 28 చూడాలి. 100 రూపాయలు గ్యాస్ ధర తగ్గిస్తామని మీ మేనిఫెస్టోలో చెప్పారు – తగ్గించనందుకు నిరసనగా………. అదేవిధంగా ధరలు తగ్గించేందుకు ధరల స్థిరీకరణ నిధి పెడుతామని మీ మేనిఫెస్టోలో మాట ఇచ్చి మాట తప్పినందుకు నిరసనగా ………… తర్వాత సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఈ రోజు నలిగిపోవడానికి కారణం వ్యాట్ సార్. ఈ వ్యాట్‌ను మరల 14.5 కు పెంచారు, దానికి నిరసనగా ………. అదేవిధంగా ఈ రోజు భారత దేశం మొత్తం మీద పెట్రోల్, డిజిల్ ధరలు ఎక్కడ ఎక్కువ ఉందంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ఉంది. ఇది ఎవరిని అడిగినా కాదు అని అనరు, ఇది సత్యం. దీనికి కారణం మన దగ్గర చాలా ఎక్కువ పన్నులు ఉన్నాయి. తగ్గించమని మేము డిమాండ్ చేసినాం. మీరు తగ్గించలేదు. పర్యావసనంగా consequential effect, multiplier effect సామాన్యుల మీద పడింది. తగ్గించనందుకు నిరసనగా………… అదేవిధంగా మేనిఫెస్టోలో చెప్పి మొదటి రోజు మొదటి సంతకం పెట్టిన రెండు వాగ్దానాలు ఈ రోజు వరకు నెరవేర్చకుండా అయిదేళ్లు మరల అధికారంలోకి రావడానికి మభ్య పెట్టే ప్రయత్నం చేయడం, 20 కిలోల నుచి 30 కిలోలు చేస్తామని, 9 గంటల కరెంట్ అని మాట ఇచ్చి మాట తప్పినందుకు నిరసనగా ……………… అట్లాగే ఈ రోజు కార్డుల ఏరివేతను కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టింది. నిన్న కూడా మంత్రిని చూశాం, నిజామాబాద్‌లో ఒక ఉద్యోగిని పట్టుకొని ఎవరు ఇచ్చారు సార్ ఆ కార్డులు పార్టీలు ఇచ్చాయా? మీ ప్రభుత్వం, మీ అధికారులు ఇచ్చింది. మీదే నైతిక బాధ్యత. ఈ రోజు కరీంనగరం జిల్లాలో తిమ్మాపురం దగ్గర, అక్కడకి మీరు పబ్లిసిటీ కోసం వెళతారు, బాగానే ఉంది. సార్, ఆ కార్డులు ఎవరు ఇచ్చారు? మీ అధికారుల ద్వారా ఇప్పించినవి. మీదే నైతిక బాధ్యత. సార్, మంత్రి గారు ఒక మాట అన్నారు. 115 కోట్ల జనాభాకు ఈ రోజు కాంగ్రెస్ వల్లే ధరలు తగ్గాయా అని నేను అడుగుతున్నాను. నిజంగా తగ్గితే ఉత్తర ప్రదేశ్‌లో మీ పార్టీ ఎందుకు

ధర్నాలు చేసింది? కర్ణాటకలో మీ పార్టీ ఎందుకు ఉద్యమాలు చేస్తుంది? బెంగాల్‌లో మీ పార్టీ నిరవధిక నిరాహార దీక్షలు ఎందుకు చేస్తుంది ?

MR. SPEAKER: Yes, please conclude.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ పేరుకు జాతీయ పార్టీ అయినా, ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిపోయి మా మీద ఆరోపణలు చేసి ఆరేళ్ల తర్వాత కూడా పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నందుకు మేము నిరసన తెలియజేస్తున్నాం. అదేవిధంగా 2004 మరియు 2009వ సంవత్సరం మానిఫెస్టోలో అనేక వాగ్దానాలు చేశారు. ధరలు తగ్గించడానికి, సామాన్య మానవులను ఆదుకోవడానికి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని, మధ్యాహ్న భోజన పథకానికి అన్ని రకాల సపోర్ట్ ఇస్తామని, వీటిన్నింటిపై మాట తప్పినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఇవాళ వైఫ్యలాల పుట్ట. ఈ ప్రభుత్వం పేదలను మోసం చేసింది, మరింత దరిద్రంలోకి నెట్టింది, ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ నిర్వాకం వల్ల పేదలు కష్టపడుతున్నారు, నష్టపోతున్నారు. దానికి తెలుగు దేశం పార్టీ నిరసన తెలియజేస్తున్నది.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ధరల పెరుగుదల మీద చాలా కాలం నుంచి అందరిలో ఆందోళన ఉంది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రేపటితో సెషన్ ముగించడం జరుగుతుంది, కాబట్టి ఈ రోజు అయినా అవకాశం కల్పించారు. ఈ కొద్ది సమయంలోనైనా ధరలకు సంబంధించి అన్ని పార్టీల నుంచి మనం మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం కూడా ఈ ధరలను అదుపు చేయడానికి చేపట్టిన కార్యక్రమాలు, చర్యలు ఏమిటి అనేవి గౌరవ మంత్రి గారు చెప్పినటువంటి దాంట్లో నిర్దిష్టంగా అటువంటి సమాధానం రాలేదు. అదేవిధంగా ఈ రోజు రైతుల నుంచి వరి ధాన్యం విపరీతంగా వచ్చింది. విపరీతంగా అంటే ఉన్నంతలో, తర్వాత సన్న ధాన్యానికి మద్దతు ధర రావడం లేదు. గౌరవ మంత్రి గారు ఏమో ఇప్పటికే FCI, Civil Supplies, IKP Centers ఇవి అన్ని కూడా ప్రారంభించామని చెప్పారు. ఎక్కడా ఒక సెంటర్ ఓపెన్ చేయలేదు. ప్రభుత్వరంగ సంస్థలు ఎక్కడా ఎంతవరకు ఒక క్వింటాలు ధాన్యం కూడా మా ప్రాంతంలో ఖరీదు చేయడానికి ప్రయత్నం చేయలేదు. ట్రేడర్స్ కూడా ఖరీదు చేయడం లేదు.

మ.3.40

మంత్రి గారు చెప్పిన దానిలో – చేస్తున్నామన్నారు. అది కరెక్టు కాదు సార్. రేట్ల పట్టికలు, స్టాకు బోర్డులు కంప ల్సరీగా షాపుల్లో పెట్టాలి. రేట్ల పట్టికలు లేకుండానే దుకాణాలలో ఈ రోజు సరుకులు అమ్ముతున్నారు. దాని వల్ల కూడా ఎవరు ఏ రేటుకి అమ్ముతున్నారో అర్థం కాని పరిస్థితి. అలాగే గ్రామస్థాయి నుంచి ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. అది కూడా మంత్రి గారు చెప్పలేదు. మేము అడిగిన వాటికి నిర్దిష్టంగా వారు చెప్పిన రిప్లయి లో సమాధానం రాలేదు కాబట్టి, దానిని నిరసిస్తూ, నేను కూర్చుంటున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

**(Then the House adjourned at 3.41 p.m. to meet again at 9. 00 a.m. on 30th March, 2010).**